Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| కాకినాడ | సంపుటి : 02 | సంచిక : 176 | మంగళవారం | మే 12, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| KAKINADA | Vol.No : 02 | Issue No : 176 | Tuesday | 12 MAY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# ఈశ్వరా.. పరమేశ్వరా..

# ఈ పాపం ఎవరిది..?






- ఆలయం నిర్మించిన పరసురాముడిదా...!
- ఆలయానికి అండగా ఉండాల్సిన అధికారులదా...?
- అతి పురాతన దేవాలయాల్లో అంతా సున్నమే ఉంటుందా...
- సున్నం కంటే స్వర్ణమే సులువుగా దొరికేది గా ఆనాడు...
- పరసురాముడికి ఆనాడు సువర్ణం లేదంటారా..
- ఆలయ శిఖరము అంటే అర్థం పరమార్థం ఏమిటీ..
- ఆగమ శాస్త్రాలు ఆనాడే ఏమి చెప్పాయి..
- ప్రపంచ చరిత్ర ఉన్న పరసురామేశ్వరాలయంలో పాలన బాగున్నట్లేనా...
- ప్రాచీన గోపురాలపై పాచిపోయిన సున్నమే ఉంటుందా...!
- పురావస్తు శాఖ పరిశీలన చేసిందా లేదా...
- ఆలయ శిఖరాల పై ప్రజల్లో అనుమానాలలేల...?
- దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదర్శానికి పాల్పడలేదుగా...
- మహా కుంభాబిశేఖం ముఖ్య ఉద్దేశ్యమేమిటీ...
- గుడిమల్లం గోపుర కలశాల మార్పిడంతా మాయ కాదుగా...
- మాజీ ఈవో రామచంద్రుడి మాయలే వేరుగా....
- లోపాలు, పాపాలు బైటకి రాకుండా పలు పత్రికలకి నజరానాలు...!
- ఆ ముగ్గురు,ఆ మూడు పత్రికలే అక్కడ మొనగాళ్లంట..
- యక్ష బ్రహ్మ ఏమిటీ మాకీకర్మ...?





2 లో..



(రామమోహన్ రెడ్డి)


పరమం పవిత్రం పరసురామేశ్వర ఆలయం.ఆ ఆలయ సందర్శన అమోఘం. ఆలయ ప్రాశస్త్యం మహా అద్భుతం. ఆలయ నిర్మాణం అమోఘం.ఆలయ ప్రాకారం అనణ్యం.ఆ ఆలయ గోపుర ఆకారం అదొక అద్భుత చరిత్ర. అక్కడ వెలసిన అమ్మవారు అపురూపం.ఆమె సందర్శన అనేక జన్మల పుణ్య ఫలం.ఆ అమ్మ ఆలయ గర్భగుడి పై ఉన్న శిఖరాలు మహోన్నతమైనవి. మొత్తంగా చూస్తే ఆ ఆలయం అనాదిగా కోట్లాది మంది భక్తులతో పూజలందుకుంటూ పావనమై ఉంటుంది.అదే ప్రపంచ ప్రసిద్ధి గాంచి అటు పురావస్తు శాఖ ఇటు దేవాదాయ ధర్మాదాయ శాఖా ల సంయుక్త ఆధ్వర్యంలో అభివృద్ధి కి ఆమడదూరంగా అనేక రకాల అనుమానాలకు దగ్గర ఉన్న తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం లో వెలసిన గుడుమల్లం శ్రీ పరసురామేశ్వర ఆలయం.ఆ ఆలయంలో ఇటీవల జరిగిన మహా కుంభాభిశేఖములో ఆలయ కార్యనిర్వహణాధికరి చేసిన కార్యం పై అనేక రకాల కబుర్లు అనోట ఈ నోట వింటుంటే కలికాలం అప్పుడే అంతము కానుందా అన్న సందేహం తో కన్నీటి పర్యంతం అవతున్నారు ఈశ్వరార్చకులు.ఎందుకు ఏమిటీ అన్న విషయానికి వస్తే ...ఆ వివరాలు పూర్తిగా తెలుసుకోవాల్సిందే..అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే...

## గుడి మల్లం వ్యవవహారంపై రాష్ట్రపతికి పిర్యాదు..!

- అప్పటి ఆలయ ఈవో అవినీతి చేశాడని..
- ఆగమశాస్త్ర నిబంధనలు తుంగలో తొక్కారని..
- అంతా ఆయన ఇష్టానుసారంగా చేసారని..
- ఆలయ శిఖరం తొలగింపు అంతా సబబు గా కాదని.
- సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత మరిచారని..
- ధర్మకర్తలి మండలి ఉన్నా అంతా అధర్మం గా చేసారని..
- దేవాదాయ ధర్మాదాయ శాఖా అంటే అసలు నమ్మకం లేదని..
- ఆ శాఖే అంతా ఆదర్శానికి పాల్పడడం సహాజమేనని..
- ఆక్కడ జరిగిన కార్యక్రమంపై అధ్యయనం చేయాలని..
- అన్యాయం, అవినీతి అధర్మం ఉంటే చర్యలు తీసుకోవాలని..
- లేఖలో రాష్ట్రపతికి హైదరాబాద్ రామ శాస్త్రి

పూర్తి వివరాలు వచ్చే సంచికలో..మీ ప్రజాభూమిలో..

## పారిశ్రామిక ప్రగతిలో సిఐఐది కీలక భూమిక




- పశ్చిమాసియా యుద్ధంతో సంక్షోభ పరిస్థితులు
- ప్రధాని మోడీ మిషన్ దేశానికి అవసరం
- అందరం కూడా దానిని అనుసరిస్తే మంచిది
- సవాళ్లను అధిగమించే సమయం ఇదే
- సిఐఐ సదస్సులో ఎపి సిఎం చంద్రబాబు

న్యూఢిల్లీ : పారిశ్రామిక పురోగతిలో సీఐఐది కీలక పాత్ర అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలతో లక్ష్యాలు చేరుకోవచ్చని వివరించారు. 1990 నాటి ఆర్థిక సంస్కరణల ఫలితాలను ఇప్పుడు చూస్తున్నామని చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ సుస్థిరమైన పాలన అందిస్తున్నారని తెలిపారు.

2 లో..

## మత బోధన చేసే విద్యాసంస్థల అంశంపై ప్రస్తుతం జోక్యం చేసుకోలేం

- సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : మతబోధన చేసే విద్యాసంస్థల అంశంపై ప్రస్తుతం తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు సోమవారం స్పష్టం చేసింది. మత బోధన చేసే పాఠశాలలను రాజ్యాంగ నిబంధనలను అనుసరించి మతసంస్థలు లేదా స్వచ్ఛంద సంస్థలుగా పరిగణించాలా లేకుంటే -లౌకిక లేదా వృత్తి విద్యా సంస్థలు'గా పరిగణించాలా అన్న అంశాన్ని ప్రభుత్వమే నిర్ణయించాలని జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. ఈ అంశం విద్యాశాఖ పరిధిలోకి వస్తుందని, కోర్టు ప్రస్తుతం జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఏదైనా మతాన్ని ప్రోత్సహించడానికి

- మిగతా 2లో..




## 2027 జూన్‌కి పోలవరం ప్రాజెక్టు పూర్తి

- ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం.
- కేంద్ర జలశక్తి మంత్రితో సీఎం బృందం భేటీ.
- మీడియా తో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ని కరువు రహిత రాష్ట్రంగా మార్చే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం 2027 జూన్ నాటికి పూర్తవుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. అదే నెలలో ప్రధాని మోదీ చేతుల మీదుగా ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు.

కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ ను సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని బృందం సోమవారం ఆయన కార్యాలయం లో కలసి గంటపాటు చర్చలు జరిపారు. ఆ వివరాలను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఢిల్లీలో మీడియాకు వివరించారు. పోలవరం సత్వర పూర్తి కి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని జలశక్తి మంత్రి పాటిల్ సీఎం బృందానికి హామీ ఇచ్చారని రామానాయుడు చెప్పారు.

2 పేజీలో..



## బంగారం కొనొద్దన్న మోదీ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ ఘాటు స్పందన

- ప్రజలు త్యాగాలు చేయాలన్న ప్రధాని మోదీ విజ్ఞప్తి
- ఇది వైఫల్యానికి నిదర్శనమంటూ రాహుల్ గాంధీ విమర్శ
- ఏడాది పాటు బంగారం కొనొద్దని, ఇంటి నుంచే పనిచేయాలని సూచించిన మోదీ
- ప్రతిసారీ బాధ్యతను ప్రజలపై నెట్టేస్తున్నారన్న రాహుల్

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ప్రజలు త్యాగాలు చేయాలంటూ ప్రధాని చేసిన విజ్ఞప్తి 'వైఫల్యానికి నిదర్శనం' అని ఆయన అభివర్ణించారు.

2 పేజీలో..

## మహానాడుకు చురుకుగా ఏర్పాట్లు

### నేతలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ

ప్రజాభూమి ప్రతినిధి, నెల్లూరు : ఈనెలాఖరులో ప్రారంభమయ్యే పార్టీ మహానాడుకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ఈ కార్యక్రమం జరగనున్న కిసాన్ సేజ్ ప్రాంతాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పరిశీలించారు. సభాప్రాంగణం, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష చేశారు. మూడు రోజుల పాటు జరిగే మహానాడులో కీలక తీర్మానాలు చేస్తారని మంత్రి నారాయణ తెలిపారు. 'మహానాడు సుపరిపాలనకు దోహదపడే విధంగా నిర్వహించాలి. తొలి రెండు రోజులు పార్టీ డెలిగేట్స్‌తో, మూడో రోజు బహిరంగ సభగా జరగనుంది.



బహిరంగ సభకు 7 లక్షల మందికి పైగా ప్రజలు రాబోతారని అంచనా. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. కమిటీల ప్రతినిధుల సమావేశంలో బాధ్యతలపై దిశా నిర్దేశర చేస్తాం. మహానాడును చరిత్రలో నిలిచేలా నిర్వహిస్తాం' అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.


2 లో

## లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులు

- వైద్య సిబ్బందితో సహా 51 మంది మృతి

లెబనాన్ : ఇజ్రాయిల్ దాడుల వల్ల గడచిన 24 గంటల్లో లెబనాన్‌లో ఇద్దరు వైద్య సిబ్బందితో సహా 51 మంది మృతి చెందారు. ఈ విషయాన్ని లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఇజ్రాయిల్ సైన్యం అంతర్జాతీయ చట్టాలు, మానవతా ప్రమాణాలను ఉల్లంఘిస్తూనే ఉంది. పారామెడిక్స్‌పై మరిన్ని నేరాలకు పాల్పడుతోంది.

2 పేజీలో..



ప్రజాభూమి
మంగళవారం, మే 12, 2026


## సంపాదకీయం

# రాజకీయ పార్టీల్లో సర్ భయాలు !

సర్ ప్రక్రియ పేరు చెబితేనే రాజకీయ పార్టీల్లో గుబులు పుడుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో త్వరలోనే సర్ ప్రక్రియ మొదుల కానుంది. దీంతో ఓటర్ల ఏరివేత చేపడతారు. చనిపోయిన వారి, బోగస్ ఓట్లతో పాటు, డబుల్ ఓట్లు, ఇతర రాష్ట్రాల్లోనూ ఉన్న ఓట్లను తొలగిస్తారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ సాగింది. ఇప్పుడు ఎపి, తెలంగాణలో సాగనుంది. అయితే సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్, బిఆర్ఎస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు తమ పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశాయి. బూత్ లెవల్లో అప్రమత్తం గా ఉండాలని హెచ్చరించాయి. దీనినిబట్టి వీరి ఆందోళన ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. నిజంగానే అవసరమే. అర్హులైన వారి ఓట్లను తొలగిస్తే ఆక్షేపించాల్సిందే. అడ్డుకోవాల్సిందే. అలాగే నకిలీ ఓట్లను తొలగిండంలో కూడా రాజకీయ పార్టీలు సహకరించాలి. సర్ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా సంస్కరించే కార్యక్రమం దేశం నలుమూలలా సంచలనంగా మారిన నేపథ్యంలో ఈ భయాందోళనలు వెన్నాడుతున్నాయి. ఈ కార్యక్రమం ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయా రాష్ట్రాల్లో చేపట్టడం జరిగింది. అయితే జాబితాను సంస్కరించడం ఇదే మొదటిసారి కాదు. 1951 నుంచి 2004 వరకు ఇలాంటి కార్యక్రమం 8 సార్లు జరిగింది. 2004 తర్వాత మళ్లీ ఇప్పుడు అంటే 21 ఏండ్ల తర్వాత ఈసీ ఈ కార్యక్రమం చేపట్టింది. అయితే ఇంతకు మునుపు లేని గందరగోళం, దుమారం ఇప్పుడే ఎందుకనేది ప్రశ్న.సర్ పేరుతో లక్షలాది మంది పేర్లను ఓటర్ల జాబితాలనుంచి తొలగిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. అందుకే రాజకీయ పార్టీల్లో ఇది భయాందోళన కలిగిస్తుంది. రాజకీయా పార్టీలు కావాలని ఓటర్లను చేర్పిస్తుంటారు. ఇందులో బోగస్ ఓట్లు కూడా ఉంటాయి. ఓటు అనేది రాజ్యాంగం ప్రతి పౌరుడికీ కల్పించిన హక్కు. అది ప్రతి ఒక్కరికి అవసరం. ప్రజాస్వామ్యంలో ఓటర్ గా నమోదు చేసుకోవడం బాధ్యత. ఓటు వేయడం కూడా అంతే బాధ్యతగానే భావించాలి. కానీ రాజకీయ పార్టీలకు తమ బోగస్ ఓట్లు తొలగి పోతాయన్న భయం పట్టుకుంది. బెంగాల్, బాహార్‌లలో చొరబాటుదారులను ఓటర్లు చేర్చారు. అలా లక్షల్లో ఓట్లు చేరిపోయాయి. అందుకే ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా వాటిని తొలగించింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో నేతలు లబోదిబోమన్నారు. అర్హులు అనర్హులవటం, లేక ఇప్పుడు అనర్హులు భవిషత్తులో అర్హులవ్వటం జరగరాదు. ఓటరు మరణించినప్పుడు వాటిని తొలగగించాలి. అలాగే అనర్హులు లేదా ఇతర దేశీయులు ఉన్నప్పుడు కూడా వాటిని తొలగించాలి. అందుకే సర్ ప్రక్రియ అదే పనిచేస్తుంది. మరొక కారణం ఒక మనిషి పేరుమీద రెండు ఓట్లు ఉన్నప్పడు. కూడా తొలగించడం సరైన చర్యనే. ఉమ్మడి ఎపిలో ఆంధ్రావాళ్లవి తెలంగాణలో కూడా ఓట్లు ఉండేవి. రెండు విడతల ఎన్నికలు జరిగినప్పుడు ఇక్కడా, అక్కడా ఓటేసిన సందర్భాలు కోకొల్లలు. ఇలాంటివి సహేతుకమైన కారణాలుగా గుర్తించి తొలగించాల్సి ఉంటుంది. వీటిమీద ఎవరికీ అభ్యంతరం వుండకూడదు. రాజకీయ పార్టీలు ఇలాంటి వారి విషయంలో సమాచారం అందచేయాలి. ఇటీవల ఎన్నికల సంఘం ఒక్క బెంగాల్ లో 90 లక్షల మందిని ఓటరు జాబితా నుంచి తొలగించింది. ఇందులో బంగ్లా నుంచి దొంగచాటుగా వచ్చిన వారే 90శాతం మంది ఉన్నారు. ఒక వ్యక్తికి ఒకటే ఆధార్ కార్డు, ఒకే పాన్‌కార్డు, ఒకే పాస్‌పోర్ట్ ఉంటుంది. వారి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడి, ఒక మనిషికి ఒకే ఓటు ఉండేలా చేయటం సాధ్యం అయ్యేదా అయినా ఎన్నికల సంఘం ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం లేదు. ఓటరు తమ అడ్రస్‌ను మార్చుకునే వెసులబాటు ఉండాలి. ఆధార్, ఫోన్ నంబర్ లింక్ అయితే సమస్య రాదు. తాము జీవించి ఉన్నామని నిరూపించుకునే ఆన్‌లైన్ వెసులు బాటు కల్పించగలిగితే మరీ మంచిది. బ్యాంకు ఖాతా, పాన్‌కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసినట్టు, ఓటరు కార్డు కూడా ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా దొంగ ఓట్లను అరికట్టవచ్చు. ఎన్నికల్లో బయోమెట్రిక్ ఆధారంగా ఓటు వేసే విధానం తీసుకురాగలిగితే ఇక పంచాయితీయే ఉండదు. ఇలా చేస్తే.. ఓటరు జాబితా వెరిఫికేషన్ పేరుతో ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ ప్రక్రియ అవసరం రాకపోవచ్చు. ప్రజాస్వామ్య పక్రియను పూర్తిగా పటిష్టం చేయగలుగుతాం. రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి అధునాతన ఆలోచనలకు పూనుకోవాలి. అప్పడు ప్రక్షాళనతో పిలేకుండా మరణించిన వారి పేర్లను తొలగించటం సులభం కాగలదు. రెండు ఓట్లు కలిగి ఉన్న ఓటర్లు ఒకే ఓటు కలిగి ఉండేలా పక్కాగా ఓటరు కార్డును రూపొందించాలి. ఓటుకు పక్కాగా ఆధ్వార్ తరహాలో నంబర్ కేటాయించాలి. ఓటును తొలగించటం అనే అంశం మీద సరైన ఏకాభిప్రాయం, అవగాహన రాజకీయ పార్టీల్లోనే లేదు. అందువల్ల ముందుగా పక్కాగా ఓటు నమోదు జరగాలి. దానికి పక్కాగా కార్డు ఉండాలి. నంబరుతో కూడిన ఆధార్, పాన్ తరహా కార్డులను జారీచేయాలి. రాజకీయ పార్టీలు ఇందుకు సహకరించాలి. కానీ దొంగఓట్లకు అలవాటు పడ్డ పార్టీలు అందుకు ముందుకు రావడం లేదు. అందుకే సర్ ప్రక్రియ పేరు చెప్పగానే భయాందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. ఓట్లు తొలగిస్తున్నారని అనుమానాలు రేకెత్తిస్తున్నాయ.


# ఈశ్వరా..పరమేశ్వరా..ఈ పాపం ఎవరిది..?


మొదటి పేజీ తరువాయి

గుడిమల్లం, ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలో ఉన్న ఒక ప్రసిద్ధ చారిత్రక గ్రామం. ఇక్కడ ఉన్న పరశురామేశ్వర స్వామి ఆలయం ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, నిరంతరాయంగా పూజలందుకుంటున్న శివాలయాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఈ క్షేత్రం సుమారు 2600 సంవత్సరాల నాటి చరిత్రను కలిగి ఉన్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారా తెలుస్తుంది. ఇక్కడ గర్భగుడిలో ఉన్న శివలింగం సుమారు క్రీ.పూ. 2వ-3వ శతాబ్దానికి చెందినది. ఈ లింగం సుమారు 5 అడుగుల ఎత్తు ఉండి, ఏడు వైపులా చెక్కబడి ఉంటుంది.ఈ లింగంపై రుద్రుడు (శివుడు) ఒక వేటగాడి రూపంలో, యక్షుడి భుజాలపై నిలబడి ఉన్నట్లు పురుషుని లింగ ఆకారంలో అరుదైన శిల్పం చెక్కబడి ఉంటుంది.పరశురాముడు ఈ ప్రదేశంలో శివుని పూజించాడని, అందుకే దీనికి పరశురామేశ్వరాలయం అని పేరు వచ్చిందని ప్రతీతి.: ఈ ఆలయం శాతవాహన, చోళ, విజయనగర రాజుల కాలంలో పునర్నిర్మించబడిందని పురాణాల ద్వారా తెలియవస్తోంది.గుడిమల్లం, చరిత్ర, పురాణాలు మరియు ప్రత్యేకమైన శిల్పకళను చూడాలనుకునే వారికి ఒక అద్భుతమైన ప్రదేశం..

గుడిమల్లం ఒక చిన్న గ్రామం అయినప్పటికీ, ముందు భాగంలో శివుని నిలువెత్తు శిల్పం చెక్కబడి, స్పష్టంగా పురుషాంగ ఆకారంలో ఉన్న అతి పురాతనమైన లింగం ఇక్కడ ఉండటం వలన ఇది బాగా ప్రసిద్ధి చెందింది. ఇది శివునికి అంకితం చేయబడిన హిందూ దేవాలయమైన పరశురామేశ్వర ఆలయ గర్భగృహంలో ఉంది. ఇప్పటివరకు కనుగొనబడిన శివునికి సంబంధించిన లింగాలలో ఇది బహుశా రెండవ అతి పురాతనమైనది, మరియు దీని కాలాన్ని క్రీ.పూ. 2వ/1వ శతాబ్దం, లేదా క్రీ.పూ. 3వ శతాబ్దం, లేదా చాలా తరువాత, క్రీ.శ. 2వ శతాబ్ధం, క్రీ.శ. 3-4వ శతాబ్దం గా నిర్ధారించారు . హార్లే ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దం నుండి పల్లవ రాజవంశం కింద చేసిన శిల్పకళకు ముందు, ప్రాచీన దక్షిణ భారతదేశం నుండి మిగిలి ఉన్న "ఏకైక ప్రాముఖ్యత కలిగిన శిల్పం" ఇది , మరియు "దీని రహస్యమయత అనేక వందల మైళ్ల పరిధిలో, మరియు నిజానికి దక్షిణ భారతదేశంలో ఎక్కడైనా, దీనికి ఏమాత్రం సారూప్యంగా ఉన్న వస్తువు ఇప్పటివరకు పూర్తిగా లేకపోవడంలో ఉంది".ఒకవేళ దీనికి తొలి కాలాన్ని నిర్ధారిస్తే, లింగంపై ఉన్న రూపం "మిగిలి ఉన్న తొలి మరియు నిస్సందేహమైన శివుని చిత్రాలలో ఒకటి".

ఆలయం లింగం కంటే తరువాతి కాలానికి చెందినది; మళ్ళీ, దాని వయస్సు అంచనాలు గణనీయంగా మారుతూ ఉంటాయి, కానీ ప్రస్తుతం ఉన్న భవనం సాధారణంగా "తరువాతి చోళ మరియు విజయనగర కాలాలకు" చెందినదిగా పరిగణించబడుతుంది, కాబట్టి బహుశా శిల్పం కంటే వెయ్యి సంవత్సరాల తరువాతది; ఇది చాలా పురాతన నిర్మాణాల స్థానంలో నిర్మించబడినట్లు కనిపిస్తుంది. లింగం బహుశా మొదట ఆరుబయట, ఇప్పటికీ మిగిలి ఉన్న దీర్ఘచతురస్రాకార రాతి చుట్టుతో, లేదా చెక్క నిర్మాణం లోపల ప్రతిష్ఠించబడి ఉండవచ్చు. ఆలయంలో ఇప్పటికీ పూజలు జరుగుతున్నాయి, కానీ 1954 నుండి భారత పురావస్తు శాఖ దీనిని సంరక్షిస్తోంది. ఈ ఆలయం పేరు శాసనాలలో పరశురామేశ్వర ఆలయం అని ప్రస్తావించబడింది. ఈ శాసనాలు ఆలయ అసలు నిర్మాతలను సూచించవు. కానీ వారు ఆలయానికి ఇచ్చిన భూమి, డబ్బు, ఆవులు వంటి బహుమతులను ఆలయంలో రోజువారీ ఆరాధన నిర్వహణ కోసం నమోదు చేస్తారు. క్రీ. శ. 2వ లేదా 3వ శతాబ్దానికి చెందిన నల్ల, ఎర్రటి వస్తువుల షెర్డ్స్ 1973లో నిర్వహించిన తవ్వకాల సమయంలో వెలుగులోకి వచ్చాయి. ఆంధ్ర శాతవాహన కాలం (క్రీ. శ. 1వ శతాబ్దం నుండి క్రీ. శ 2వ శతాబ్దం వరకు) కు చెందిన కుండలు, అదే కాలానికి చెందిన 42ఇ21ఇ6 అంగుళాల పెద్ద పరిమాణపు ఇటుకలు కూడా కనుగొనబడ్డాయి. అందువల్ల కొంతమంది చరిత్రకారులు ఈ ఆలయాన్ని శాతవాహన కాలం నాటిదిగా పేర్కొన్నారు. పరశురామేశ్వర స్వామి ఆలయ గర్భగుడి ఒక చతురస్రాకార ప్రణాళికను కలిగి ఉంది, ఇది ఒక అగ్రభాగపు నిర్మాణంలో పొందుపరచబడింది.ఇంతటి ప్రాశస్త్యం, వైభవం, ప్రాముఖ్యత కలిగిన మహా ఆలయం కేవలం ఒక వ్యక్తి స్వార్థం, అనాలోచిత నిర్ణయాలు, అధికార దుర్వినియోగం, అహంకారపు పనుల వల్ల అత్యంత పురాతనమైన ఆలయ వైభవం అక్కడికె పరిమితం



చేశారన్న ఆరోపణలు లేక పోలేదు.కారణం ఈ దేశానికి ఈ రాష్ట్రానికి హిందు దేవాలయలను అపవిత్రత కు నిలయంగా మార్చి వేస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖా గా ఏర్పడి ఆదర్మానికి నిదర్శనమై నిత్యం అనునిత్యం అపచారాలకు ఏమాత్రం జంకు లేకుండా చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పురాతన చరిత్ర కలిగిన ఆలయం అక్కడికే పరిమితం అయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఎందుకిలా చెప్పాల్సి వస్తుందయ్యా అంటే ఆ ఆలయ. ప్రాశస్త్యం, చరిత్ర,అక్కడి విశిష్టత ఆధ్యాత్మికంగా భావన, స్థలపురాణం ఇలా అనేకం ఇమిడి ఉండటమే...ఇందుకు ఆధారంగా ఒక్క చిన్న ఉదాహరణ తీసుకుంటే ఈ రోజు దేశ ప్రధాని గుజరాత్ సోమనాథ్ ఆలయంలో జరిగే పూజ కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా యావత్ దేశం మొత్తం ప్రచారం కల్పించి ఆ ఆలయ విశిష్టత ను యావత్ హైన్దవ ప్రజానీకానికి తెలియజేసెల ప్రచారం జరుగుతోంది. మరి గుడిమల్లం పరసురామేశ్వర ఆలయం కూడా చోళుల కాలం నాటి కట్టడం కింద చెప్పుకు వస్తూ 2600 సంవత్సరాల చరిత్ర ఉన్న ఏకైక శివాలయంలో జరిగే మహాకుంభాషిశేఖం భేఖరి లడ్డును ప్రసాదంగా, కుళ్ళిన గోమూత్రం ను ఇచ్చి మాయ జేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దేవాదాయ ధర్మాదాయ శాఖా కార్యనిర్వాహక అధికారి రామచంద్రారెడ్డి తన ఉద్యోగ విరమణ సమయంలో లక్షల విరాళాలు సేకరించి ఆలయ శిఖరంకు ఉన్న కళాశాలను సున్నం గా తీసిపడేసి తూతూ మంత్రంగా మహా కుంభాభిషేఖం అన్న పేరుతో మహా కుంభ కోణం చేశారన్న ఆరోపణలు తరచూ వినాల్సిన పరిస్థితి అక్కడ నెలకొంది.

ళి ఆలయం అంటే భగవంతుడిని ఆరాధించే, దేవుడు నివాసం ఉండే పవిత్ర స్థలం. ఇది కేవలం విగ్రహ ప్రతిష్ట మాత్రమే కాదు, అనంతమైన శక్తికి కేంద్రం. జీవాత్మను పరమాత్మతో లయం చేసే పవిత్రమైన నివాస స్థలంగా దీనిని భావిస్తారు.నిర్మాణమనేది ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం దేవుని విగ్రహాలను ప్రతిష్ఠించి, నిర్మించిన పవిత్ర కట్టడం.

ఆలయ శిఖరం అంటే దేవాలయం పైన ఉండే ఎత్తైన, అలంకరించబడిన టవర్ లేదా నిర్మాణ పైభాగం. ఇది సాధారణంగా గర్భగుడి (ప్రధాన దేవుడు ఉండే చోటు) పైన నిర్మించబడుతుంది మరియు ఉత్తర భారతదేశంలో 'శిఖర' అని, దక్షిణ భారతదేశంలో 'విమాన' లేదా 'గోపురం' అని పిలుస్తారు.నిర్మాణం పరిశీలిస్తే శిఖర పర్వత శిఖరాన్ని పోలి ఉంటుంది మరియు చాలా ఎత్తులో ఉంటుంది.ప్రాముఖ్యత తెలుసుకుంటే శిఖరాన్ని చూడటం (శిఖర దర్శనం) పాపాలను నశింపజేస్తుందని మరియు భగవంతుని పాదాలను దర్శించుకున్నంత పుణ్యం లభిస్తుందని నమ్ముతారు. ఇది దేవాలయ శిల్పకళా వైభవానికి, సాంప్రదాయానికి చిహ్నంగా నిలుస్తుంది.గోపురంపై ఉండే చిహ్నాలను బట్టి (త్రిశూలం, శంఖు, చక్రాలు) అది శివాలయమా లేక వైష్ణవ ఆలయమా అని గుర్తించవచ్చు.

మరి ఇలాంటి పవిత్రతను చూపించే ఆలయ శిఖరాన్ని కేవలము ఆధ్యాత్మిక చింతన లేని ఉద్యోగం ఉంది కాబట్టి కట్టు బొట్టు వేషధారణ కలిగిన ఒక దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారి అంత హడావుడిగా అగమశాస్త్ర పండితుల నివేదిక లేకుండా స్తబితి అన్న ఒక్క పేరుతో అంత తక్కువ సమయంలో ఈ పని ఎందుకు చేయాల్సి వచ్చిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేవాలయం (లేదా ఆలయం) అంటే భగవంతుని నివాసం లేదా ఆరాధనా స్థలం. ఇది పవిత్రమైన కట్టడం, ఇక్కడ దేవతా విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు, ప్రార్థనలు మరియు ఆధ్యాత్మిక ఆచారాలను నిర్వహిస్తారు.

హిందూ సంప్రదాయంలో, దేవాలయం అంటే 'దేవానాం దేవస్య వా ఆలయం' - అంటే దేవుడు ఉండే స్థలం అని అర్థం.దేవాలయాలను విశ్వశక్తిని కేంద్రీకరించే వాహకాలుగా నమ్ముతారు, ఇక్కడ వాస్తు, శిల్పకళ, ఆచారాల ద్వారా ఆధ్యాత్మిక అనుభూతి కలుగుతుంది.ఇవి కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదు, శిల్పకళ, వాస్తుశిల్పం, వేదాంతం మరియు పురాణాల సంగమ క్షేత్రాలు.మరి ఇక్కడ ఉన్నది అలాంటి దేవాలయం కాదా అనేది ఈ అవినీతి అధికారుల కల్లకు కనిపించలేదా లేదా కళ్ళకు అహం అడ్డుపడిందా అన్న ఆవేదన ఈశ్వరార్చకుల నుండి వ్యక్తమవుతోంది.

ఆగమ శాస్త్రం అంటే హిందూ, బౌద్ధ మరియు జైన మతాలలో దేవాలయాల నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ, నిత్య పూజా విధానాలు మరియు ఆచార వ్యవహారాలను తెలిపే గ్రంథాల సమూహం. ఇది సంప్రదాయం ద్వారా వచ్చిన పూజా మార్గదర్శిని. ఆగమ" అంటే సంప్రదాయం ద్వారా అందించబడినది లేదా శాస్త్రం అని అర్థం. ప్రధానంగా శైవ (శివుడు), వైష్ణవ (విష్ణువు), శాక్త (శక్తి) ఆగమాలు అని మూడు రకాలుగా ఉంటాయి. ఆలయ రూపకల్పన, విగ్రహాల తయారీ, ధ్యాన పద్ధతులు, మంత్రాలు, యంత్రాలు, ఉత్సవాల నిర్వహణ వంటివి ఇందులో సవివరంగా ఉంటాయి. ఆగమాలు బాహ్య ఆరాధన కు ప్రాధాన్యత ఇస్తాయి. వేదాలకు భిన్నం కాకుండా, వేదాల సారాన్ని అనుసరించి ఇవి ఉంటాయి. దేవాలయాల పవిత్రతను, శిల్పకళా సంపదను కాపాడటంలో ఆగమ శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుంది.దక్షిణ భారతదేశంలోని చాలా దేవాలయాలు కామిక, కారణ, వైఖానస వంటి ఆగమ సంప్రదాయాలను అనుసరించి రోజువారీ పూజలను నిర్వహిస్తాయని ఆగమశాస్త్ర పండితుల ద్వార తెలియజెప్ప బడుతుంది.మరి గుడిమల్లం ఆలయ జీర్ణోద్ధరణ లో ఏ ఆగమశాస్త్ర పండితుల సలహాలు సూచనలు తీసుకున్నారు. వాటి పంచనామాలు ఎక్కడ ఉన్నాయి వైదిక కమిటీ నివేదికలు ఎవరు ఇచ్చారు... ఎలా ఇచ్చారు...ఏ ప్రామాణికాన్ని పరిగణనలోకి తీసుకుని ఇంతటి మహా కుంభాభిశేఖ కార్యక్రమం నిర్వహించారనేది ఇక్కడ ప్రధాన చర్చగా నడుస్తోంది.

పత్రికొక్కటున్న పదివేల సైన్యము" (లేదా "పత్రిక ఒక్కటున్నా పదివేల సైన్యము") అనేది డా. నార్ల వెంకటేశ్వర రావు ప్రసిద్ధ చేసిన వాక్యం. పత్రికల శక్తిని, ప్రాముఖ్యతను వివరిస్తూ, పత్రిక లేనిచో ప్రజలకు రక్షణ లేదని, పత్రికే ఒక సైన్యాధ్యక్షుని వంటిదని ఈ వాక్యం అర్థాన్ని ఇస్తుంది.మరి అలాంటి పత్రికా వ్యవస్థలో పనిచేసే కొంతమంది పనికిమాలిన వ్యక్తులను అడ్డుపెట్టుకుని తాను దోచుకున్న దాంట్లో ఈ ముగ్గురుకి వాటాలు ఇస్తూ ఏదయినా పత్రిక వాస్తవాలు వెల్లడి చేసే ప్రయత్నం చేస్తే వారి మీద నిందాలాపణలు చేయిస్తూ పలు రకాలుగా చిన్నచూపు చూసేవాడాని ఈ మహా కుంభాభి శేఖం చేసి ఉద్యోగ విరమణ పొందిన ఈఓ రామచంద్రా రెడ్డి పై అనేక రకాల విమర్శలు వచ్చిపడుతున్నాయి.

ఇక చివరగా ఆలోచింప జేస్తున్న విషయం ఏమిటంటే ఇంతటి పురాతన ఆలయంలో జరిగే పవిత్రమైన కార్యక్రమానికి సనాతన ధర్మ పరిరక్షకుడు ,ఆధ్యాత్మిక చింతన, యోగా నిష్ఠా గరిస్టులు ఉన్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఆహ్వానించక పోవడం లో ఉన్న అంతర్యమేమిటనేది ఇప్పుడు సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది.జరిగిన ఉత్సవాల,అది సున్నమా స్వర్ణమా అన్న అనుమానాలను నివృత్తి చేసి అసలు అక్కడ ఆగమశాస్త్ర నిబంధనలు సలహా సూచన మేరకే ఈ పూజాది ఇత్యాది కార్యక్రమం జరిగిందా లేదా అన్నది లోతయిన విచారణ జరిపించాలని పలువురు శివ భక్తులు కోరుకుంటున్నారు.

## పారిశ్రామిక ప్రగతిలో సిఐఐది కీలక భూమిక




ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలని మోదీ సూచించారని అన్నారు. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కొన్ని అంశాలతో ప్రధాని మోదీ జాతీయ మిషన్‌ను ప్రకటించారు. ప్రధాని మిషన్‌ను అందరూ ముందుకు తీసుకెళ్లాలి. ఇది ప్రధాని టాస్క్ మాత్రమే కాదు, మనందరిది. సంక్షోభం నుంచి వచ్చిన సవాళ్లను అవకాశాలుగా మలుచుకోవాలి. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. ప్రపంచంపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉందని వెల్లడించారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం భారత్‌పై పడకుండా కేంద్ర ప్రభుత్వం చూసిందని తెలిపారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు.. క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోందని వివరించారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు. భారత ఆర్థికవృద్ధి వేగంగా కదులుతోందని అన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం ఆంధప్రదేశ్ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. భారత పరిశ్రమల ప్రోత్సాహానికి సీఐఐ సరైన వేదిక అని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక పురోగతిలో సీఐఐ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ప్రభుత్వాలు ఎకో సిస్టమ్‌ను మాత్రమే సృష్టిస్తాయని, ఇన్నోవేటర్లు, పారిశ్రామికవేత్తలు దీర్ఘకాల ఆర్థిక పరిపుష్టికి దోహదం చేస్తారని తెలిపారు. తనకు జాతీయ, రాష్ట్ర అజెండాలున్నాయని, వాటిని పారిశ్రామికవేత్తలు ప్రోత్సహిస్తారన్న నమ్మకం ఉందన్నారు.1990 సంస్కరణల మాదిరిగా భారత్ మరో మైలురాయి ముంగిట ఉంది. ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు, క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోంది. ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణలు తదుపరి గ్లోబల్ ఎకనమిక్ ఆర్డర్‌ను నిర్ధరిస్తాయి. ఆర్థిక సంస్కరణల వల్ల మనందరికీ సృజనాత్మకతతో వైవిధ్యంగా ఆలోచించే అవకాశం వచ్చింది. ఆర్థిక సంస్కరణలకు ముందు, తర్వాత ఎందరో ప్రధానులను చూశా. సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ నేతృత్వం ఉండటం మన అదృష్టం. దేశంలో స్థిర ప్రభుత్వం కొనసాగుతోంది. భారత్ అన్‌స్టాపబుల్‌గా సాగుతోంది. గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతుందని చంద్రబాబు తెలిపారు.

## మహానాడుకు చురుకుగా ఏర్పాట్లు

ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ..'సభా ప్రాంగణం, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించాం. మహానాడుకు సుమారు 6 వేల బస్సులు రావచ్చని అంచనా. పోలీసులు భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. తెలుగు ప్రజల పండగ అయిన మహానాడును నిర్వహించే తొలి అవకాశం నెల్లూరు జిల్లాకు దక్కింది' అన్నారు. 'రాష్ట్ర పార్టీ ముఖ్య నేతలంతా 26న మహానాడు ప్రాంగణానికి రానున్నారు. కమిటీల బాధ్యతలపై నిర్ణయాలు తీసుకుంటారు. కార్యకర్తలు ఈ మహానాడును ఇంటి కార్యక్రమంలా భావించి సమర్పణతో పనిచేయాలి' టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. కిసాన్ సేజ్‌లో ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. జిల్లా పార్టీ నేతలందరూ తెలుగు పండగ విజయవంతం చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారు.

# లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులు



బింట్ జ్బెయిల్ జిల్లాలోని ఖలావియా, టిబ్నిన్‌లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని రెండుసార్లు దాడులకు పాల్పడగా... ఈ దాడుల్లో ఇద్దరు వైద్య సిబ్బంది మృతి చెందారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది.కాగా, లెబనాన్-ఇజ్రాయిల్ మధ్య మూడు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా వెల్లడించింది. ఇది మూడో వారం. అయినప్పటికీ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ ఇజ్రాయిల్ లెబనాన్‌పై దాడులకు పాల్పడుతూనే ఉంది. ఈ ఏడాది మార్చి 2న ప్రారంభమైన ఇజ్రాయిల్ దాడుల వల్ల ఇప్పటివరకు 2,846 మంది మృతి చెందారని లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. మార్చి నుంచి ఇప్పటివరకు ఇజ్రాయిల్ 130కి పైగా దాడులు జరిపింది. ఈ దాడుల్లో 103 మంది మెడికల్ వర్కర్స్ చనిపోయారు. 230 మంది గాయాలపాలయ్యారని ఐక్యరాజ్య సమితి తెలిపింది."మేము ప్రతి క్షణం, ప్రతి రోజూ ఇజ్రాయిల్ ముప్పును ఎదుర్కొంటున్నాము" అని దక్షిణ లెబనాన్‌లోని టైర్‌లో ఉన్న లెబనీస్ సివిల్ డిఫెన్స్ అధిపతి అలీ సఫియుద్దీన్ మీడియాకు వెల్లడించారు. మేము ఈ దాడుల వల్ల బ్రతుకుతామా లేక చనిపోతామా అని మమ్మల్ని మేము ప్రశ్నించుకుంటాం. కానీ ఇక్కడ పని చేయడం ద్వారా మా జీవితాలను ఇప్పటికే కోల్పోయామని మాకు తెలుసు. మేము ఎంతో మందిని కోల్పోయాము. మేము కూడా ఇకలేనట్లే అనిపిస్తోది అని అలీ తెలిపారు.

## బంగారం కొనొద్దన్న మోదీ వ్యాఖ్యలపై

# రాహుల్ గాంధీ ఘాటు స్పందన



సోమవారం నాడు ఎక్స్ వేదికగా రాహుల్ స్పందిస్తూ.. "నిన్న మోదీజీ ప్రజలను త్యాగాలు చేయమని అడిగారు. బంగారం కొనొద్దు, విదేశాలకు వెళ్లొద్దు, పెట్రోల్ వాడకం తగ్గించండి అన్నారు. ఇవి ఉపన్యాసాలు కాదు.. వైఫల్యానికి రుజువులు" అని పేర్కొన్నారు. "12 ఏళ్లలో ఆయన దేశాన్ని ఇంతటి స్థితికి తీసుకొచ్చారు. ప్రతిసారీ బాధ్యతను ప్రజలపైకి నెట్టివేసి, తాము తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఒక 'కాంప్రమైజ్డ్ ప్రధాని' దేశాన్ని నడిపించడం ఇక సాధ్యం కాదు" అని రాహుల్ తీవ్రంగా విమర్శించారు.

**ప్రధాని విజ్ఞప్తి ఇదే..** హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన బీజేపీ బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, పశ్చిమాసియా సంక్షోభం వల్ల దేశ విదేశీ మారక నిల్వలపై తీవ్ర ఒత్తిడి పడుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఏడాది పాటు బంగారం కొనడం ఆపాలని, విదేశీ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరారు. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించి, మెట్రో, కార్ పూలింగ్ వంటివి ఉపయోగించాలని సూచించారు. అలాగే, వర్క్ ఫ్రమ్ హోమ్ (ఇంటి నుంచే పని) విధానాన్ని మళ్లీ పాటించాలని, వంట నూనెలు, ఎరువుల వాడకం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఏ విధంగానైనా విదేశీ మారకాన్ని ఆదా చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.



## మత బోధన చేసే విద్యాసంస్థల అంశంపై ప్రస్తుతం

# జోక్యం చేసుకోలేం

మతపరమైన బోధనలు చేసే ఏ సంస్థ అయినా రాజ్యాంగంలోని ఆర్టికల్ 26(ఎ) పరిధిలోకి వస్తుందని, ఆర్టికల్ 19(1)(జి) లేదా ఆర్టికల్ 30(1)పరిధిలోకి రాదని ప్రకటించాలని కోరుతూ పిటిషనర్ , న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఆర్టికల్ 26(ఎ) మతస్వేచ్ఛ హక్కులలో ఒకటి. ఈ సెక్షన్ ప్రకారం.. ఒక మత సంస్థలేదా దానిలో ఏదైనా విభాగం మతపరమైన, ధార్మిక ప్రయోజనాల కోసం సంస్థలను స్థాపించడానికి, నిర్వహించడానికి హక్కును కలిగి ఉంటుంది. ఈవిధంగా ప్రకటిస్తే.. మత బోధన చేసే పాఠశాలలు ప్రజా భద్రత, ఆరోగ్యం, నైతికతకు సంబంధించిన పరిమితులకు లోబడి ఉంటాయని పేర్కొన్నారు. 14 ఏళ్లలోపు చిన్నారులకు విద్యను అందించే సంస్థలను నమోదు చేయడానికి, గుర్తించడానికి, పరిరక్షించడానికి, పర్యవేక్షించడానికి కేంద్రం ఒక యంత్రాగాన్ని కలిగి ఉండాలని ఉపాధ్యాయ పిటిషన్ లో కోరారు. ఇది జాతీయ భద్రతా సమస్య అని వాదించారు. చిన్నారులు దేశ భవిష్యత్తుకు నిర్మాతలని, నమోదు కాని సంస్థలలో వారి మేధస్సును కలుషితం చేయవచ్చు లేదా తప్పుదారి పట్టించవచ్చని పిటిషన్ లో పేర్కొన్నారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
మంగళవారం, మే 12, 2026


# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట : కలెక్టర్ డీకే బాలాజీ



**అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశం**
**అసంపూర్తి భవనాల నివేదికలు ఈనెల 25లోగా అందజేయాలి**
**వచ్చే వారం నుంచి ఈ-ఆఫీస్ ద్వారానే ఫైళ్ల నిర్వహణ**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
ప్రజల నుండి అందే మీ కోసం అర్జీల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, నిర్దేశించిన గడువు లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఆర్ఓ చంద్రశేఖర రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన వివిధ ప్రాంతాల ప్రజల నుండి కలెక్టర్ స్వయంగా 119 అర్జీలను స్వీకరించారు. ఆర్జీల వెల్లువ - బాధితుల ఆవేదనకార్యక్రమంలో పింఛన్ల కోసం పలువురు వృద్ధులు కలెక్టర్‌ను వేడుకున్నారు:గూడవల్లి వెంకటేశ్వరరావు (పుల్లపాడు): 60 ఏళ్లు నిండినప్పటికీ ఏడాదిన్నరగా పింఛను రావడం లేదని, అనారోగ్యం కారణంగా తనను ఆదుకోవాలని కోరారు.

పేరుబోయిన భాగ్యరాజు (లక్ష్మీపురం): దంపతులిద్దరూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నామని, వ్యవసాయ కూలీ పనులు చేయలేక పోతున్నామని, వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని విన్నవించారు.వీరి సమస్యలపై స్పందించిన కలెక్టర్, సంబంధిత అధి కారులను పిలిచి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా, వారి పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు హితవు పలికారు.

అధికారులకు కీలక ఆదేశాలు:

1. రెండేళ్ల ప్రగతిపై నూతన ఆవిష్కరణలు:ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్లలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా శాఖల వారీగా నూతన ఆవిష్కరణల వివరాలను గ్రీటింగ్ కార్డుల రూపంలో రూపొందించాలని కలెక్టర్ సూచించారు.

2. అసంపూర్తి భవనాలపై దృష్టి:



జిల్లాలో 50 శాతం పనులు పూర్తయిన అసంపూర్తి ప్రభుత్వ భవనాల వివరాలను, నిధుల అంచనాలతో సహా ఈనెల 25వ తేదీలోగా అందజేయాలి. నిధుల కేటాయింపుకు ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్నారని, దీనికి సీపీఓ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.

3. పూర్తిస్థాయిలో ఈ-ఆఫీస్ అమలు:

వచ్చే వారం నుండి పాలనా వ్యవహారాలన్నీ ఈ-ఆఫీస్ ద్వారానే జరగాలని, దస్త్రాల (ఫైల్స్) నిర్వహణలో క్రమబద్ధత పాటించాలని స్పష్టం చేశారు.

4. మార్కెట్ యార్డులో పుట్టగొడుగుల యూనిట్:

వ్యవసాయ మార్కెట్ యార్డులో పుట్టగొడుగుల యూనిట్ల ఏర్పాటుకు ముందుకొచ్చే వ్యాపారులకు స్థల కేటాయింపు చేయాలని, దీనికి ముఖ్యమంత్రి అనుమతి లభించినందున పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డీపీఓ ధనలక్ష్మి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, వ్యవసాయ అధికారి పద్మావతి మరియు వివిధ శాఖల ఈఈలు, అధికారులు పాల్గొన్నారు.

# 10వ తరగతిలో 100% ఉత్తీర్ణతే లక్ష్యం: కలెక్టర్ డి.కె. బాలాజీ ఆదేశం



**విద్యా సంవత్సరం ప్రారంభం నుండే పక్కా కార్యాచరణ ప్రణాళిక**
**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ..ఉపాధ్యాయులకు దిశానిర్దేశం**
**విద్యార్థుల ప్రగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక యాప్ రూపకల్పన**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
వచ్చే విద్యా సంవత్సరంలో (2026-27) 10వ తరగతి విద్యార్థులందరూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణులు కావాలని, ఆ దిశగా ఇప్పటి నుండే పక్కా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ విద్యాశాఖ అధికారులను, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా నాణ్యతను పెంచేం దుకు పలు కీలక సూచనలు చేశారు..ప్రత్యేక శ్రద్ధ - విభజన:విద్యార్థులందరినీ ఒకేలా చూడకుండా, వారి చదువు స్థాయిని బట్టి విభజించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా చదువులో వెనుకబడిన వారు, తక్కువ మార్కులు వచ్చే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, వారు ఉత్తీర్ణులయ్యేలా ఉపాధ్యా యులు కృషి చేయాలన్నారు.

సాంకేతికత వినియోగం - జూమ్ క్లాసులు:

విద్యార్థుల మార్కులను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక యాప్ ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, సబ్జెక్టు ఉపాధ్యాయులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా పునశ్చరణ తరగతులు నిర్వహించేలా ప్లాన్ చేయాలన్నారు.

తల్లిదండ్రుల భాగస్వామ్యం:

పాఠశాలకు సరిగా హాజరుకాని విద్యార్థుల విషయంలో కఠినంగా ఉండాలని, వారి తల్లిదండ్రులతోనూ, గ్రామ పెద్దలతోనూ, పాఠ శాల యాజమాన్య కమిటీ సభ్యులతోనూ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి బడికి వచ్చేలా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని పేర్కొన్నారు.

మాతృభాషలో వైఫల్యాలపై విస్మయం:

గత ఫలితాల్లో మాతృభాష తెలుగులో 340 మంది విద్యార్థులు తప్పిపోవడంపై కలెక్టర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అసలు ఇలా ఎందుకు జరిగిందో ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్న ఆయన, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని హెచ్చరించారు. జిల్లాలో 50 శాతం కంటే తక్కువ ఫలితాలు సాధించిన 6 పాఠశాలల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తప్పులను సరిదిద్దుకోవాలని సూచించారు.త్వరలోనే నియోజకవర్గాల వారీగా ప్రధానోపాధ్యాయులతో వర్క్‌షాప్‌లు (కార్యశాలలు) నిర్వహించి, వంద శాతం ఫలితాల సాధనకు అవసరమైన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సర్వశిక్ష అభియాన్ ఏపీసీ కుమిదిని సింగ్, ఉప విద్యాధికారులు శేఖర్ సింగ్, రవికుమార్, ఎన్ఐసీ ఏడీఐఓ సెల్వినా, పలువురు ఎంఈఓలు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాకర్లమూడి గ్రామంలో శ్రీ భూలోక మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న కొరియర్ శ్రీను

ప్రజాభూమి పెడన
పెడన మండలం కాకర్లమూడి గ్రామంలో శ్రీ భూలోక మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ శ్రీ వికృతి శ్రీనివాస్ బాబు (కొరియర్ శ్రీను) హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుడి కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు





# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

**- పరీక్షలను సజావు నిర్వహించేందుకు సౌకర్యాలు కల్పించండి**
**- జిల్లా పరీక్షల కమిటీ (డీఈసీ) సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఈ నెల 21న ప్రారంభమయ్యే ఇంటర్మీడియెట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని.. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పరీక్షల కమిటీ (డీఈసీ) సమావేశం జరిగింది. మే 21 నుంచి జూన్ 4వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 57 కేంద్రాల్లో థియరీ పరీక్షలు నిర్వహించాల్సి ఉందని.. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. మొదటి సంవత్సరానికి సంబంధించి 23,316 మంది, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 14,819 మంది మొత్తం 38,135 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా విజయవాడలోని ఒక కేంద్రంలో రెండు సెషన్లలో జూన్ 7 నుంచి 11వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని.. వీటిని కూడా సజావుగా పూర్తిచేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని.. నో సెల్ ఫోన్ జోన్ మార్గదర్శకాలు పాటించాలన్నారు. కంట్రోల్ రూమ్, స్ట్రాంగ్ రూమ్‌లకు నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయాలన్నారు. థియరీ పరీక్షలకు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లు, మూడు సిటింగ్ స్క్వాడ్లను నియమించాలన్నారు. అవసరమైన ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బందితో పాటు బందోబస్తు, పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లి వచ్చేందుకు బస్సు సౌకర్యం తదితరాలపై ఆయా శాఖల అధికారులు ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రణాళికాయుతంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి (డీఐఈవో) బి.ప్రభాకరరావు, డీఈసీ సభ్యులు జి.ఝాన్సి, ఎన్.వెంకటరావు, డిస్ట్రిక్ట్ బల్క్ ఇన్‌ఛార్జ్ డా. జీజేవీఎస్ఎన్‌డీ లక్ష్మి, డీఈవో ఎల్.చంద్రకళ, డీపీవో పి.లావణ్యకుమారి, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సేవకు సమయం.. సమాజానికి సహాయం

**- 54 రోజుల్లో వేలాది మందికి సేవలు... యువత సేవా స్ఫూర్తికి నిదర్శనం**
**- యూత్ టైం బ్యాంకు వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యూత్ టైం బ్యాంక్ సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని, 54 రోజుల్లో వేలాది మందికి సేవలు అందించిన యువత సేవా స్ఫూర్తికి విశేష ప్రశంసలు లభిస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమం సందర్భంగా ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు విద్యార్థులు, కెరీర్ క్యాంపస్ వాలంటీర్లు మొత్తం 25 మంది ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సేవలందించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీలు ఇచ్చేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు అవసరమైన సహాయసహకారాలు అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రదా నం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మార్చి 16న ప్రారంభమైన యూత్ టైం బ్యాంక్ సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 1,902 మంది వాలంటీర్లు టైం బ్యాంక్‌లో నమోదు కాగా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో 4,520 మందికి సేవలు అందించారని చెప్పారు. వాలంటీర్లు అందించిన మొత్తం పనిగంటలు 7,608గా టైం బ్యాంక్ యాప్‌లో నమోదైనట్లు వెల్లడించారు. కేవలం 54 రోజుల వ్యవధిలో ఇంత పెద్ద స్థాయిలో సేవలు అందించడం యువత సామా జిక బాధ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రత్యేక దృష్టి, నిరంతర పర్యవేక్షణతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా యువజన సంక్షేమ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డా. కొల్లేటి రమేష్ తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, యువత పెద్దఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యూత్ టైం బ్యాంక్‌లో చేరదలిచిన వారు యువజన సంక్షేమ శాఖ, ఎన్టీఆర్ జిల్లా కార్యాలయాన్ని లేదా మొబైల్ నంబర్ 9849909069ను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కెరీర్ క్యాంపస్ ఇన్‌ఛార్జ్ రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో గంజాయి ముఠా గుట్టురట్టు

**11 మంది నిందితుల అరెస్ట్.. 10 కేజీల గంజాయి స్వాధీనం**



మచిలీపట్నం/క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణాజిల్లాలో మాదకద్రవ్యాల మహమ్మారిని రూపుమాపేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం ఉక్కు పాదం మోపుతోంది. మచిలీపట్నం పరిధిలో అక్రమంగా గంజాయి విక్ర యిస్తున్న భారీ ముఠాను పోలీసులు సోమవారం ఉదయం రట్టు చేశారు. ఈ దాడిలో 11 మంది నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు 10 కేజీల గంజాయి, 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.నమ్మదగ్గ సమాచారంతో మెరుపు దాడిజిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మచిలీపట్నంలోని ఇందిరమ్మ కాలనీలో గల ఖాళీ ప్రదేశంలో కొందరు వ్యక్తులు గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నారనే విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో బందర్ డీఎస్పీ జి. శ్రీనివాస్ పర్యవేక్షణలో, ఆర్ పేట సిఐ కె. ఏసుబాబు ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు.పట్టుబడిన నింది తుల వివరాలు అరెస్ట్ అయిన వారిలో అధిక శాతం యువత ఉండటం గమనార్హం. వీరిలో చాలా మందికి పాత నేర చరిత్ర ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.కాట్రగడ్డ జగదీష్ సాయి (20) - అరిసేపల్లిగుంజా అజయ్ బాబు (20) - బలరామునిపేట తురక ప్రవీణ్ (31) - బలరామునిపేటకుంబా సాయి ప్రసాద్ (28) - జగనన్న కాలనీజవ్వాది తేజ రామ్ చరణ్ (20) - ఆదర్శనగర్‌కందుల సుబ్రమణ్యం (20) - పరాసుపేటవల్లభపురం చందు ప్రకాష్ (26) - సత్రపాలెంగట్టి సింహాద్రి (21) - ఆదర్శనగర్‌వాక నిశాంత్ (26) - ఆర్టీసీ కాలనీపయ్యావుల అజయ్ యాదవ్ (28) - బుట్టాయిపేటగురువిందపల్లి సుందర్ (34) - ఎస్.ఎన్. గొల్లపాలెంగంజాయి రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవు. సమాచారం ఇచ్చే వారి పేర్లు గోప్యంగా ఉంచుతాం.జిల్లా పోలీసు యంత్రాంగంసమిష్టి ఆపరేషన్..ఈ ఆపరేషన్‌లో మచిలీపట్నం ఎస్సై జగదీష్ కుమార్, ఆర్ పేట ఎస్సై కే. సూర్య ప్రకాష్, ఎక్సైజ్ సిఐ వరస వెంకటేశ్వరమ్మ, రెవెన్యూ సిబ్బంది మరియు ఈగల్ టీం సభ్యులు పాల్గొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు.పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్: 9440904702 గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని పోలీసులు కోరారు. సమాచారం అం దించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

# మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా నూతన గృహప్రవేశం

**వెంకటేశ్వరరావు నూతన గృహాన్ని సందర్శించిన ప్రముఖులు**
**శుభాకాంక్షలు తెలిపిన మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె నాని, బాబా ప్రసాద్**



మచిలీపట్నం/ప్రజా భూమి ప్రతినిధి
మచిలీపట్నం నగరంలోని 50వ డివిజన్ గాయత్రి స్కూల్ రోడ్డులో ఊసా వెంకటేశ్వరరావు నూతనంగా నిర్మించిన గృహప్రవేశ వేడుక సోమవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహాన్ని సందర్శించిన మంత్రి, యజమాని వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బాబా ప్రసాద్ పాల్గొని అభినందనలు తెలిపారు.వేడుకలో 50వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ పడమట నాగరాజు, 46వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ గండికోట అంజి బాబు, కిలని అచ్చెయ్య మరియు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు అతిథులకు సాదర స్వాగతం పలికారు.

# టెక్ ట్రిక్స్ ఎక్స్‌పో.. స్టార్టప్‌లకు సువర్ణావకాశం..



**- యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు సరికొత్త ప్రయత్నం**
**- స్థానిక ఆలోచనలు, ఆవిష్కరణలను గ్లోబల్ మార్కెట్ స్థాయికి తీసుకెళ్లేలా ప్రదర్శన**
**- ఒకే వేదికపై సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలెన్నో**
**- ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి**
**- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాలను చేరుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన "టెక్‌ట్రిక్స్ 2026" స్టార్టప్ ఎక్స్‌పో యువ పారిశ్రామికవేత్తలకు సువర్ణావకాశంగా నిలుస్తోందని.. స్థానిక ఆలోచనలు, ఆవిష్కర ణలను ప్రోత్సహించే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ఈ ఎక్స్‌పోలో యువత రూపొందించిన వినూత్న ఆలోచనలు, సాంకేతిక పరిష్కారాలు, సామాజిక అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని తెలిపారు.జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా (National Technology Day) ఎనికేపాడులోని విజయవాడ రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)లో సోమవారం జిల్లా అధికార యంత్రాంగం, ఆర్‌టీఐహెచ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన టెక్‌ట్రిక్స్ 2026 (స్టార్టప్ ఎక్స్‌పో)ను కలెక్టర్ లక్ష్మీశ.. ఆర్‌టీఐహెచ్ సీఈవో జి.కృష్ణన్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్థానిక స్థాయిలో పుట్టుకొచ్చే ఆవిష్కరణలకు సరైన మార్గదర్శకత్వం, మార్కెట్ అవకాశాలు, సాంకేతిక సహకారం లభిస్తే అవి అంతర్జాతీయ స్థాయికి ఎదగగలవన్నారు. యువతలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి, ఉపాధి కల్పనతో పాటు సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపించేలా ఈ తరహా వేదికలు దోహదపడతాయని అన్నారు. ఎక్స్‌పోలో వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణ, డిజిటల్ సేవలు, మహిళా సాధికారత వంటి విభిన్న రంగాలకు సంబంధించిన స్టార్టప్‌లు తమ ఉత్పత్తులు, సేవలను ప్రదర్శిం చాయని.. సాంకేతికతను సామాన్య ప్రజల జీవితాలతో అనుసంధానం చేస్తూ యువత రూపొం దించిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయన్నారు. జిల్లాలో ఇన్నోవేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు.

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారం దిశగా:నవ్యరాజధాని అమరావతికి గేట్‌వేగా ఉన్న విజయవాడ ప్రాంతం పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధిం చేందుకు అపార అవకాశాలున్నాయని.. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ స్పోక్ నగరంలో ఉండ టం వరమని, దీనిద్వారా ఇప్పటికే 500 వరకు స్టార్టప్‌లకు చేయూతనివ్వడం జరిగింద న్నారు. విద్యార్థులు, యువత ముఖ్యంగా స్వయం సహా యక సంఘాల మహిళలు తయారుచేసే ఉత్ప త్తులకు డిజిటల్ మార్కెటింగ్ తోడుగా.. అంత ర్జాతీయ స్థాయికి ఎలా తీసుకెళ్లవచ్చో ఇలాంటి వేదికల ద్వారా అవగాహన కల్పించడం జ రుగుతోంద న్నారు. ప్రతిభను గుర్తించడమే కాదు.. వారిని ప్రోత్సహించేందుకు నగదు బహుమతులను కూడా అం దించడం జరు గుతోం దని.. ఉత్తమ స్టార్టప్‌లుగా నిలిచిన వారికి వరుసగా రూ. 30 వేలు, రూ. 20 వేలు, రూ. 15 వేల బహుమతులను ప్రకటించినట్లు వెల్లడించారు. సోషల్ మీడియా, ఈ-కామర్స్ వేదికలను సమర్థంగా వాడుకుంటూ స్థానిక ఆలోచనలను గ్లోబల్ మార్కెట్ స్థాయికి తీసుకెళ్లేలా ఈ ఎక్స్పో ఒక మార్గదర్శిగా నిలవనుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పోత్రాహాన్ని సద్వినియోగం చేసుకో వాలి: కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందిస్తోందని కలె క్టర్ లక్ష్మీశ తెలిపారు. యువత తమలోని ప్రతిభను వెలికితీసి స్టార్టప్‌ల రూపంలో సమాజా నికి ఉప యోగపడే ఉత్పత్తులు, సేవలు అందించాలని సూ చించారు. విద్యాసంస్థలు, పరిశ్రమలు, పరి శోధ నా సంస్థలు పరస్పర సహకారంతో పని చేస్తే మరి న్ని వినూత్న ఆలోచనలు వెలుగు లోకి వస్తాయని పేర్కొన్నారు. అప్పుడే బహుళ ప్రయోజనాల ముఖ్యమంత్రి దార్శనికత అయిన ఒక కుటుం బం-ఒక పారిశ్రామికవేత్త కార్యాచరణ సఫలీకృ తమవుతుందని పేర్కొన్నారు. యువ మేధస్సుకు ప్రతిరూపాలు: టెక్ ట్రిక్స్ స్టార్టప్ ఎక్స్‌పోలో దాదాపు 120 స్టార్టప్‌ల ప్రదర్శన యువ మేధస్సుకు ప్రతిరూపాలుగా నిలిచాయి. తమ కాళ్లపై తాము నిలబడుతూ పదుల సంఖ్యలో మరో పది మందికి ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు చూపిం చేలా యువత రూపొందించిన పరికరాలు, ప్రాజెక్టులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల్లో తేలిగ్గా అభ్యసన నైపుణ్యాలు పెంపొందించే ఈజీ స్లేట్ (ఈజీ లెర్నింగ్, ఈజీ గ్రాఫింగ్), డీప్ ల్యూర్, సేంద్రియ సాగుకు ఉపయోగపడే డబుల్ పవర్ పంప్‌సెట్ స్ప్రేయర్, అడ్వాన్స్‌డ్ యాక్సిడెంట్ ప్రివెన్షన్ అండ్ డిటెక్షన్ టెక్నాలజీ, ఎవే స్పేస్ కోవెనంట్ (స్పేస్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ), షేపింగ్ ది ఫ్యూచర్ విత్ సీ వీడ్, డీహైడ్రేటెడ్ విజిటబుల్స్, ఫ్రూట్ పౌడర్స్, హైడ్రాలిక్ లిఫ్ట్, జెన్ సైన్స్ వంటి సంస్థలు, స్టార్టప్‌ల ప్రదర్శన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, పరిశోధనల ద్వారా రాష్ట్రం, దేశ అభివృద్ధికి యువత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, జిల్లా యువజన సంక్షేమ అధికా రి డా. కొల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 12, మే 2026

# ఆధ్యాత్మిక శోభతో విలసిల్లుతోన్న నిడదవోలు

## మంత్రి కందుల దుర్గేష్ కృషితో దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణాలకు రూ. 4.95 కోట్ల నిధుల వెల్లువ





ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

నిడదవోలు నియోజకవర్గంలో దైవభక్తి, ఆధ్యాత్మిక పరిమళాలు నలుదిశలా వ్యాపించనున్నాయి. కూటమి ప్రభుత్వంలో దేవాలయాల అభివృద్ధికి దక్కుతున్న ప్రాధాన్యతకు నిదర్శనంగా రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్ అవిశ్రాంత కృషితో నిడదవోలు నియోజకవర్గంలోని పలు ప్రాచీన, ప్రసిద్ధ దేవాలయాల అభివృద్ధికి మునుపెన్నడూ లేని విధంగా ఏకంగా రూ. 4.95 కోట్ల నిధులు మంజూరయ్యాయి. నిడదవోలు చరిత్రలో ఒక సువర్ణాధ్యాయానికి నాంది పలుకుతూ ఈ ప్రాంతాన్ని గొప్ప ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దాలన్న మంత్రి కందుల దుర్గేష్ సంకల్పం ఫలించింది. వివరాల్లోకి వెళ్తే.. నిడదవోలు పట్టణంలోని గోలింగేశ్వరస్వామి ఆలయానికి ప్రత్యేక నిధుల క్రింద రూ.50 లక్షలు మంజూరు కాగా, గోదావరి పుష్కరాలు-2027 నిధుల క్రింద పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో కొలువైన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.2 కోట్లు నిధులను మంత్రి దుర్గేష్ రాబట్టారు. అదే విధంగా నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని సమేత ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయానికి రూ.1.25 కోట్లు మంజూరు చేయించారు. నిడదవోలు మండలం గోపవరం గ్రామంలోని శ్రీ గుబ్బలమ్మ అమ్మవారి దేవాలయానికి రూ.60 లక్షలు తీసుకొచ్చారు. టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీవాణి ట్రస్ట్ క్రింద నిడదవోలు మండలం విజ్జేశ్వరం గ్రామంలోని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయానికి రూ.10 లక్షలు, పెరవలి మండలంలోని నడుపల్లి గ్రామంలో కొలువైన శ్రీ దుర్గామాత అమ్మవారి ఆలయానికి రూ. 10 లక్షలు, మల్లేశ్వరం గ్రామంలోని శ్రీ వినాయక స్వామి ఆలయానికి రూ.20 లక్షలు, ఉండ్రాజవరం మండలం పాలంగి గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.20 లక్షలు మంజూరు చేయడంతో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవ చూపించారు. ఇవే గాక నిడదవోలు సమీపంలోని తిమ్మరాజుపాలెంలో కొలువైన కోటసత్తెమ్మ ఆలయాన్ని అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో అంతర్భాగం చేసి ఆలయంలో భక్తులకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా టెంపుల్ టూరిజంకు పెద్దపీట వేస్తున్నారు. మంత్రి దుర్గేష్ అధ్యాత్మికంపై చూపించిన శ్రద్ధతో అధ్యాత్మిక నగరిగా నిడదవోలు చరిత్రలో వెలుగొందనుంది.. నిడదవోలు నియోజకవర్గంలోని దేవాలయాల జీర్ణోద్ధారణ మరియు అభివృద్ధి కోసమే ఏకంగా రూ. 4.95 కోట్లు తీసుకురావడంలో మంత్రి కందుల దుర్గేష్ గారి కృషి అమోఘం, ప్రశంసనీయం. ధర్మ రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో నిడదవోలు ఆధ్యాత్మిక వైభవం ద్విగుణీకృతం కానుంది. ఈ పవిత్ర కార్యానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ నియోజకవర్గ భక్తజనకోటి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఒక వైపు అభివృద్ధి చేస్తూనే మరోవైపు ప్రజల ఆధ్యాత్మిక సౌభాగ్యానికి, గుడులు గోపురాలు దివ్య తేజస్సుతో శోభిల్లేలా మంత్రి కందుల దుర్గేష్ చేసిన కృషి అత్యంత అభినందనీయం. స్వయంగా చొరవ తీసుకుని సుమారు ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించడం ద్వారా ఆయనలోని దైవచింతన, ధర్మబద్ధమైన సంకల్పం నెరవేరుతోంది. కూటమి ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ఎంతటి పెద్దపీట వేస్తోందో చెప్పడానికి ఈ నిధుల వెల్లువ ఒక సజీవ సాక్ష్యం. రానున్న రోజుల్లో నిడదవోలు చరిత్రలో ఒక గొప్ప ఆధ్యాత్మిక నగరంగా సుస్థిర స్థానం సంపాదించుకోనుంది. అంతేగాక మంత్రి దుర్గేష్ నేతృత్వంలో నిడదవోలు నియోజకవర్గం సుభిక్షంగా, సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ప్రతి ఒక్కరూ ప్రార్థించడం విశేషం.. రాబోయే రోజుల్లో మరిన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ప్రకటించారు.

## జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

-చింతలపూడి ఎత్తిపోతల పనులు పూర్తి చేయాలి: ఆర్. లింగరాజు




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆర్ . లింగరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఏలూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు, గ్రామాలకు తాగునీరు అందించాలని కోరారు. కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, పోలవరం నిర్వాసితుల పునరావాసం మరియు పరిహారం సమస్యలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర అమలు చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులు కల్పించడం, మామిడి మరియు ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించడం, ఏలూరు డంపింగ్ యార్డ్ సమస్యపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు కె. శ్రీనివాస్, పంపన రవికుమార్ పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ సమ్మర్ క్యాంప్‌లో చిన్నారుల సందడి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం సోమవారం ఉత్సాహంగా కొనసాగింది. చిన్నారులకు పుస్తక పఠనం, కంప్యూటర్ అవగాహన, పద్యకావ్యాలు, నీతి కథలు, బ్రెయిన్ మెమొరి గేమ్స్, క్రాఫ్ట్స్ వంటి విభిన్న కార్యక్రమాలు నిర్వహించారు. వాలంటీర్లు ఎ. కళ్యాణ్ కుమార్, సిహెచ్. పద్మావతి, డి. శ్రీవల్లి చిన్నారులకు ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ లైబ్రేరియన్ ఎ. నారాయణరావు మాట్లాడుతూ, చిన్నారుల్లో సృజనాత్మకత మరియు ప్రతిభను వెలికితీయడమే సమ్మర్ క్యాంప్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఏలూరు సభ్యులు చిన్నారులకు స్నాక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది బి.రమేష్ బాబు, ఎం డి అస్లాం పాషా, బి వి ఎస్. లక్ష్మి, తల్లిదండ్రులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బడి పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మొబలైజేషన్ అధికారి




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

రావులపాలెం మండలం పరిధిలోని రావులపాలెం మోడల్ ప్రైమరీ స్కూల్‌లో సోమవారం నిర్వహించిన "బడి పిలుస్తోంది" కార్యక్రమంలో జిల్లా మొబలైజేషన్ అధికారి బి.వి. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న "తల్లికి వందనం", "సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్", మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రాష్ట్ర పరిశీలకులు వై. ఉషారాణి, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల రావులపాలెంలో ఏర్పాటు చేసిన "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్"ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఆర్పీలు, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఆర్. నాగకుమార్, బి. శ్రీనివాసరాజు, సీఆర్పీలు ఎం. నాగరాజు, ఎం. శ్రీనివాసు, రాజబాబు, ఎంఐఎస్ మూర్తి, ఉపాధ్యాయులు జే. శాంతకుమారి, అడపా శ్రీనివాసరావు, పైడిరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మనోవిజ్ఞాన రంగంలో డా. సాయిప్రియ పేటకు మహిళా ప్రతిభా పురస్కారం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి




ఆగిరిపల్లి మండలం కనసనపల్లి గ్రామానికి చెందిన మనోవిజ్ఞాన నిపుణురాలు డా. సాయిప్రియ పేటకు "మనోవిజ్ఞాన రంగంలో మహిళా ప్రతిభా పురస్కారం-2026" లభించింది. తెలంగాణ మనోవిజ్ఞాన నిపుణుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఫిలింనగర్ సాంస్కృతిక వేదికలో నిర్వహించిన దశాబ్ది ఉత్సవ పురస్కారాల కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆమెకు పురస్కారం అందజేశారు. గత తొమ్మిదేళ్లుగా మనోవిజ్ఞాన రంగంలో సేవ లందిస్తున్న డా. సాయిప్రియ యువతలో మానసిక ధైర్యం పెంపొందించడం, మహిళల భావోద్వేగ సమస్యల పరిష్కారం, కుటుంబ సలహా సేవలు, ఒత్తిడి నియంత్రణ, మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ పలువురికి మార్గదర్శకత్వం వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకు డు తమ్మారెడ్డి భరద్వాజ, డా. త్రిపురాన వెంకటరత్నం, నెరెళ్ల శారద పాల్గొన్నారు. తెలంగాణ మనోవిజ్ఞాన నిపుణుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. మోతుకూరి రామ్‌చందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా. సాయిప్రియ మాట్లాడుతూ సమాజానికి మరింత బాధ్యతతో సేవ చేయాలనే ప్రేరణ ఈ పురస్కారంతో కలిగిందన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సిద్ధం కావాలి

### రెడ్డి అప్పలనాయుడు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

జనసేన పార్టీకి జనసైనికులు, వీర మహిళలే అసలైన బలమని, వారి కృషితోనే పార్టీ బలోపేతం అవుతోందని ఏపీఎస్ఆర్టీసీ జోన్-2 చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులతో సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జనసైనికుడు, వీర మహిళ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జనసేన పార్టీ కార్యకర్తల అభిమతం మేరకే ముందుకు సాగుతుందని తెలిపారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పోరాడే తత్వం జనసేన పార్టీకి ప్రత్యేకత అని అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మొదటి నుంచే జనసైనికులకు నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజల కోసం పోరాడే ధోరణిని నేర్పారని కొనియాడారు. కార్యకర్తలు, వీర మహిళల తరపున ఎలాంటి పరిస్థితుల్లోనైనా తాను అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఏలూరులో పలు కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పార్టీకి అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు జనసేనలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఎన్డీఏ కూటమి పట్ల కట్టుబాటుతో పనిచేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నగరంలోని 50 డివిజన్లలో పోటీ చేసే స్థాయికి జనసైనికులు సిద్ధమవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు వీరంకి పండు, కార్పొరేటర్లు కోయ సత్తిబాబు, పొలిమేర దాసు తదితరులు పాల్గొన్నారు.

## జీవో-322కు వ్యతిరేకంగా సహకార సంఘాల ఉద్యోగుల నిరసన

ఆత్రేయపురంలో జీవో ప్రతుల దహనం



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్-322కు వ్యతిరేకంగా ఆత్రేయపురం బ్రాంచ్ పరిధిలోని సహకార సంఘాల ఉద్యోగులు సోమవారం ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ నిర్ణయం ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే విధంగా ఉందని ఆరోపిస్తూ జీవో ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ, జీవో-322 అమలుతో సహకార సంఘాల ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవోను ఉపసంహరించుకోవాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో పలువురు సహకార సంఘాల ఉద్యోగులు, నాయకులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అక్రమ పీడీఎస్ బియ్యం దందాపై టీడీపీ నేత ఫిర్యాదు

- కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులే కీలకపాత్ర అంటూ సంచలన ఆరోపణలు
- విచారణకు ఎస్పీ ఆదేశాలు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు జిల్లా చింతలపూడి, లింగపాలెం మండలాల్లో భారీ స్థాయిలో అక్రమ పీడీఎస్ బియ్యం రవాణా జరుగుతోందని ఆరోపిస్తూ టీడీపీ నాయకుడు గంటా సాయికృష్ణ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్‌కు వినతిపత్రం అందజేశారు. ఫిర్యాదులో వంగర సాయి దత్తు ఆధ్వర్యంలో రేషన్ బియ్యం మాఫియా కొనసాగుతోందని, దీనికి కొందరు రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు అండగా ఉన్నారని ఆరోపించారు. టీడీపీ లింగపాలెం మండల అధ్యక్షుడు గరిమెళ్ళ చలపతి సహా మరికొందరిపై ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకు తనకు బెదిరింపులు వస్తున్నాయని, ఇటీవల తన ఇంటి వద్ద రెక్కీ కూడా నిర్వహించారని సాయికృష్ణ ఆరోపించారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తనకు రక్షణ కల్పించాలని ఎస్పీని కోరారు. ఫిర్యాదుపై స్పందించిన జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ఈ అంశంపై ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించినట్లు సమాచారం

# రైతులకు అందుబాటులో పి.ఎమ్.డి.ఎస్ కిట్లు

### ఏడి సిహెచ్ కాశీ విశ్వనాథ చౌదరి



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు మండలం ఆలమూరు క్లస్టర్ పరిధిలో సుమారు 18 గ్రామాలకు చెందిన రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రానున్న ఖరీఫ్ సాగుకు నవధాన్యాలు కిట్లు తయారీ చేపట్టారు. చొప్పెల్ల ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంలో రైతులకు నవధాన్యాలు కిట్లులను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుసారం ఆలమూరు ఏ డి ఏ సిహెచ్ కాశీ విశ్వనాథ చౌదరి ఆదేశాలతో సుమారు రెండు లక్షల రూపాయల డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థిక నిధులతో 200 కిట్లను సోమవారం తయారు చేయడం జరిగిందని వాటిని రైతులకు ఆర్.ఎస్.కె లో అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ఏడిఏ కాశీ విశ్వనాథ చౌదరి, పిఎండిఎస్ (నవధాన్యాలు) విత్తనాలు వేయడం వలన భూమికి అన్ని రకాల ముఖ్య స్థూల పోషకాలాన్ని సమపాళ్లలో అందుతాయని తర్వాత వేసుకునే పంటకు ఎరువులు పురుగు మందులు వాడకం తగ్గుతుందని అలాగే కలుపు నివారణ పశుగ్రాసంగా ఉపయోగపడుతుందని అందరూ కూడా ఈ పిఎండిఎస్ విత్తనాలు వేసుకోవాలని ముఖ్యంగా చిన్న, సన్న కారు రైతులు, కౌలు రైతులు తప్పనిసరిగా తమ పొలాలలో నవధాన్యాలు విత్తనాలు వేసుకోవాలని ప్రతి రైతు కూడా నవధాన్యాలు కిట్లు వేసుకునే విధంగా ఆర్ఎస్కే సూక్ష్మ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది దగ్గర అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మీనా, ఏపీఎం సత్తిబాబు, ఎఫ్ ఎం టి కర్రి సూరి ప్రకాష్ మేరేటి శ్రీనివాస్, ఐసిఆర్పి లు టీ నాగమహేశ్వరరావు, దుర్గా ప్రకాష్, నాగబాబు, విఏఏ సరోజ, గ్రామ సచివాలయం సిబ్బంది ఐసిఆర్పిలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ టెక్నాలజీ డే వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి సమీపంలోని డాక్టర్ ఆర్‌వీఆర్ ఎన్ఆర్ఐ యూనివర్సిటీలో నేషనల్ టెక్నాలజీ డే-2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఆలోచనాత్మక నమూనాలు, సాంకేతిక సవాళ్లపై ప్రత్యేక పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కార్యక్రమంలో యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ రావి వెంకట్రావు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ కెఆర్ఎస్ సాంబశివరావు, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ జి సాంబశివరావు, డాక్టర్ సి నాగభాస్కర్, రిజిస్ట్రార్ రాఘవరావు, సీఈవో తేజ సాయి, కన్వీనర్ డాక్టర్ ఆదిలక్ష్మి పాల్గొన్నారు. వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రాజుపేటలో ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

మండల పరిధిలోని రాజుపేట కాలనీ గ్రామంలో సాంప్రదాయ బద్దంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్నీ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా గ్రామస్తులు తమ ఇళ్లను శుభ్రం చేసుకొని, పవిత్ర స్నానాలను చేసి, నూతన వస్త్రాలను ధరించి, ఆంజనేయ స్వామి వారి విగ్రహాన్ని ఊరేగింపు చేసి, వేదమంత్రోచ్చరణలతో భక్తుల హర్షధ్వానాల మధ్య విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన అత్యంత పవిత్రమైనదిగా మరియు శుభప్రదంగా పరిగణించబడుతుంది, సనాతన ధర్మంలో హనుమంతుడిని శక్తి, భక్తి, ధైర్యసాహసాలకు ప్రతిరూపంగా భక్తులు భావిస్తారు. ముఖ్యంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వల్ల ఇంట్లో లేదా ప్రదేశంలో నరదృష్టి, (నెగటివ్ ఎనర్జీ) మరియు చెడు ప్రభావాలను తొలగిస్తుందనీ, భయాల నుంచి విముక్తి, భూత ప్రేత పిశాచాల భయం, అజ్ఞాత భయాలు, ఆత్మవిశ్వాసం లోపించడం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుందనీ, స్వామివారి దర్శనం మనసుకు ప్రశాంతతను, ఆత్మస్థైర్యాన్ని ఇస్తుందనీ, జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, కుజ (అంగారక) దోషాలు, శని దోషాలు, పితృ దోషాల ప్రభావాన్ని తగ్గించడానికి హనుమాన్ విగ్రహ ప్రతిష్ట సహాయపడుతుందనీ భక్తులు విశ్వసిస్తారు.

ఆంజనేయ స్వామి రక్షణకు ప్రతీ క ముఖ్యంగా పంచముఖి హనుమాన్ విగ్ర హం (5 ముఖాల హనుమంతుడు) ఇంట్లో లేదా ఆలయంలో ఉంచడం వల్ల, అది దిక్కుల నుంచి వచ్చే ప్రతికూలతలను అడ్డుకుని, రక్షణ, విజయం, సుఖశాంతులను ప్రసాదిస్తుందని నమ్ముతారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
మంగళవారం 12, మే 2026

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీలను గడువులోపు పరిష్కరించాలి

- మండల, రాష్ట్రస్థాయిలో పీజీఆర్ఎస్ అర్జీలు ఆడిట్
- రీ ఓపెన్ అయ్యే అంశాల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- పీజిఆర్ఎస్‌కు అర్జీలు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను తప్పనిసరిగా గడువులోపు నాణ్యతతో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, డ్వామా పీడీ ఎస్ మధుసూదన్, డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాసు, డీఎల్డీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం -అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలోను, రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా ఆడిట్ నిర్వహిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఒకే అంశంపై మళ్లీ మళ్లీ దరఖాస్తుల నమోదయ్యే అంశాల పట్ల సంబంధాలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తమ సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోవడానికి గల కారణాలను అర్జీదారులతో నేరుగా మాట్లాడి వివరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. అర్జీలు పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

**రెవెన్యూ క్లినిక్‌కు - అర్జీలు**

రెవిన్యూశాఖలో సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతివారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలుపైన జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. డీఆర్వో డా.టి.తిప్పే నాయక్.. కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లి బాబు, ఎన్.శ్రీధర్, కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం - అర్జీలు అందాయని జేసీ అపుర్వ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహాశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను సకాలంలో పూర్తిగా పరిష్కరించాలని జేసీ ఆదేశించారు. కార్యక్రమాలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహాశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణ ప్రాణ రక్షణకు మార్గం

### తునిలో పోలీసుల మెరుపు తనిఖీలు

ప్రజాభూమి ప్రతినిధి - తుని



ద్విచక్ర వాహనదారులు ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనల పట్ల అప్రమత్తంగా ఉండాలని తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు సూచించారు. సోమవారం పట్టణంలోని పెద్ద రైల్వే గేట్ సమీపంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న పలువురు వాహనదారులను నిలిపివేసి, వారికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడంతో పాటు చట్టప్రకారం జరిమానాలు విధించారు. ప్రాణ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా హెల్మెట్ ధరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీఐ హెచ్చరించారు.

## ప్రభుత్వ వైద్యానికి పట్టం: తుని ఏరియా ఆసుపత్రిలో రికార్డు స్థాయి ప్రసవాలు




ప్రజాభూమి ప్రతినిధి - తుని

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకూ బలపడు తోంది. దీనికి నిదర్శనంగా తుని ఏరియా ఆసుపత్రి ప్రసవాల సంఖ్యలో సరికొత్త మైలురాయిని అధిగమించింది. గత రెండు సంవత్సరాల కాలంలో ఈ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో ప్రసవాలు జరిగినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. కార్పొరేట్ వైద్యానికి దీటుగా ఇక్కడ అందుతున్న సదుపాయాలు, వైద్యుల అంకితభావం కారణంగానే గర్భిణులు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారు. ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ తెలిపిన వివరాల ప్రకారం, 2024 నుంచి 2026 మధ్య కాలంలో ఆసుపత్రిలో మొత్తం 4,450 ప్రసవాలు జరిగాయి. వీటిలో అత్యంత గమనార్హమైన విషయం ఏమిటంటే, సుమారు 2,484 ప్రసవాలు సాధారణ పద్ధతిలోనే జరిగాయి. ప్రైవేట్ ఆసుపత్రులలో ఆపరేషన్ల సంఖ్య విపరీతంగా పెరుగుతున్న నేటి కాలంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంత పెద్ద మొత్తంలో సాధారణ ప్రసవాలు జరగడం వైద్య వర్గాల్లో చర్చనీయాంశమైంది. మెరుగైన వైద్య సేవలు, గర్భిణుల ఆరోగ్యం పట్ల తీసుకుంటున్న ప్రత్యేక జాగ్రత్తలే ఈ విజయానికి ప్రధాన కారణమని డాక్టర్ అన్నపూర్ణ వివరించారు. మాతా శిశు సంరక్షణకు తమ ఆసుపత్రిలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, గర్భిణులకు అవసరమైన పౌష్టికాహారం మరియు వైద్య సహాయాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఉన్న అధునాతన మౌలిక సదుపాయాలు మరియు అనుభవజ్ఞులైన సిబ్బంది అందుబాటులో ఉండటం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో భరోసా కలుగుతోందని, రానున్న రోజుల్లో మరిన్ని మెరుగైన సేవలను అందిస్తామని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 49 ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాభూమి - కాకినాడ



కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, మొత్తం 49 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు - 11, కుటుంబ కలహాలు - 19 మరియు ఇతర విభా గాలకు చెందినవి-19గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులను ఆదేశిస్తూ, "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి, తగిన పరిష్కారం చూపాలని, వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను విన్న ఎస్పీ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరిం చడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి నిబద్ధతతో పని చేస్తున్నారని తెలిపారు.

## రేలా ఉత్సవాలను విజయవంతం చెయ్యండి

ప్రజాభూమి ప్రతినిధి - ఎటపాక



రంపచోడవరంలో ఈ నెల 24 25 26వ తేదీల్లో జరిగే రేలా ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కాక అర్జున్ దొర పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఎటపాకలో ఎంఈఓ-2 సరియం రాజులు రేలా ఉత్సవ పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కాక అర్జున్ దొర మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని లక్ష్యంతో ఈ రేలా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక కాలంలో గిరిజన తెగల అస్తిత్వాన్ని కాపాడుకోవాలంటే సంస్కృతి సంప్రదాయాలు ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. గిరిజన సమాజాల సంప్రదాయ సాంస్కృతిక వేడుకలే ఈ రేలా ఉత్సవాలని అన్నారు . గిరిజన సంస్కృతి పరిరక్షణ, జానపద కళల ప్రోత్సాహం, సామాజిక ఐక్యత పెంపు, యువతలో సంప్రదాయాలపై అవగాహన కల్పించడం రేలా ఉత్సవాల ముఖ్య ఉద్దేశమనీ అన్నారు. కావున యువత పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవాలకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పూణెం వెంకటరావు, బుద్ధుల భద్రయ్య, సవలం రాము, సీసం అర్జున్, భీష్మ పాల్గొన్నారు.

## అన్నదానంలో నాణ్యత పాటించాలి : ఈఓ చక్రధరరావు



ప్రజా భూమి - ప్రత్తిపాడు (అన్నవరం)

రత్నగిరి సత్యదేవుని క్షేత్రానికి వచ్చే భక్తులకు నిత్య అన్నదాన పథకంలో నాణ్యమైన, రుచి కరమైన ఆహారాన్ని అందించాలని దేవస్థానం ఈఓ ఎన్.ఎస్. చక్రధరరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన అన్నదాన సత్రాన్ని సందర్శించి ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరీక్షించారు. ఈ సందర్భంగా వంటశాలను పరిశీలించిన ఈఓ, అక్కడ సిద్ధం చేసిన కూరలను రుచి చూశారు. వంటల తయారీలో మరింత మెరుగైన జాగ్రత్తలు తీసుకోవాలని వంట స్వాములకు సూచించారు. అనంతరం భోజనం చేస్తున్న భక్తులతో ముచ్చటించి భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. సత్యదేవుని గోధుమ నూక ప్రసాదాన్ని ప్రతి భక్తుడికి వడ్డించాలని, భక్తులు సంతృప్తి చెందేలా సేవలు అందించాలని పేర్కొన్నారు. అన్నదాన ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉండాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3:30 గంటల వరకు అన్నదానం నిర్విఘ్నంగా కొనసాగేలా పర్యవేక్షించాలన్నారు. ఈ పర్యవేక్షణలో ఈఓ వెంట సూపరింటెండెంట్ పరుచూరి కృష్ణప్రసాద్, ఎంఎల్ గణపతి ఉన్నారు.

## సేవా కార్యక్రమాలతో యనమల జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - తుని



తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు 74 వసంతాలు పూర్తి చేసుకుని 75వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని తుని మండలం తేటగుంటలో జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. తేటగుంట క్యాంప్ కార్యాలయం వేదికగా జరిగిన ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ గజ్జి అప్పలరాజు, పంచాయతీ టీడీపీ నేతలు గజ్జి రాంబాబు, పప్పు నవీన్ ఆధ్వర్యంలో దైవారాధన, వస్త్ర దానం మరియు అన్నదానం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత స్థానిక శివాలయం వద్ద కూటమి శ్రేణులు విశేష పూజలు నిర్వహించి, అనంతరం కార్యకర్తల ఆనందోత్సవాల మధ్య బర్త్ డే కేక్ కట్ చేసి యనమలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, యనమల లక్ష్మణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి మహిళల కు చీరలు పంపిణీ చేసి, ఆ తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో కలగా శ్రీను, లాయర్ కృష్ణ, పప్పు నాగేశ్వర రావు, కోన కన్నారావు, కొల్లి సత్యనారాయణ, చామంతి సత్తిబాబు, గెట్టా శివ, పప్పు వీరబాబు, కొల్లు వెంకటేష్, కఠారి శివ, పోలమరశెట్టి చంటిబాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామం లో ఎటు చూసినా పండుగ వాతావరణం నెలకొనడంతో యనమల జన్మదిన వేడుకలు కొత్త జోష్ నింపాయి..

## బస్టాండ్ అపరిశుభ్రతపై కలెక్టర్ ఆగ్రహం



ప్రజాభూమి - ప్రత్తిపాడు

నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అదనపు కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన, సమీ పంలోని ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్‌ను సందర్శించారు. బస్టాండ్ ఆవరణ అంతా చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఉండటం, మరుగుదొడ్ల నిర్వహణ లోపించి దుర్వాసన వెదజల్లుతుండటంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రయాణికులకు కనీస తాగునీటి సౌకర్యం లేకపోవడం, ఆర్టీసీ సమాచార కేంద్రంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడాన్ని గమనించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే బస్టాండ్ ఆవరణను శుభ్రం చేయడంతో పాటు, మరుగుదొడ్లు, తాగునీటి వసతిని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని ఎంపీడీఓ ఎం.వి.ఆర్.కుమార్ బాబును ఆదేశించారు. పనులు పూర్తయిన తర్వాత తనకు సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## మన్యంలో మళ్ళీ పులి కలకలం!

- అధికారుల మౌనం.. గిరిజనుల ప్రాణం సంకటం
- దుర్గానగర్‌లో ఆవుపై దాడి చేసిన మృగరాజు
- సమాచారం గోప్యంగా ఉంచుతున్న ఫారెస్ట్ అధికారులు
- జీడి తోటల్లోకి వెళ్లాలంటేనే వణికిపోతున్న జనం

ప్రజాభూమి - రాజవొమ్మంగి

గత కొంతకాలంగా ప్రశాంతంగా ఉన్న మన్యం ప్రాంతం ఒక్కసారిగా మళ్ళీ భయం గుప్పెట్లోకి వెళ్లిపోయింది. కొన్ని రోజుల క్రితం పలు ఆవు దూడలను హతమార్చిన పులి, తాజాగా రాజవొమ్మంగి మండలంలో పంజా విసరడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఒకవైపు మృగరాజు సంచారంపై ప్రజలు ఆందోళన చెందుతుంటే, మరోవైపు అటవీ శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**మృగరాజు మాటు.. అధికారుల దాగుడుమూతలు**

గత నెల 26వ తేదీన గంగవరం మండలం రామన్నపాలెం అటవీ ప్రాంతంలో పులి సంచ రిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు స్వయం గా ధృవీకరించారు. దాన్ని పట్టుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని మీడియా సాక్షిగా ప్రకటించారు. అయితే, నాటి నుండి నేటి వరకు పులి ఎక్కడుంది? ఏ ప్రాంతంలో తిరుగుతోంది? అనే విషయాలను అధికారులు అత్యంత గోప్యంగా ఉంచుతున్నారు. పులి అడవిలోనే ఉంటుందని, ఎవరికీ హాని చేయదని చెబుతూ కాలక్షేపం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



దుర్గానగర్‌లో ఆవుపై దాడి

అధికారుల అంచనాలు తలకిందులు చేస్తూ, సోమవారం రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ పరిధిలోని దుర్గానగర్ సమీపంలో పులి ఒక ఆవుపై దాడి చేసింది. ఆవు తీవ్రంగా గాయపడటంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. పులి జనావాసాలకు సమీపంలోనే తిరుగుతోందని ఈ ఘటనతో స్పష్టమవుతోంది. గతంలో పులి కదలికలపై ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసే అధికారులు, ఇప్పుడు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

**జీడి పిక్కల సేకరణపై పులి పంజా**

ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలో జీడి మామిడి సీజన్ నడుస్తోంది. ముసలి, ముతక, చిన్న పిల్లలతో సహా గిరిజన కుటుంబాలన్నీ తెల్లవారుజామునే తోటల్లోకి వెళ్లి జీడి పిక్కలను సేకరిస్తుంటారు. పులి ఎక్కడుందో తెలియకపోవడంతో, పొదల్లో మాటు వేసి ఎప్పుడు తమపై దాడి చేస్తుందోనని వారు వణికిపోతున్నారు. "మాకు సరైన సమాచారం ఇస్తే ఆ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త పడతాం.. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోతే బాధ్యత ఎవరిది?" అని గిరిజనులు నిలదీస్తున్నారు. తక్షణమే అటవీ శాఖ అధికారులు స్పందించి పులి కదలికలపై స్పష్టమైన ప్రకటన చేయాలని, జనావాసాల్లోకి రాకుండా కట్టడి చేయాలని మన్యం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఏపీఈసెట్ రాష్ట్ర ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఎన్. అనూషను ఘనంగా సత్కరించిన కలెక్టర్



ప్రజాభూమి - కాకినాడ

కాకినాడ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల వసతి గృహం నెంబర్ -04 లో ఉంటూ కాకినాడ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో డీ. ఫార్మసీ చదువుతూ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరంలో ప్రవేశించేందుకు ఏప్రిల్ 23న రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఏపీ ఈసెట్ ఎంట్రన్స్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాం కులు సాధించిన విద్యార్థులను సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో కలిసి ఘనంగా సత్కరించి, ప్రత్యేక అభినందనలు తెలి యజేశారు. ఏపీ ఈసెట్ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన ఎన్. అనూషను, 17వ ర్యాంకు సాధించిన పి.రాజ్యలక్ష్మి, 160వ ర్యాంకు సాధించిన వి.నీలవేణిలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దు శాలువాతో ప్రత్యేకంగా సత్కరించారు. భవిష్యత్తు చదువులలోనూ మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ విద్యార్థినిలకు సూచించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ ఎం.శోభారాణి, ఎస్డబ్ల్యుఓ వై. వాణి, హెచ్డబ్ల్యుఓ జీ. ఉషారాణి, కార్యాలయ సిబ్బంది పిటి.దొర తదితరులు పాల్గొన్నారు.

## వెలిచేరులో 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' కిట్ స్టాక్ పాయింట్ పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

ఆత్రేయపురం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెలిచేరులో ఏర్పాటు చేసిన 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' కిట్ స్టాక్ పాయింట్‌ను రాష్ట్ర స్థాయి అధికారి వై. ఉషారాణి సోమవారం పరిశీలించారు. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేయనున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫారాలు, బ్యాగులు, షూస్ తదితర సామగ్రి నిల్వ విధానాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించాల్సిన సామగ్రిని అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని, పంపిణీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి బి.వి. సుబ్రహ్మణ్యం కూడా స్టాక్ నిర్వహణపై అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు పి.వి. ప్రసాద రావు, ఏ. సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమశేఖరం, ఎం.ఐ.ఎస్. రాంబాబు, సి.ఆర్.పీలు, పార్ట్‌టైం ఇన్స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కి వినతిపత్రం: ఎంపీ అంబిక



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ని కలిసి జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారంపై అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ వినతిపత్రం సమర్పించారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని ఎంపీ కోరాను. అలాగే జిల్లా పోలీస్ ఉద్యోగుల పిల్లల విద్యాభివృద్ధి కోసం రక్షక్ పాఠశాలకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశాను. బుక్కరాయసముద్రం మండలం చేదుల్ల గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు, ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటానన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష్యం జిల్లా ఎస్పీ



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష్యం అని జిల్లా ఎస్పీ జగదీష్ జిల్లా పోలీస్ కార్యక్రమంలో 126 పిటిషన్ల స్వీకరణ అర్జీదారులకు, ప్రజల సమస్యలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ పి. జగదీష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన స్వయంగా అర్జీలను స్వీకరించారు. జిల్లా ఎస్పీ ?తక్షణ ఆదేశాలు జారీ, జరిగిన కార్యక్రమంలో మొత్తం 150 పిటిషన్లు నమోదయ్యాయి. ప్రతి పిటిషనర్ సమస్యను ఓపికగా విన్న ఎస్పీ, వాటిని తక్షణమే పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. అర్జీదారులకు భోజన సదుపాయం దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారులు, వారి కుటుంబ సభ్యుల సౌకర్యార్థం ఇస్కాన్ సంస్థ సహకారంతో జిల్లా పోలీస్ యంత్రాంగం ఉచిత భోజన ఏర్పాట్లు చేసింది. మానవీయ కోణంలో పోలీసు అధికారులే స్వయంగా అర్జీదారులకు భోజనం వడ్డించారు. పోలీసుల ఆతిథ్యం, సమస్యల పట్ల వారి సానుకూల స్పందనపై ప్రజలు కృతజ్ఞతలు చాటుకున్నారు.? ఈ కార్యక్రమంలో అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో మునిసిపల్ అధికారులు డి ఈ నరసింహ, జూనియర్ అసిస్టెంట్ సందీప్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలో నగరపాలక సంస్థలో ఏసీబీ అధికారులు సోమవారం వల పన్నీ మున్సిపల్ అధికారులను పట్టుకున్నారు. అనంతపురం నగరపాలక సంస్థ ప్రాంతంలో ఎగ్జిబిషన్ శానిటేషన్ పర్మిషన్ కోసం రఘు ప్రసాద్ అనే వ్యక్తి నుంచి 25 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా నగరపాలక సంస్థ డి ఈ బి ఎల్ నరసింహ, జూనియర్ అసిస్టెంట్ సందీపు లను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా వల పన్ని పట్టుకు న్నారు. ఏసీబీ డిఎస్పి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడులలో అధికారులు సర్కిల్ ఇన్స్పెక్టర్ హమీద్ ఖాన్, రామకృష్ణ పాల్గొన్నారు. నిందితులను డి ఈ నరసింహ, జూనియర్ అసిస్టెంట్ సందీప్ నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.




## ఇన్నర్ వీల్ క్లబ్ చే విశ్రాంతి బల్లలు ఏర్పాటు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రోటరీ క్లబ్ లో అంతర్ భాగమైన మహిళా విభాగం తమ వంతు సహాయంగా మహాత్మా గాంధీ క్రీడా మైదానంలో సోమవారం విశ్రాంతి బల్లలు ఏర్పాటు చేశారు. పాదాచారులు సేదతీరేందుకు ఐదు సిమెంట్ కుర్చీ బల్లలు ఏర్పాటు చేయించారు. ఈ బల్లలను మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ బల్లలు వల్ల ప్రజలు విశ్రాంతి తీసుకోవడానికి ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. అదేవిధంగా క్రీడా మైదానానికి వచ్చే ప్రజలు, క్రీడాకారుల కోసం శాశ్వత తాగునీటి ఏర్పాటు చేయాలని కమిషనర్ రోటరీ క్లబ్ ప్రతినిధులకు సూచించారు. కాగా దాతలు చార్టర్డ్ ఇంజనీర్ రంగారావు, ఆదర్శ నర్సింగ్ హోమ్ డాక్టర్ ఆదినారాయణ, డాక్టర్ రత్నకుమారి, పాఠశాల యాజమాన్యం విద్యాజగదీష్, డాక్టర్ సుశీలమ్మ, ఓబులకొండయ్య, విశ్రాంతి ప్రధాన ఉపాధ్యాయురాలు తులజా బాయి, విద్యుత్ విశ్రాంతి ఉద్యోగి ఆదినారాయణ తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యకమానికి మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ కళ్యాణ్, కార్యదర్శి స్వాతివిజయ్, రోటరీ అధ్యక్షులు కళ్యాణ్ , కార్యదర్శి శ్రీధర్ గౌడ్, శ్రీ సత్యసాయి జోన్ సహాయ గవర్నర్ సుమంత్ తదితర రోటరీ సభ్యులు పాల్గొన్నారు.



# ఆహార కల్తీని అడ్డుకోవడం సాధ్యమేనా...?

- 63 మండలాలకు ముగ్గురే అధికారులు..
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- పుట్టగొడుగుల్లా పెరుగుతున్న ఆహార తయారీ కేంద్రాలు
- పర్యవేక్షణలో తీవ్ర లోపాలు
- నాణ్యతపై సందేహాలు..
- కల్తీ ఆహారంతో పెరుగుతున్న అనారోగ్య సమస్యలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉదయం నిద్రలేవగానే తాగే పాలు, టీ, కాఫీ నుంచి మొదలుకుని మధ్యాహ్నం భోజనం, రాత్రి బిర్యానీ వరకు ప్రతి ఆహార పదార్థం అనుమానాస్పదంగా మారుతోంది. బయట విక్రయించే తినుబండారాలు, హోటళ్లలో వడ్డించే ఆహారం, బేకరీ పదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్స్... ఇలా ప్రతి దాంట్లోనూ కల్తీ భయం ప్రజలను వెంటాడుతోంది. లాభాల కోసం కొందరు వ్యాపారులు నాణ్యతను పక్కనపెట్టి విషపూరిత పదార్థాలను ఉపయోగిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, సరఫరా, విక్రయాలపై నిఘా పెట్టాల్సిన ఆహార కల్తీ నిరోధక శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఉమ్మడి జిల్లాలోని 63 మండలాలకు కేవలం ముగ్గురు అధికారులే ఉండటం ఆహార భద్రతపై పెద్ద ప్రశ్నార్థకంగా మారింది.

**పర్యవేక్షణ ఎక్కడ..!**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఆహార భద్రత శాఖ ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలి. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిబంధనల ప్రకారం ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయాలపై తనిఖీలు నిర్వహించాలి. అయితే వాస్తవ పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఉమ్మడి జిల్లాలో వేల సంఖ్యలో హోటళ్లు, బేకరీలు, స్వీట్స్ తయారీ కేంద్రాలు, పాల ఉత్పత్తుల సంస్థలు, కూల్‌డ్రింక్ విక్రయ కేంద్రాలు, వీధి ఆహార వ్యాపారులు పనిచేస్తున్నారు. అయితే వీటన్నింటిపై నిఘా పెట్టేందుకు సరిపడే సిబ్బంది లేకపోవడం వల్ల కల్తీ ఆహారం యథేచ్ఛగా మార్కెట్‌లోకి వస్తోంది. నిబంధనల ప్రకారం ఎంతమంది ఉండాలి..

జిల్లా ఆహార కల్తీ నిరోధక శాఖలో

సాధారణంగా ఇద్దరు అటెండర్లు, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, ఒక ఆఫీస్ సూపరింటెండెంట్, నలుగురు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు (ఎఫ్ఎస్‌వోలు), ఇద్దరు గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు (జీఎఫ్ఐలు), ఒక అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ (ఏఎఫ్‌సీ) పనిచేయాల్సి ఉంటుంది. ఉమ్మడి జిల్లాలోని రెండు కార్యాలయాలకు కలిపి కనీసం ఎనిమిది మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, నలుగురు గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు అవసరం. ప్రస్తుతం ఒక అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్, ఇద్దరు ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రమే పని చేస్తున్నారు. దీంతో మొత్తం బాధ్యత ముగ్గురు అధికారులపైనే పడింది.

**కల్తీని ఎలా అడ్డుకుంటారు..**

ఆహార భద్రత శాఖ బాధ్యతలు కేవలం తనిఖీలకే పరిమితం కావు. ఆహార నమూనాలు సేకరించి ప్రయోగశాలలకు పంపాలి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను విచారించాలి, నాణ్యత లేని పదార్థాలపై కేసులు నమోదు చేయాలి, వ్యాపారులకు లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు జారీ చేయాలి.

**శుభ్రత, నాణ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.**

విషపూరిత పదార్థాల వినియోగాన్ని అరికట్టాలి, పండుగల సమయంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి. అయితే క్షేత్రస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో ఇవన్నీ కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రజల ఆరోగ్యంపై ప్రభావం

కల్తీ ఆహారం కారణంగా కడుపు సంబంధిత వ్యాధులు, ఫుడ్ పాయిజనింగ్, చర్మ సమస్యలు, జీర్ణకోశ సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. తక్కువ నాణ్యత గల నూనెలు, కల్తీ పాలు, నకిలీ మసాలాలు, రసాయనాలతో తయారుచేసే రంగురంగుల తినుబండారాలు ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నాయి.

**పండుగల సమయంలో మరింత ప్రమాదం**

దీపావళి, రంజాన్, సంక్రాంతి, వినాయక చవితి వంటి పండుగల సమయంలో స్వీట్లు, బేకరీ పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్స్ భారీగా విక్రయమవుతాయి. ఈ సమయంలో నాణ్యతలేని పదార్థాలతో తయారీ పెరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే తగినంత మంది అధికారులు లేకపోవడంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం కష్టమవుతోంది.

**"ఉన్నతాధికారులకు నివేదించాం" -- దేవరాజు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్**

"ప్రస్తుతం కార్యాలయంలో ముగ్గురు అధికారులు మాత్రమే పని చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని 63 మండలాల్లో వేల సంఖ్యలో ఆహార పదార్థాల తయారీ, సరఫరా సంస్థలు ఉన్నాయి. వాటికి రిజిస్ట్రేషన్లు, లైసెన్సులు ఇవ్వాలి. ఆకస్మిక తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలి. సిబ్బంది కొరతపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం" అని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ దేవరాజు తెలిపారు. ఆహార భద్రతను కాపాడాలంటే ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి, ప్రతి మండలానికి ప్రత్యేక ఫుడ్ సేఫ్టీ అధికారిని నియమించాలి, తరచూ తనిఖీలు నిర్వహించాలి,

**కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి,**

ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం కంటే పెద్ద సంపద మరొకటి లేదు. కల్తీ ఆహారం నియంత్రణలో అధికార యంత్రాంగం బలహీనంగా మారితే ప్రజల ప్రాణాలే ప్రమాదంలో పడతాయి. "63 మండలాలకు ముగ్గురే అధికారులు" అనే వాస్తవం ఆహార భద్రత పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో చెబుతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి శాఖను బలోపేతం చేయకపోతే భవిష్యత్తులో పరిస్థితులు మరింత విషమించే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంలో అలసత్వం ఉండరాదు

**-ఎట్టి పరిస్థితుల్లోనూ పాజిటివ్ పబ్లిక్ పర్ఫెక్షన్ లో మరింత పురోగతి తీసుకురావాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 494 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వస్తున్న అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. సకాలంలో గడువులోపు అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతిరోజు అర్జీలను మానిటర్ చేయాలని, అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, పెండింగ్ ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. జిల్లాలోని ఆయా శాఖల పరిధిలో పాజిటివ్ పబ్లిక్ పర్ఫెక్షన్ కు సంబంధించి పనితీరు మరింత మెరుగు పడాలన్నారు. గత మార్చి, ఏప్రిల్ కు సంబంధించి జిల్లా ఫైర్ అధికారి, ఐసిడిఎస్, సివిల్ సప్లయిస్, పెన్షన్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మైనార్టీ, కాలేజ్ ఎడ్యుకేషన్, హౌసింగ్, డిఎస్ఓ, జిఎస్డబ్ల్యుఎస్, డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఓ, తదితర శాఖల పరిధిలో పాజిటివ్ పబ్లిక్ పర్ఫెక్షన్ లో పాజిటివ్ శాతం పడిపోయిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ పాజిటివ్ పబ్లిక్ పర్ఫెక్షన్ లో తక్కువ ఉండడానికి వీలు లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్జీదారుడికి ఎందుకు పరిష్కారం చేయలేకపోతున్నారో ఫోన్ చేసి తెలపాలన్నారు. నెగిటివ్ శాతాన్ని తగ్గించి పాజిటివ్ శాతం మరింత మెరుగుపడేలా చూడాలని, పాజిటివ్ శాతం 80 – 90 శాతానికి తక్కువ కాకుండా చూడాలన్నారు. ఆయా శాఖల్లో ఎక్కడెక్కడ నెగిటివ్ సమాచారం వస్తుందో అక్కడ వారంలో హెచ్ఓడిల స్థాయిలో అధికారులు ఒకసారి తనిఖీలు చేయాలన్నారు. ఏ అంశంలో నెగిటివిటీ వస్తుందో పరిశీలించాలని, పాజిటివ్ శాతంలో వెనుకబడిన అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని మరింత పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, హౌసింగ్ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, డిసిఓ అరుణకుమారి, డిపిఓ నాగరాజునాయుడు, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, మెప్మా పిడి విశ్వజ్యోతి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఉన్నత న్యాయస్థాన ఆదేశాలు అమలు చేయాలి

**-పట్టాలు ఇవ్వాలని వినతి**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు విషయంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని లబ్దిదారులు కోరారు. ఈ మేరకు సోమవారం లబ్దిదారులు రెవెన్యూ కార్యాలయంవి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హిందూపురం పట్టణ సమీపంలోని కొట్నూరు పొలంలో గతంలో గుడిసెలు వేసుకున్న 447 మంది నిరుపేదలు హైకోర్టు ఆశ్రయించడం జరిగింది తెలిపారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని అప్పట్లో అధికారులను కోరగా మూడు నెలల్లో పట్టాలిస్తామని చెప్పారన్నారు. అయితే ఆరు నెలలు కావస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయం అధికారికి వినతిపత్రం సమర్పించారు. వెంటనే గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, రహదారులు, మురికి కాలువలు నిర్మించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, ఉపాధ్యక్షురాలు జ్యోతి, జ్యోతమ్మ, రాయుడు, సరస్వతి, సునీత, అంజలి, రత్నమ్మ, గంగమ్మ , మూర్తి, నరసింహ, చంద్రమ్మ, లక్ష్మీదేవి, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

**-ప్రజల నుండి వినతుల స్వీకరణ**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించ డమే ప్రజా దర్బార్ లక్ష్యమని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, బాలాజీ పేర్కొన్నారు. సోమవారం హిందూపురం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలను వివరంగా తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను సంబందిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తామని తెలిపారు. అలాగే ప్రజల నుండి వచ్చిన అర్జీలను సివిఎపియూ ద్వారా తక్షణమే ఆన్ లైన్ చేయించి వారికి రసీదు అందించారు. సమస్య చెప్పిన వెంటనే సంబంధిత అధికారులతో వారి ముందే మాట్లాడి పరిష్కారించారు. అందుకు గాను ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రాము, పార్టీ నాయకులు, స్వర్ణాంధ్రా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం

## విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం-వృత్తి నైపుణ్యాలలో శిక్షణ అవసరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం మార్గదర్శి విద్యానికేతన్ నిర్వాహకులు మాళప్ప, సాయికళ కృషి చేస్తుండటం అభినందనీయమని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ పేర్కొన్నారు. సోమవారం వీరయ్య, బాలాజీలు ఉచిత వేసవిబడిని సందర్శించి మాతృ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సెలవులలో సమయం వృథా చేయకుండా, వ్యసనాలకు బానిసలు కాకుండా పేద విద్యార్థులందరిని ఒకచోట చేర్చి శిక్షణ ఇస్తుండటం పట్ల అభినందించారు. పేద విద్యార్థుల కోసం 28 సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తూ కరాటే, కంప్యూటర్, యోగ, డ్రాయింగ్, డాన్స్, చక్కని దస్తూరి, క్రమశిక్షణ విద్యనందిస్తుండటం గొప్ప విషయమన్నారు. రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకరేషన్ నిర్వాహకులు నాగరత్న, మోహన్ కుమార్ దంపతుల సౌజన్యంతో నిర్వహిస్తున్న వేసవిబడి విద్యార్థులకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సేవాస్ఫూర్తితో దాతలు పార్లమెంట్ కార్యదర్శి వి.రుబీనా బేగం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబూబకర్ విద్యార్థులకు అన్నదానం చేశారు. ఇందులో భాగంగా వీరయ్య, బాలాజీలను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కె.మాళప్ప, రుబీనా బేగం, అబూబకర్, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యాయులు కే.సాయికళ, మమత, సిరి, సాయి, సమీరా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పులివెందులమున్సిపాలిటీని సమస్యలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## -ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

### ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా తూగుట్ల మధు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీలోనెలకొన్న సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ,రాష్ట్ర తెదేపా కార్యదర్శి తూగుట్ల మధు సూదన్ రెడ్డి అన్నారు.పట్టణంలోని భాకరపురం, జయమ్మ కాలనీ, లలో రోడ్డు, డ్రైనేజీ లీకేజీ వాటర్ సమస్యల తో ఆ కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని కాలనీలో మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నామని ఆ కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకోవడంతో, సోమవారం మున్సిపల్ అధికారులతో ఆయన మాట్లాడి డ్రైనేజీ సమస్య ను దగ్గర ఉండి పరిష్కరించారు . ఆ ప్రాంతాలలో కావాల్సిన మౌలిక వసతులను వెంటనే ఆయన దగ్గర ఉండి వాటిని మరమ్మతులు చేయించారు. దీంతో కాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మా సమస్యను అడిగిన వెంటనే తీర్చినందుకు తూగుట్ల మధుసూదన్ రెడ్డికి కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తూగుట్ల మధు మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిం దన్నారు. చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరింపజేసేందుకు నా వంతు కృషి చేస్తా అన్నారు. మీ కాలనీలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరింప చేస్తామన్నారు. పులివెందుల మున్సిపాలిటిని సమస్యలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆయన అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, మాబాష, మల్లికార్జున, కమలనాథ్,నరేష్, మహీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభానికి 56,000 రూ. కోడి రమణ వితరణ

### కమిటీ సభ్యులకు చెక్కు అందజేసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం గ్రామంలో నూతనముగా నిర్మించిన రాములవారి గుడి ప్రాంగణంలో ధ్వజస్తంభం ఏర్పాటుకు మాజీ కౌన్సిలర్ కోడి రమణ 56 వేల రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ నగదును ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపాయ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కోడి రమణ మాట్లాడుతూ రాములుగుడి ప్రాంగణం లో ఏర్పాటు చేస్తున్న ధ్వజస్తంభానికి నా వంతు సహాయ సహకారాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్ర మాలు దైవ సంకల్పంతో మరెన్నో చేపట్టేందుకు ముందుకు వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు వరప్రసాద్, చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యను పరిష్కరింప చేయమని ఎంపీ అవినాష్ రెడ్డి ని కోరిన బివి సుబ్బారెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

తొండూరు మండలం తేలూరు గ్రామంలో శ్రీరాముల దేవాలయం పున ప్రతిష్ట కార్యక్రమంలోపాల్గొనేందుకు వెళ్తున్న ఎంపీ అవినాష్ రెడ్డిని సోమవారం బి వి.ఎస్.ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని బివి సుబ్బారెడ్డి తన గ్యారేజ్ వద్ద ఎంపీ అవినాష్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్యారేజ్ లోని ఆయన కార్యాలయంలో ఎంపీ అవినాష్ రెడ్డిని దుశాల్వాతో సత్కరించి స్వామివారి విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు నుండి వస్తున్న నేషనల్ హైవే రోడ్డు తన గ్యారేజ్ వద్ద ట్రాన్స్పోర్ట్ లారీలు గ్యారేజీలోకి వచ్చేందుకు వీలు లేకుండా పూర్తిగా రోడ్డు వేసి సైదాపురం వద్ద మలుపు పెట్టడం జరిగిందని, అక్కడినుండి గ్యారేజీలోకి రావాలంటే చాలా సమస్యగా ఉందని ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఇక్కడే గ్యారేజీలకు బండ్లు వచ్చేందుకు వీలుగా మలుపు పెట్టాలని ఆయనను కోరగా వెంటనే ఆయన నేషనల్ హైవే అధికారులతో శరవాణిలో వారికి సమస్యను తెలియజేసి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు తెలిపారు. అనంతరం ఆయన బివి సుబ్బారెడ్డి తో పది నిమిషాల పాటు పలు సమస్యలపై చర్చించారు.



# శ్రీ దుర్గాగవి మల్లేశ్వరుడికి మకర తోరణం సమర్పణ

### - రూ.20 వేల విలువైన ఇత్తడి మకర తోరణం, అభిషేక ధార పాత్ర అందజేత

### - దాతను సత్కరించిన ఆలయ అర్చకులు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక శ్రీ దుర్గాగవి మల్లేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి భక్తుడు మకర తోరణాన్ని సమర్పించినట్లు ఆలయ ఛైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. సోమవారం వేంపల్లెకు చెందిన ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు రాయవరం వెంకట సుబ్బారావు (సుబ్బు) రూ. 20 వేల విలువైన ఇత్తడి మకర తోరణంతో పాటు అభిషేక ధార పాత్రను ఆలయ అర్చకులు దుర్భాక ప్రసాద్ శర్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాతను దుశ్శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆలయ ఛైర్మన్ పేర్కొన్నారు.

# లక్ష్మీదేవి ని పరామర్శించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని కడప రోడ్డు సమీపంలో ఉన్న విజయ హోమ్స్ లో నివాసం ఉంటున్న పిసిబి మాజీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి మాతృమూర్తి లక్ష్మీదేవి అనారోగ్యంతోబాధపడుతూ ఆసుపత్రి నుండి వచ్చి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న లక్ష్మీదేవిని సోమవారం పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని సమయానికి మందులువాడాలని ఆయన సూచించారు. ఆయనతోపాటు మండల కన్వీనర్ సాంబశివా రెడ్డి, జడ్పిటిసి బయపరెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సాంకేతిక దినోత్సవం

### - ఆవిష్కరణలు మానవాళి అభివృద్ధికి ఉపయోగపడాలి

### - డా. సిహెచ్. రత్నకుమారి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం సాంకేతిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఐఐఐటీ కంప్యూటర్ విభాగాధిపతి డా. సి.హెచ్. రత్నకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆవిష్కరణలు మానవాళి అభివృద్ధికి ఉపయోగపడాలని ఆమె పేర్కొన్నారు. శాస్త్రీయ ప్రయోగాలు ప్రజల జీవన విధానాన్ని సులభతరం చేస్తున్నాయని, వాటి ఫలితాలు అందరికీ చేరేలా చూడాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. అనంతరం కార్యక్రమ కన్వీనర్, కంప్యూటర్ శాఖ అధ్యాపకుడు షేక్ సైఫుద్దీన్ మాట్లాడుతూ 1999 నుంచి భారత ప్రభుత్వం సాంకేతిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నదని తెలిపారు. పోక్రాన్ అణు పరీక్షల విజయాన్ని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుతున్నట్లు వివరించారు. అలాగే భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతికతతో పాటు నైతిక విలువలు, డేటా గోప్యత, మానవ హక్కుల పరిరక్షణ కూడా అవసరమన్నారు. కంప్యూటర్ శాఖాధిపతి కిరణ్మయి మాట్లాడుతూ భారతీయ విలువలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విజ్ఞాన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సతీష్, అధ్యాపకులు డా. సుధాకర్, డా. రామకృష్ణ, డా. శ్రీకాంత్ రెడ్డి, రాజారెడ్డి, డా. గంగాధర్, డా. నాగలక్ష్మిదేవి, డా. మల్లేశ్వరమ్మ, డా. మాధవరావు, రేష్మా తదితరులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

### - కుంభాభిషేక మహోత్సవ ఏర్పాట్లపై ఆలయ అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్సీ



ప్రజాభూమి, చక్రాయపేట

గండి క్షేత్రంలో వైభవంగా జరుగుతున్న శ్రీ వీరాంజనేయస్వామి వారి కుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సోమవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ఆలయ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, ఆలయ పాలకమండలి చైర్మన్ వెంకటస్వామి, ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి లు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ వీరాంజనేయ స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. కుంభాభిషేక మహోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆలయ అధికారులకు సూచించారు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం, క్యూలైన్ల నిర్వహణ, పారిశుధ్యం, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జీవీ రమణ, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, డీవీ సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆర్వీ రమేష్, ఆంజనేయులు, చైతన్య కుమార్, నరసింహారెడ్డి, శివారెడ్డి, భానుకిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి -మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి



ప్రజాభూమి పోరుమామళ్ళ :

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు,ఎంతో ప్రతిష్టాత్మకంగా,చేపట్టి జరుపుతున్న భూ రీ సర్వే, వలన,ప్రజల సమస్యల పరిష్కారం కంటే భవిష్యత్ లో,రస్తాలు తదితర కనీస అవసరాల సమస్యలు జటిలమయే విధానాలు, ఎక్కువగా కనిపిస్తున్నవి. ఎందువలన అనగా ప్రభుత్వ ఆయకట్టు భూములను ఒకే సర్వే నెంబర్ లో ఎక్కువ విస్తీర్ణత ఉన్న,కలసపాడు,1బి,అయవారి పల్లె, పొలాలు, మరియు, మండలంలోని, ప్రభుత్వ ఆయకట్టు, భూములను పూర్తిగా సబ్ డివిజన్ చేసి,చెరువుల వద్దకు,పైపొలాలకు,రస్తాలు,కాలువలు ,ప్రజల కనీస అవసరాలకు భూములు విడకొట్టి పట్టాలు మంజూరు చేయకుండా,ఒకేసర్వే నంబర్,లో వందలాది మంది రైతులకు,పైకి,పైకి,అని లెటర్ల్ వేసి వందలాది ఎకరాల భూములు, రికార్డులలో ఉన్న,విస్తీర్ణత కన్నా, ఎక్కువ పట్టాలను ఇచ్చిఉన్నారు.(ఉదహరణకు కొన్ని,తెల్లపాడు గ్రామ రెవిన్యూ లోని సర్వే నంబర్ 2,మరియు258,లోని రస్తా,అలాగే కొండపేట గ్రామ రెవెన్యూ లోని 218,213,186,1వ సర్వేనంబర్లలో) రస్తాలు, స్మశానాలు కనపరచి కనీస సౌకర్యాలకు పోగా మిగిలిన పొలం రైతులకు రీసర్వేలో పొందుపరచి చూపించకుండా ,పాతరికార్డుల ప్రకారమే రీసర్వే పూర్తయినదని పై అధికారులకు రిపోర్ట్ పంపించి చేతులు దులుపుకొను చున్నారు.దీనివలన దరఖాస్తు భూములు ,ఎక్కువ ఉన్న ప్రతి గ్రామంలో,రస్తాలు తదితర కనీస అవసరాల కొరకు ప్రజల సమస్య లు జటిలమై ప్రజలంతా,భవిష్యత్ లో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది .అలాజరగకుండా,ఇప్పటికైన రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు ఈ సమస్య పై ప్రత్యేక దృష్టి పెట్టి,ముఖ్యంగా, ఎక్కువ దరఖాస్తుభూములున్న, మా లాంటి రెవెన్యూ గ్రామాలలోని ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఎంతైన ఉందని తెలియచేస్తున్నాను. కడప రమణా రెడ్డి అన్నారు.

# ఈసెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన గీతికకు ఘన సత్కారం

### స్నేహిత అమృతహస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం అభినందనలు

### భవిష్యత్తుకు మార్గదర్శక సూచనలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్‌కు చెందిన మారుజోళ్ల శివశంకర్ రెడ్డి, చెన్న కేశవి దంపతుల కుమార్తె గీతిక రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈసెట్ పరీక్షలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి పులివెందుల పట్టణానికి గర్వకారణంగా నిలిచింది. 2023 బ్యాచ్ పాలీసెట్‌లో ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థిని ఉన్నత స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కోచింగ్ అందించి, క్రమశిక్షణతో మార్గనిర్దేశం చేయడం జరిగింది. ఉపా ధ్యాయుల ప్రోత్సాహం,తల్లిదండ్రుల సహకారం, విద్యార్థిని కృషి ఫలితంగా ఈ అరుదైన విజయాన్ని సాధించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా గీతిక ను స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఓబుల్ రెడ్డి, వెంకటనారాయణ, రామకృష్ణయ్య, కృష్ణారెడ్డి, మహేశ్వర రెడ్డి, సుబ్బారెడ్డి, శివగంగా ధర్ రెడ్డి, రామాంజనేయులు మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు ఘనంగా సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ విలువైన సలహాలు, సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమం లో తల్లిదండ్రులు, సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షునిగా దాసరి శ్రీనివాసులు నియామకం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి



ప్రజాభూమి, కడప సిటీ:

సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు గా నియామక పత్రాం దాసరి శ్రీనివాసులకు అందజేశారు. దాసరి శ్రీనివాసులు 2009లో ఎస్సీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్, 2010లో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షు లుగా, 2013లో ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ గా పనిచేశారు. ఈ సందర్భంగా దాసరి శ్రీనివా సులు మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకంతో అప్పచెప్పిన పదవినిబాధ్యతగానిర్వర్తిస్తానని చెప్పారు.తనకు ఈపదవికి సిఫార్సుచేసినజిల్లాఅధ్యక్షురాలువిజయజ్యోతికి,అసంఘటితకార్మికులు,ఉద్యోగులకాంగ్రెస్ కెకెసి కంగార్, కరంచారి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకటకృష్ణారెడ్డికికృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, ఏఐసిసి కోఆర్డినేటర్ అబ్దుల్ సత్తార్, యూత్కాంగ్రెస్రాష్ట్రఉపాధ్యక్షులు మూరతోటి విజయ్ కుమార్, నంది మండలం సుశీల్ కు మార్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సమాచారహక్కుచట్టంవిభాగం రాష్ట్ర అధ్యక్షులుకోటపాటి లక్ష్మయ్య,కేకేసిస్టేట్ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫైరోస్ హుస్సేన్, మైన ర్టీ విభాగంరాష్ట్రఉపాధ్యక్షులు సయ్యద్ ఖాజామైనుద్దీన్,ఎన్ ఎస్.యు.ఐ. జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, చాన్ భాష, సయ్యద్ షామీర్హుస్సేన్,షేక్ అన్వర్ భాష, చంద్రాయుడు, పాలెం హరిప్రసాద్, నంది మండలం వెంకటసుబ్బయ్య, హేమంత్ తదితరులు పాల్గొ న్నారు.

# మాధవరం-1లో పారిశుధ్య పనులు

### మురుగు, చెత్త తొలగింపు



ప్రజాభూమి, సిద్దవటం: మండల పరిధిలోని మాధవరం-1 గ్రామపంచాయతీ 13వ నంబర్ రోడ్డులో పేరుకుపోయిన చెత్తను, నిల్వ ఉన్న మురుగునీటిని సోమవారం పంచాయతీ సిబ్బంది తొలగించారు. గత కొంతకాలంగా త్రాగునీటి పైపులైను లీకేజీ కావడంతో అక్కడ మురుగునీరు చేరి, స్థానికులు చెత్త వేయడంతో తీవ్ర దుర్వాసన వస్తోందని గ్రామ కార్యదర్శి చేపూరి లక్ష్మీనరసయ్య దృష్టికి వెళ్ళింది. స్పందించిన ఆయన వెంటనే పారిశుధ్య కార్మికులతో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. లీకేజీ అయిన పైపులైనును కూడా ఒకట్రెండు రోజుల్లో మరమ్మతు చేయిస్తామని కార్యదర్శి తెలిపారు.

# ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### మండల వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి



ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలోని రైతులందరూ తప్పనిసరిగా ఫార్మసీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి సూచించారు. సోమవారం సిద్ధవటంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని మాచుపల్లి, ఉప్పరపల్లి, సిద్ధవటం, పెద్దపల్లి తదితర రైతు సేవా కేంద్రాల పరిధిలో పట్టాదారు పాస్‌బుక్ కలిగి ఉన్న రైతులు వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. మండలానికి ప్రస్తుతం 200 క్వింటాళ్ల జీలుగలు, 50 క్వింటాళ్ల జనుము విత్తనాలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. సబ్సిడీ పోను కేజీ జీలుగలు రూ. 80, జనుములు రూ. 77 చొప్పున రైతులకు అందజేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాల పంపిణీ జరుగుతుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# లింగంపల్లిలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని లింగంపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం ఆంజనేయస్వామి మూలవిరాట్‌కు అర్చకులు రవి శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేశారు. మంగళవారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ఎద్దుల పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ సింగంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి

- మంచినీటి కోసం కిలోమీటరు మేర నడుస్తున్న గ్రామస్తులు
- బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత



ప్రజాభూమి, కడపసిటీ :

వేంపల్లి మండలం బక్కనగారిపల్లె గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను వరిష్కరించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్ కోరారు. సోమవారం కడప జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్‌తో కలిసి డిఆర్‌ఓ మల్లికార్జునుడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మంచినీటి కోసం గ్రామస్తులు దాదాపు ఒక కిలోమీటరు మేర నడిచి వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన బక్కనగారిపల్లెలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఓను కోరినట్లు చెప్పారు. సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని డిఆర్‌ఓ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణా రెడ్డి, జనతా వారిదికో-కన్వీనర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణముఖి ఉనికే ప్రమాదంలో... వ్యర్థాల కుప్పగా మారుతున్న నది పరివాహక ప్రాంతం

- తిరుచానూరు -- నందనవనం లేఅవుట్ మార్గంలో ఆందోళనకర దృశ్యాలు
- పాత భవనాల వ్యర్థాలతో స్వర్ణముఖి నది పూడ్చివేత
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న పంచాయితీ అధికారులు - స్థానికుల ఆవేదన



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుచానూరు నుండి నందనవనం లేఅవుట్‌కు వెళ్లే మార్గంలో స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతం రోజు రోజుకూ ఆక్రమణలు, నిర్మాణ వ్యర్థాలతో కనుమరుగవుతున్న పరిస్థితి స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పాత భవనాలను పగలగొట్టి తీసుకొస్తున్న సిమెంట్ ముక్కలు, ఇసుక, రాళ్లు, మట్టిని నేరుగా స్వర్ణముఖి నదిలో పడేస్తుండటంతో నది రెండు వైపులా పూర్తిగా పూడ్చివేసిన దుస్థితి నెలకొంది. ఇప్పటికే గతంలో స్వర్ణముఖి నది ఉద్ధృతికి రోడ్లు, బ్రిడ్జిలు కొట్టుకుపోయిన సంఘటనలను గుర్తుచేసుకుంటున్న ప్రజలు, ప్రస్తుతం జరుగుతున్న పూడ్చివేతలను చూస్తూ భవిష్యత్తులో మరింత భారీ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే కొంతకాలానికే "ఇక్కడ ఒకప్పుడు స్వర్ణముఖి నది ఉండేది" అని చెప్పుకునే పరిస్థితి వస్తుందని స్థానికులు వాపోతున్నారు.నది ప్రవాహ మార్గాన్ని అడ్డుకుంటూ జరుగుతున్న ఈ అక్రమ డంపింగ్‌పై సంబంధిత పంచాయితీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఫిర్యాదులు ఉన్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతాన్ని పరిరక్షించడం ప్రభుత్వ యంత్రాంగం మరియు ఉన్నతాధికారుల బాధ్యత అని, వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అక్రమంగా వ్యర్థాలు వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఇప్పటికే పడేసిన నిర్మాణ వ్యర్థాలను తొలగించి నది సహజ ప్రవాహాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నారు.పర్యావరణ పరిరక్షణలో నిర్లక్ష్యం భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టాన్ని మిగులుస్తుందని, స్వర్ణముఖిని కాపాడేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అక్రమ కేసులకు బెదరని వైసీపీ కేడర్..!

**-ఆత్మీయ నేతలకు చెవిరెడ్డి ఇంట ఐక్యత విందు**
**-అక్రమ కేసులకు భయపడేది లేదన్న తిరుచానూరు పార్టీ నేతలు**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి





రాజకీయ వేధింపులతో తమ బంధాన్ని తెంచలేరన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తిరుపతి సమీపంలోని చెవిరెడ్డి నివాసంలో ఆదివారం ఆత్మీయ నేతలకు ఐక్యత విందు ఏర్పాటు చేశారు. రాజకీయ వేధింపులో భాగంగా తిరుచానూరు ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ఇటీవల తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. వారందరూ బెయిల్ పై విడుదలయ్యాక తమ నాయకుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలిశారు. ఆత్మీయ నేతలకు తన ఇంటి వద్దనే విందు ఏర్పాటు చేసి ఐక్యతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగా అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. అయితే అలాంటి ఒత్తిళ్లకు, బెదిరింపులకు వైసీపీ కేడర్ భయపడదని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ వేధింపులతో తమ మధ్య ఉన్న ఆత్మీయ బంధాలను ఎవరూ తెంచలేరన్నారు. నాయకులు, కార్యకర్తలతో తమ అనుబంధం మరింత బలపడుతుందే తప్ప తగ్గదని వ్యాఖ్యానించారు.

# వేసవి విజ్ఞాన తరగతులను ఆకస్మికంగా తనిఖీలు

**ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి.**



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి

ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయము, శ్రీకాళహస్తి నందు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను ఆకస్మికంగా సందర్శించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి ఈ శిక్షణా తరగతులలో ఏమేమి నేర్చుకున్నారు అని ప్రతి విద్యార్థిని అడిగి తెలుగు పద్యాలు గేయాలు వారి ద్వారా తెలుసుకున్నారు వారికి ఈ శిక్షణా శిబిరాలు ఎలా ఉపయోగపడుతున్నాయో కూడా విషయాలు ఆరా తీశారు తదుపరి వారు మాట్లాడుతూ ఈ వేసవి విజ్ఞాన శిబిరాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుంది దానిద్వారా విద్యార్థులకు పుస్తక పఠనం, నీతి కథలు, వేదిక్ మేథ్స్, తెలుగు ఇంగ్లీషు గ్రామర్, కంప్యూటర్ బేసిక్స్ మరియు పేపర్ క్రాఫ్ట్ ఆటలు కథలు చెప్పించడం యోగ జనరల్ నాలెడ్జ్ తదితర అంశాలు నేర్పిస్తున్నామని విద్యార్థులు ఈ యొక్క వేసవి విజ్ఞాన శిబిరాలు ద్వారా సృజనాత్మకత మేధోశక్తి పెపొందేవిధంగా కృషి చేస్తున్నామని ప్రతి విద్యార్థి తమ మిత్రులకు ఇంటి దగ్గర వారికి తెలియజేసి శిక్షణ తరగతులకు తీసుకొని రావాలని తెలిపారు తదుపరి విద్యార్థి ఉమేష్ పేపర్ క్రాఫ్ట్ ద్వారచేసిన హారము తో చైర్మెన్ ని సత్కరించిన్నారు ఈ సందర్భంగా పిల్లలను చైర్మన్ అభినందించారు.ఈ కార్యక్రమములో గ్రంథాలయ అధికారి ఎ హరిక్రిష్ణ ఉపాధ్యాయులు షణ్ముగం, మునిసుబ్బారెడ్డి, యుగంధర్, మంజునాథ్ పాల్గొన్నారు.

# మానవ జీవన ప్రమాణంలో యోగ ఒక ముఖ్యమైన పాత్ర

**తిరుపతి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు. యోగా గురువు డాక్టర్ చంద్రప్ప .**



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ శుకబ్రహ్మాశ్రమం నందు శ్రీ విద్యా స్వరూపానంద గిరి స్వామి వారి ఆశీస్సులతో గత కొద్ది సంవత్సరంల నుండి ఉచిత యోగా శిక్షణ తరగతులు జరుపబడుతున్నాయి అందులో భాగంగా ఈ సంవత్సరం వేసవి సెలవులలో విద్యార్థినీ,విద్యార్థులకు పది రోజులుగా ఉచిత యోగా శిక్షణ నిర్వహించబడ్డాయి ఈరోజు ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు మరియు యోగా శిక్షణ గురువు అయినటువంటి డాక్టర్ చంద్రప్ప పిల్లలకు మరిన్ని మంచి సందేశాలను ఇచ్చేందుకు ఆశ్రమ గురువులతో పాటు వక్తగా విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ పిల్లలు వారి జీవితంలో ఎలా మెలగాలి ప్రతిరోజుయోగ శిక్షణ చేయగలిగే విద్యార్థులలో జ్ఞాపకశక్తి, మనోధైర్యం, ఏకాగ్రత, వారి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుందని, తల్లితండ్రుల పట్ల గౌరవం భక్తి భావం కలిగి ఉండాలని పిల్లలకు తెలియజేశారు. అనంతరం యోగ సాధకులు డాక్టర్ చంద్రప్ప ని పూలమాలతో సన్మానించి ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యోగాచార్యులు మార్కండేయులు , భాస్కర్ , బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ , గరికపాటి రమేష్ బాబు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా చర్యలు చేపట్టండి.

**-ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.**



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

నగరంలో ఉత్పత్తి అయ్యే భవన నిర్మాణ వ్యర్థాలు ఎక్కడపడితే వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులకు సూచించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా వచ్చిన పిర్యాదులను సోమవారం ఉదయం క్షేత్ర స్థాయిలో అధికారులతో కలసి పరిశీలించారు. అలాగే ఈఎస్ఐ హాస్పిటల్ సమీపంలోని అన్న కాంటీన్లో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. భవన నిర్మాణ వ్యర్థాలను ఎక్కడంటే అక్కడ పడేస్తున్నారనే పిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాలను తూకివాకం వద్ద గల ప్లాంట్ కు తరలించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని ఆరోగ్య విభాగపు సిబ్బందిని ఆదేశించారు. అన్న కాంటీన్లలో పరిశుభ్రత పాటించాలని నిర్వాహకులకు తెలిపారు. నాణ్యమైన ఆహార పదార్థాలు సమయానికి అందించాలని తెలిపారు. ఇంచార్జి కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, డి. ఈ. రాజు, సర్వేయర్ కోటేశ్వరరావు, టి.పి.ఎస్. వంశీ ఉన్నారు.

# శ్రీ సోమనాథ్ ఆలయం పునర్ నిర్మాణం

**అఖండ విశ్వాసము" పేరుతో స్మారకోత్సవములు - కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఈవో బి కే వెంకటేశ్వర్లు**







ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి

శ్రీ సోమనాథ ఆలయం పై దాడి జరిగి 1000 సంవత్సరములు (క్రీ.శ.1026) మరియు ఆలయ పునర్ నిర్మాణం చేసి 75 సంవత్సరములు (1951) పూర్తి అయిన సందర్భంగా భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో "సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ (వేయి సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా) అఖండ విశ్వాసము" పేరుతో స్మారకోత్సవములు నిర్వహించుటకు గాను సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఉదయం 8.00 గంటల నుండి 9.00 గంటల వరకు ధర్మ ప్రచార రథమును పుష్పాలంకరణ చేసి నాలుగు మాడవిధులలో ఊరేగించనైనది, ప్రచార రథంతో పాటుగా కళాకారులచే భజన, కోలాటం, శివసేవకుల ద్వారా ఓం జెండాల ప్రదర్శన మరియు దేవస్థాన భజంత్రీలతో మంగళ వాయిద్యములు తదుపరి శ్రీ సోమనాధేశ్వర స్వామి వారి చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించడమైనది. ఉదయం 9.00 గంటల నుండి 9.20 గంటల వరకు సాంస్కృతిక కళా వేదిక వద్ద శ్రీ సోమనాధేశ్వర స్వామి వారి చిత్రపటమును ఏర్పాటు చేసి పురోహితులు మరియు వేద పండితులచే జ్యోతి ప్రజ్వలన గావించడమైనది. ఉదయం 9.20 గంటల నుండి 10.00 గంటల వరకు భక్తులచే ఓంకార జపము, సోమనాథ సంకల్పము మరియు శ్రీ సోమనాథ గీతాలాపన, లడ్డు ప్రసాద వితరణ నిర్వహించడమైనది, శ్రీ సోమనాథ ఆలయము నుండి జాతీయ కార్యక్రమమును ప్రత్యక్ష ప్రసారం చేయడమైనది. సదరు కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బీకే వెంకటేశులు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయిప్రసాద్, సభ్యులు గుర్రప్ప శెట్టి, హేమావతి, డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఈ ఈ శ్రీనివాసరాజు, ఏ ఈ ఓ విద్యాసాగర్ రెడ్డి, లోకేష్ బాబు, హేమమాలిని, పర్యవేక్షకులు శ్రీహరి, రవి, విజయ సారధి, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ , వేద పండితులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలోకి యువత భారీ చేరికలు

**గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు.. -ఎన్టీఆర్ ఆశయాలతో చంద్రబాబు అభివృద్ధే దిశగా ముందుకు నాయకులు**



ప్రజా భూమి ప్రతినిధి, బి.ఎన్. కండ్రిగ

తిరుపతి జిల్లా బిఎన్‌కండ్రిగ మండలంలోని కాంపాళ్యం గ్రామంలో గంగమ్మ జాతర వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి గంగమ్మ తల్లికి కొబ్బరికాయ కొట్టి, పూలమాల సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో పలువురు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం బి.ఎన్. కండ్రిగ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించగా మాజీ గ్రంథాలయ శాఖ అధ్యక్షుడు తుమ్మల కన్నయ్య నాయుడు, గ్రామ సర్పంచ్ క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి మునిచంద్ర నాయుడు, భూపయ్య, రవి నాయుడు, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ యాదవ్‌తో పాటు మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల కన్నయ్య నాయుడు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. ఆ పార్టీ ఆశయాలను నేడు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో చంద్రబాబు నాయుడు చేసిన సేవలు ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని, యువత భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని, అందుకే యువకులు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారనిఅన్నారు. గ్రామ సర్పంచ్ చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీలో చేరిన యువతకు నాయకులు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

# ఇంటిలో పని చేసినటువంటి కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి సిపిఐ


**మించల శివకుమార్ డిమాండ్.**



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు.

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం ఈదులగుంట ఎల్ఐసి కాలనీ గ్రామాల్లో ఉన్నటువంటి ఇళ్లలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఈరోజు స్థానిక తాసిల్దారు కి సిపిఐ ఆధ్వర్యంలో మెమొరండం ఇవ్వడం జరిగింది ముఖ్య అతిథులుగా సిపిఐ నాయకులు శివకుమార్ మాట్లాడుతూ ఈదులగుంట ఎల్ఐసి కాలనీ లలో గత 25 సంవత్సరాలుగా బాడుగ ఇండ్లలో కాపురం ఉన్నటువంటి కార్మికులు సుమారు 40 మంది పైగా ఉన్న కార్మికులు ఇండ్లలో పాచి పని చేస్తున్నారని వారు పనికి వెళితే గాని కోట గడవదని ఎన్నో తపాలుగా ఇంటి స్థలాలు మూడు సెంట్లు ఇవ్వాలని కార్యాలయాలు అధికారులు చుట్టూ ప్రదక్షణ చేసి కాళ్లు అరిగేలా తిరుగుతున్న పట్టించుకునే పాపాన పోలేదని డిమాండ్ చేశారు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికి ఉండటానికి తినడానికి స్థలంగానే గూడు గాని లేదని మండిపడ్డారు కోనేరు రంగారావు సిఫారసు మేరకు ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు సాగుభూమి మూడు సెంట్లు ఇంటి స్థలాలు మంజూరు చేయొచ్చు అని సిఫారసు చేసిన క్రింద స్థాయిలో కింద స్థాయిలో అణగారి వర్గాల జీవితాలు మరి చితకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం ఎమ్మార్వో భారతి.కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చారులత ధనలక్ష్మి. సుబ్బమ్మ అంకయ్య పరశు రామయ్య బత్తమ్మ కృపమ్మ మహేష్ కృష్ణయ్య కుసుమ అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ జయంతి అంగరంగ వైభవంగా వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి

శ్రీ చాముండేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వెలసియున్న శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఉదయం 07-00 గంటల నుండి అభిషేకములు, భజనలు, మరియూ ప్రత్యేక పూజలు ఘనంగానిర్వహించబడును. మరియు సాయంత్రం 06-00 గంటల నుండి తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో కోలాటాలు, చెక్కభజనలు, సంకీర్తనలునిర్వహించబడును . భక్తజనులందరూ ఈఉత్సవాలలో విరివిగా పాల్గొని, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరడమైనది. ఇట్లుచైర్మన్ మరియు కార్యవర్గసభ్యులు శ్రీ చాముండేశ్వరి ఆలయం ట్రస్ట్ మరియు గ్రామపెద్దలు.

# తిరుపతిలో ఘనంగా ప్రారంభమైన 'ట్రూజోన్ సోలార్ - వినాయక ఎంటర్‌ప్రైజెస్' షోరూమ్

**సౌరశక్తి వినియోగమే భవిష్యత్తుకు బాట - దివాకర్ రెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నగరంలోని బైరాగిపట్టెడలో సోమవారం ఉదయం 'ట్రూజోన్ సోలార్ - వినాయక ఎంటర్‌ప్రైజెస్' నూతన షోరూమ్ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి షోరూమ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు సౌరశక్తి వినియోగం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యుత్ పొదుపుతో పాటు స్వచ్ఛమైన ఇంధన వనరులను ప్రోత్సహించడంలో ఇటువంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని, ట్రూజోన్ సోలార్ ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ సంస్థ ప్రొప్రైటర్ భరత్ కుమార్ రెడ్డిని అభినందించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, వ్యాపార వేత్తలు మరియు పలువురు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# చంద్రగిరి తహశీల్దార్ కార్యాలయం... కార్యాలయమా? పార్కింగ్ స్థలమా?



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి

గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు -- ఆలస్యంగా ప్రారంభమవుతున్న ఫిర్యాదుల స్వీకరణపై విమర్శలు. చంద్రగిరి మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రజలకు అందాల్సిన సేవలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన అర్జీదారులు కార్యాలయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తీవ్ర అసంతృప్తికి గురిచేస్తున్నాయి.తహశీల్దార్ కార్యాలయ వరండా, ఆవరణ ప్రాంతం మొత్తం ద్విచక్ర వాహనాలతో నిండిపోవడంతో కార్యాలయానికి వచ్చిన ప్రజలు నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొంది. వాహనాలను ఎటు పడితే అటు పార్కింగ్ చేయడంతో వృద్ధులు, మహిళలు, వికలాంగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణం ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాల్సిన చోట పూర్తిగా పార్కింగ్ స్థలంగా మారిపోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన గ్రీవెన్స్ కార్యక్రమం గత రెండు వారాలుగా 11 గంటల తర్వాత ప్రారంభమవుతుండటంపై కూడా ఫిర్యాదుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల నుండి తెల్లవారుజామునే బయలుదేరి కార్యాలయానికి చేరుకున్న ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు.ఈ ఆలస్యానికి కార్యాలయ సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడమా..? లేక ప్రజల సమస్యల పట్ల బాధ్యతారాహిత్యమా..? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజా సమస్యల పరిష్కార కేంద్రాలుగా ఉండాలి గానీ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా మారకూడదని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయ ప్రాంగణంలో సరైన పార్కింగ్ నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు, గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్ణీత సమయానికే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్సీ, ఎస్టీ బాధితులకు న్యాయం చేయాలి

### భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల నష్టపరిహారాలపై కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో వినతులు





ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్

తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో ప్రజా సమస్యలు, ఎస్సీ -- ఎస్టీ భూ వివాదాలు, అట్రాసిటీ కేసుల నష్టపరిహారాల అంశాలు ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి.తిరుపతి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు ఏసుపాకు పెంచలయ్య, గూడూరు డివిజన్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు రావూరు సురేంద్ర కలిసి బాధితుల తరఫున కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించిన నష్టపరిహారాలను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా వివిధ మండలాల నుంచి వచ్చిన భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గూడూరు మండల పరిధిలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ఆలస్యం కాకుండా వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇక గూడూరు మండలంలో పాత ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద చేపట్టిన సీసీ రోడ్ల పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని దివిపాలెం పంచాయితీ మాజీ సర్పంచ్ నరసరాజు కలెక్టర్‌కు ప్రత్యేకంగా అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో గాంధీనగర్ టీడీపీ బూత్ కన్వీనర్ దానం శ్యాంబాబు పాల్గొన్నారు.

## శ్రీ తాతయ్యగుంట గంగమ్మను, తాళ్లపాక పెద్ద గంగమ్మను దర్శించుకున్న మంత్రమహేశ్వరీ శ్రీ శక్తి పీఠాధీశ్వరీ శ్రీ రమ్యానంద భారతీ మహాస్వామిని





ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలిసి శ్రీ శక్తి పీఠం మంత్రమహేశ్వరీ శ్రీ శక్తి పీఠాధీశ్వరీ శ్రీ రమ్యానంద భారతీ మహాస్వామినిలి సోమవారం తిరుపతిలోని ప్రముఖ గ్రామ దేవతలను దర్శించుకున్నారు.

శ్రీ తాళ్లపాక పెద్ద గంగమ్మ దర్శనం: తొలుత అమ్మవారి అక్కగా పిలవబడే తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయానికి చేరుకున్న పూజ్యశ్రీ మాతాజీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాన్ని (సారె) సమర్పించారు. ఆలయ చైర్మన్ శ్రీమతి వేదవతి పూజ్యశ్రీ మాతాజీ వారికి ఘనస్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు.



శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దర్శనం: అనంతరం తిరుపతి గ్రామదేవత శ్రీ తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారిని పూజ్యశ్రీ మాతాజీ వారు దర్శించుకున్నారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాన్ని సమర్పించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జయకుమార్ గారు పూజ్యశ్రీ మాతాజీ వారికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగత సత్కారాలు ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఠం ప్రతినిధులు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడేటీటీడీ స్థానిక ఆలయాల్లో వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయం, శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయాలతో పాటు టీటీడీకి చెందిన ఇతర అనుబంధ ఆలయాల్లో మే 12న మంగళవారం హనుమజ్జయంతి వేడుకలను ఘనంగానిర్వహించనున్నారు.శరణాగత భక్తికి, అచంచల శ్రీరామ సేవకు ప్రతీకగా నిలిచిన శ్రీఆంజనేయస్వామివారి జయంతిని టీటీడీ ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వాహనసేవలు నిర్వహించనున్నారు.

### ప్రత్యేక అభిషేకాలు -- భక్తిశ్రద్ధలతో హనుమంత వాహనసేవలు

**తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో...**

తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయంలో మంగళవారం హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు శ్రీ ఆంజనేయస్వామివారి మూలవర్లకు, శ్రీ సీతారామలక్ష్మణుల ఉత్సవర్లకు విశేష అభిషేకం నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల వరకు హనుమంత వాహనసేవ భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తనుంది.

**శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో...**

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయానికి ఎదురుగా ఉన్న ఎదురు ఆంజనేయస్వామివారి ఆలయంలో ఉదయం 8 గంటల నుండి 8.30 గంటల వరకు శ్రీ ఆంజనేయస్వామివారి మూలవర్లకు ప్రత్యేక అభిషేకం నిర్వహించనున్నారు.

**అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో...**

అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయంలో ఉదయం 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు శ్రీ ఆంజనేయస్వామివారి మూలవర్లకు అభిషేకం నిర్వహించనున్నారు.

**ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో...**

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో హనుమజ్జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సంద ర్భంగా ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు శ్రీ సంజీవరాయస్వామివారి మూలవర్లకు, శ్రీ సీతారామలక్ష్మణుల ఉత్సవర్లకు విశేష అభిషేకం నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల వరకు హనుమంత వాహనసేవ వైభవంగా జరుగనుంది.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని టీటీడీ కోరింది.

# చిట్టమూరు ఎస్సై నాగరాజుకి రాజ్యాంగ గ్రంధాన్ని అందజేసిన బి వై ఎఫ్ నాయకులు

### ఎస్సై నాగరాజును ఘనంగా సన్మానించిన బి వై ఎఫ్ నాయకులు.



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు

చిట్టమూరు మండల సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ని బహుజన యూత్ ఫోర్స్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, సామాజిక న్యాయం కల్పించే మహత్తర గ్రంథమని పేర్కొంటూ రాజ్యాంగ గ్రంథాన్ని ఆయనకు అందజేశారు. రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆచరణలో పెట్టాలని నాయకులు అభిప్రాయపడ్డారు. సమాజంలో యువత రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎస్ఐ నాగరాజు గారు కూడా నాయకులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బహుజన యూత్ ఫోర్స్ సలహాదారులు ఐవీ రమణయ్య, దాసరి సుందరం, కర్లపూడి వెంకట రమణయ్య, కనుపూరు కృష్ణయ్య పాల్గొన్నారు. అలాగే బహుజన యూత్ ఫోర్స్ కన్వీనర్ మరియు నాయకుడు శ్రీరాం శివ ప్రసాద్, అన్ బిన్ సువడుగల్ సంస్థ డైరెక్టర్ భూపతి మోహన సాయి, న్యాయవాది దాసరి అశోక్ కాంబ్లే, బీవైఎఫ్ కో-కన్వీనర్లు మీజూరు మురళి, నాయకులు హాజరయ్యారు.

## జలగం ఆదెమ్మ పార్ధవదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి:తొట్టంబేడు

మండల కేంద్రంలోని బోనుపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆనంద్ వాళ్ళ తల్లి జలగం ఆదెమ్మ ఆకస్మిక మృతి చెందారు. కావున నేడు వారి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి . అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,కోవి చంద్రయ్య నాయుడు,గంగాధరం,శ్రీవారి సురేష్, షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూముల ఆక్రమణలు అరికట్టండి

### పేదలకు ఇల్లు స్థలాలు ఇవ్వండి

### మండల తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బీసీ నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయలచెరువు గ్రామానికి చెందిన బీసీ నాయకులు మహిళలు ప్రభుత్వ భూమి ఆక్రమణలను అరికట్టి, ఇల్లు స్థలాలు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇప్పించవలసిందిగా సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లోమండల తాహసిల్దార్ మధుసూదన్ రావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన ఇండ్ల పట్టాలకి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను పక్క భూమీదారులు జెసిపి లతో చదును చేసి ఆక్రమించుకుంటున్నారని ఆ భూములను ఆక్రముల నుంచి తొలగించి ఇండ్లు లేని పేదవారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని మండల తాహసిల్దార్ కు విన్నవించామన్నారు. 2021 సంవత్సరంలో భారీ వర్షాల కారణంగా మా గ్రామం రాయలచెరువు 80 శాతం పూర్తిగా ముంపుకు గురైందని ఆ సమయంలో గ్రామస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పాడి పశువుల రైతులు ఇబ్బందులు పడ్డారని తెలియజేశారు. మా గ్రామానికి బడి, గుడి, పిల్లల ఆట స్థలం పంచాయతీ కార్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశామన్నారు. మా వినతికి తాహసిల్దార్ సానుకూలంగా స్పందించి పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేసి ప్రభుత్వ భూమి ఆక్రమణ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశానన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులుమాధవయ్య నాథముని యాదవ్ ,ప్రసాద్ యాదవ్ ,పొట్టేళ్ల గిరిధర్ మస్తాన్ యాదవ్ ,రోశయ్య , వెంకటముని ,భూపతి , మురగయ్య రోసమ్మ, సుబ్బమ్మ, కృష్ణవేణి బైరమ్మ, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు





# తిరుపతిలో మొబైల్ చోరీల మిస్టరీ ఛేదన

### అంతర్రాష్ట్ర నేరస్తుడు అరెస్ట్ -- రూ.6 లక్షల విలువైన మొబైల్ ఫోన్లు స్వాధీనం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా పోలీస్ శాఖ నగరంలో వరుసగా జరుగుతున్న మొబైల్ ఫోన్ చోరీ కేసులను ఛేదించి అంతర్రాష్ట్ర నేరస్తుడిని అరెస్టు చేసింది. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్) ఆర్ల శ్రీనివాసులు పర్యవేక్షణలో తిరుపతి క్రైమ్ విభాగం పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేయబడిన నిందితుడు మహేష్ బహదూర్ జటారా అలియాస్ సంతోష్ తాప అలియాస్ డాబా మహేష్ కుమార్ (29), నేపాల్‌కు చెందిన వ్యక్తి. కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఇతనిపై పలు చోరీ కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.నిందితుడు తిరుపతిలో కూలీగా నటిస్తూ రాత్రివేళల్లో షాపింగ్ మాల్స్, బస్టాండ్, రైల్వే స్టేషన్, సత్రాల పరిసర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. రామానుజ సర్కిల్ సమీపంలోని రిలయన్స్ మార్ట్‌లో చోరీ చేసిన ఘటన కూడా వెలుగులోకి వచ్చింది.నిందితుడి వద్ద నుండి సుమారు రూ.6 లక్షల విలువైన 8 ఖరీదైన స్మార్ట్ ఫోన్లు, బ్యాగులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో శాంసంగ్, వివో, ఒప్పో, వన్‌ప్లస్ బ్రాండ్ల మొబైల్ ఫోన్లు ఉన్నాయి.కేసును చాకచక్యంగా ఛేదించిన సి.సి.ఎస్ ఇన్‌స్పెక్టర్ మరియు పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం న్యాయస్థానానికి తరలిస్తున్నారు.

**లాడ్జి యజమానులకు పోలీసుల హెచ్చరిక.**

తిరుపతిలోని లాడ్జిల యజమానులు గదులు అద్దెకు ఇచ్చే ముందు తప్పనిసరిగా గుర్తింపు పత్రాలు పరిశీలించాలని పోలీసులు సూచించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నగరపాలక సంస్థకు 40వినతులు

### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 వినతులు వచ్చాయని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 26మంది వినతులు సమర్పించగా, 12మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా సామవాయి మార్గం రైల్వే గేట్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని, ఈట్ స్ట్రీట్ వద్ద మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, చెట్లు ఎండిపోకుండా నీరు పట్టాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, నగరంలో రోడ్డుకు అడ్డంగా కడుతున్న ఫ్లెక్సీలకు అనుమతి ఇవ్వరాదని, ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తున్న తోపుడు బండ్లు తొలగించాలని, గొల్లవాణిగుంట, పూలవాణి గుంట పట్టా భూమిలోకి నీరు రాకుండా కరకట్ట ఏర్పాటు చేయాలని, వినాయకసాగర్ లోని స్విమ్మింగ్ పూల్ కు వెళ్లేందుకు ఎంట్రీ ఇబ్బందిగా ఉంది, మరో మార్గం ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీలు తదితరులు ఉన్నారు.

### శ్రీ వాయు లింగేశ్వర స్వామి వారి సేవలో

# హై కోర్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జస్టిస్ జస్టిస్ కిరణ్మయి.జడ్జి కుటుంబ సభ్యులు



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి

దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వాయు లింగేశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసిన జస్టిస్ కిరణ్మయి. జడ్జి, హై కోర్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు ఈరోజు కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసి యున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది. సదరు కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బీకే వెంకటేశులు, స్థానిక కోర్టు మెజిస్ట్రేట్ కృష్ణప్రియ, కోర్టు పర్యవేక్షకులు రవి, ఆలయ ఏ ఈ ఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏ ఈ ఓ మోహన్, ఏపీ పి ఆర్ ఓ రవి ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి వారికి అభిషేకం..



ప్రజా భూమి ప్రతినిధి : శ్రీ కాళహస్తి రూరల్..

తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి మండలం, అక్కుర్తి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారికి మే 12వ తేదీ మంగళవారం స్వామివారికి ఉదయం అభిషేకం, అలంకరణ, అర్చన, వడమాల సేవ, జరుగును సాయంత్రం 6 గంటలకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నాట్య కళ బృందంచే నృత్య ప్రదర్శన కోలాటములు,6.30 సువర్చల సమేత శ్రీ అభయాంజనేయ స్వామి వారి కల్యాణోత్సవంలో భక్తులు పాల్గొని జయ ప్రదం చేసి ప్రసాదాలు తీర్థ ప్రసాదాల అందుకని తన కోరిక నెరవే కొనవలసినదిగా ఆలయ ధర్మకర్తలు కోరుతూ, కళ్యాణం అనంతరం భక్తులకు, అన్నదాన వితరణ జరుగునని ఆలయ ధర్మకర్త జూలుగంటి మురళీమోహన్ గుప్తా తెలియజేశారు.

# నరేంద్ర దండి జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రథమ స్థానం

**తిరుపతి జిల్లా లో మూడవ స్థానం - చురుకైన జనసేన నాయకుడు నరేంద్ర దండి**

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి



ఈ కార్యక్రమంలో నరేంద్ర దండి వ్యక్తిగతంగా చేసిన 5005 సభ్యత్వాలు ద్వారా నియోజక వర్గ స్థాయిలో ప్రథమ స్థానం, జిల్లా స్థాయిలో మూడవ స్థానంలో పాటు రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ ప్రదర్శన చేసిన నియోజకవర్గాలలో శ్రీకాళహస్తి ఒకటిగా నిలిచినందుకు ఆనందం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు మరియు ఆంధ్ర ప్రదేశ్ హస్తకళలు కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్.పసుపులేటి హరిప్రసాద్ తో మాట్లాడుతూ , యువ ,చురుకైన



జనసేన నాయకుడు నరేంద్ర దండి నాయకత్వాన్ని, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని, పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న నిరంతర కృషిని ప్రశంసించారు. శ్రీకాళహస్తి జనసేన ఇన్‌ఛార్జ్ బాధ్యతలకు ఆయన పేరును జిల్లా అధ్యక్షులు వారికి ఏకగ్రీవంగా సిఫారసు చేశారు. ఈ సిఫారసుపై స్పందించిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ , పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తల ఉత్సాహాన్ని అభినందిస్తూ, నరేంద్ర దండి నాయకత్వంపై వచ్చిన అభిప్రాయాలను మరియు ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ పార్టీ కేంద్ర నాయకత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన నరేంద్ర దండి, జనసేన అధినేత శ్రీ పవన్ కల్యాణ్ గారి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త ఐక్యంగా మరియు అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమి సభ్యత్వ కార్యక్రమంలో తనకు అండగా నిలిచిన ప్రతి జనసైనికుడికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తన నాయకత్వానికి ఏకగ్రీవంగా మద్దతు తెలపడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకుడు మరియు శ్రీకాళహస్తి బోర్డు సభ్యులు దండి రాఘవయ్యతో పాటు చిన్నతోటి నాగరాజు, దీన్‌దయాల్, భాగ్యమ్మ, లక్ష్మణ్, నవీన్, శశి, జయశంకర్, ధన, కిషోర్, మునికుమార్, వెంకటరమణ, రవి, సుధీర్, శ్రీను, తిరుమల, చంద్ర, దివాకర్, గిరి, శ్రీనివాసులు, వరదరాజు, బొక్కిసం వెంకట్రామయ్య, రాజశేఖర్, మునిరామయ్య, బాలరాం, నారాయణ, జయరాం, సుబ్బు, లోకేష్, కుమార్, ముకేష్, తిలక్, శ్రీహరి, రామ్ తదితర ముఖ్య నాయకులు మరియు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నాణ్యమైన విద్య అందించే ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కావాలన్నదే ఆశయం



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం. మండలంలోని ఆరు జెడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన పదోతరగతి టాపర్స్ ను సత్కరించి సన్మానించిన ప్రశాంత్ చికెన్ స్టాల్ అధినేత వై.మునీశ్వర్, ఫ్యామిలీ. ఉన్నతవిద్యావంతులైన ఉపాధ్యాయులతో ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్య, క్రమశిక్షణ అందించే ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ విద్యాసంస్థల కంటే బలోపేతం కావాలన్నదే తన ఆశయం అని గోవర్ధనపురం ప్రశాంత్ చికెన్ స్టాల్ అధినేత వై మునీశ్వరయ్య అన్నారు. పదోతరగతి ఫలితాల్లో (దిషిత సాయి వరదయ్యపాలెం హైస్కూల్)జిల్లాలోనే అత్యధిక మార్కులతో టాపర్ గా నిలిచి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో వరదయ్యపాలెం మండలానికి గర్వకారణంగా నిలవడమే కాకుండా, ఉత్తమ మార్కులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంపై మునీశ్వరయ్య, ఆరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు హర్షం తెలిపారు. వరదయ్యపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం పదోతరగతి ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను మునీశ్వరయ్య దంపతుల ఆధ్వర్యంలో సన్మానం చేసి జ్ఞాపికతో సత్కరించారు.. అదేవిధంగా ఆరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులను సమీకరించి ఈ కార్యక్రమం నిర్వహణకు కృషి చేసిన వ్యాయామ దర్శకులు బందిల కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.అనంతరం ఎంఈవోలు సరస్వతి, గున్నయ్య ఆరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులను కూడా సన్మానించారు.. ఇదే స్ఫూర్తిగా వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేం దుకు కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయులు రమణయ్య (వరదయ్యపాలెం), మొహిద్దీన్ (గోవర్ధనపురం), ముని సుబ్రహ్మణ్యం (పాండూరు), రవీంద్రారెడ్డి (కారిపాకం), మాధవయ్య,(సంతవేలూరు), జయసుధ (బత్తులవళ్ళం) ప్రతిన పూనారు.. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులను ప్రోత్సహించేలా చికెన్ స్టాల్ అధినేత మునీశ్వరయ్య సేవదృక్పథం అభినందనీయం అని ప్రధానోపాధ్యాయులు అందరూ కలిసి మునీశ్వరయ్య దంపతులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు..

# మే 16 జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా బ్యానర్ ఆవిష్కరణ



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి, మే నెల 16వ తేదీ జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని డెంగ్యూ వ్యాధి నివారణ, నియంత్రణకు సంబంధించిన అవగాహన బ్యానర్ను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గారు కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్,మానిటరింగ్ సెల్ వైద్యాధికారి డాక్టర్ అభిజ్ఞ,సబ్ యూనిట్ అధికారులు, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# పోలయ్య గుంటలు విద్యుత్ పెచ్చుతగ్గులు నివారించండి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, నెల్లూరు జిల్లా గూడూరు రెండో పట్నం ఇందిరానగర్ లోని పోలయ్యగుంట రోడ్డులో నివాసులు విద్యుత్ శాఖ రెండవ పట్టణ ఏఈ గారికి దాదాపు 30 మంది ఏఇకి వినతి పత్రం ఇస్తూ గత ఆరు సంవత్సరాలుగా విద్యుత్తు హెచ్చుతగ్గుల సమస్యలతో మా గృహ వస్తువులు కాలిపోతున్నాయని గత ఆరు సంవత్సరాలు విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయమని ఎన్నోసార్లు విద్యుత్ శాఖ వారికి వినతిపత్రం అందించారు. గత 6 సంవత్సరాలుగా విద్యుత్ శాఖ వారికి విద్యుత్ ట్రాన్స్ఫారం కొత్తది ఏర్పాటు చేయమని ఎన్నోసార్లు వినతి పత్రం అందించామని కానీ విద్యుత్ శాఖ వారి నుండి ఎలాంటి స్పందన రానందున నేడు కొత్తగా వచ్చిన ఏఇ దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆయన స్పందించి ఇందిరా నగర్ లో పోలయ్యగుంట రోడ్ లో ఎక్కడ ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేయాలో సిబ్బందితో వచ్చి పరిశీలించడం జరిగింది త్వరలో ఇక్కడ విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేస్తామని ఏఇ స్థానికులకు హామీ ఇవ్వడం జరిగింది

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎస్పీ తుషార్ డూడి

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

చిత్తూరు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కారం" కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 39 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును



చట్టప్రకారం సమగ్రంగా విచారించి, నిర్ణీత గడువు లోగా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం పోలీసుల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు, చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ వెంకట నారాయణ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.స్వీకరించిన ఫిర్యాదుల్లో చీటింగ్ -- 3, కుటుంబ తగాదాలు -- 6, వేధింపులు -- 2, భూ తగాదాలు -- 13, డబ్బు తగాదాలు -- 5, చిన్న గొడవలు -- 1, పోలీసు సేవలు -- 3, ఆస్తి తగాదాలు -- 6 ఉన్నాయి.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 318 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి-:జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో డి.ఆర్.ఓ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డి.ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్ మాండ్, అనురాధ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ - 185, సెర్ప్ -7, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- 5, హోమ్- 17, పంచాయతీరాజ్- 29, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్- 2, సర్వే అండ్ ల్యాండ్ -17, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ -1,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ -4, రూరల్ వాటర్ సప్లై -2, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ -2, బిసి వెల్ఫేర్ -1, విద్యుత్ శాఖ -5, ఆర్టీసి -1, సివిల్ సప్లై -4, తుడా -5, ఎస్. వి. యూనివర్సిటీ - 2, స్కూల్ ఎడ్యుకేషన్- 7, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ -10,జల వనరుల శాఖ -5, ఆర్ అండ్ బి - 1, టి టి డి -1, ఏ పి ఐ ఐ సి -1, సాంఘిక సంక్షేమ శాఖ- 1, అటవీ శాఖ -1, విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ -1, సమగ్ర శిక్ష అభయాన్ -1, 318 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.





# శ్రీరామరక్ష కుటీరం నందు నేటి నుండి అనుమతి జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, శ్రీరామరక్ష - సర్వజగద్రక్ష 56వ శ్రీహనుమజ్జయంత్యుత్సవములు 2026 సం॥ మే నెల 11, 12, 13వ తేదీలలో గూడూరు మాళవ్యానగర్‌లోని శ్రీరామరక్షా కుటీరము (కీ॥శే॥ శ్రీరామరక్షా పున్నారావు దంపతుల స్వగృహము) నందు జరుగును. కావున భక్తులెల్లరు విచ్చేసి, కార్యక్రమమును జయప్రదము చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులగుదురని కోరుచున్నాము. 11-05-2026 సోమవారము ఉదయం 6-00 గం॥లకు అంకురారోపణము, కలశస్థాపన, గోపూజ, శ్రీరామరక్షా దంపతుల, గురుదేవుల, మాతాపితరుల, సుమంగళుల పూజలు సా॥ 6-00 గం॥లకు విష్ణు సహస్రనామ పారాయణం తదుపరి శ్రీ సీతారామకళ్యాణం 12-05-2026 మంగళవారము శ్రీ హనుమజ్జయంతి పర్వదినం ఉదయం 8-00 గం॥లకు అష్టోత్తర శతసహస్ర నాగవల్లీదళ -(తమలపాకులు) లిసామూహికార్చనలు సా॥ 6-00 గం॥లకు విష్ణుసహస్ర నామ పారాయణం తదుపరి శ్రీరామపట్టాభిషేకము, పుష్పయాగం. 13-05-2026 బుధవారము ఉ॥8-00 గం॥కు శ్రీ సువర్చలాంజనేయ కళ్యాణం తదుపరి పూర్ణాహుతి, కలశోద్వాసన. సా॥ 7-00 గం॥లకు శ్రీ జి.కె. గురుగుహ ఆధ్వర్యవములో నాట్యగణపతి నాట్యాలయం, నాట్యాచారిణి లిశ్రీమతి పసుపులేటి శశికళ వారి శిష్య బృందముచే నృత్య ప్రదర్శన తేది 12-05-2026 న జరుగనున్న సామూహిక నాగవల్లీదళార్చనలో పాల్గొనదలచిన భక్తులు 09-05-2026 తేదీలోగా సంఘము వారిచే నిర్ణయింపబడిన పైకమును ప్రత్యేక కౌంటర్ నందు చెల్లించి పేరు నమోదు పరచుకొనవలెను. పూజకు అవసరమగు సామాగ్రినంతటిని మరియు స్వామి వారి పటమును సంఘము వారిచే ఏర్పాటుచేయబడును. పూజకు కూర్చొన దలచిన భక్తులు ఉదయం 8-00గం॥లు॥కు వారికి కేటాయింప బడిన సీట్లలో కూర్చొని సకాలంలో పూజ జరుపుటకు సంఘం వారికి సహకరించ ప్రార్థన.

దయచేసి దాతలు వీరి యొక్క గోత్రము, నామధేయము, చిరునామా మరియు చందాల వివరాలను క్రింది వాట్సప్ నెంబరుకు పంపవలసినదిగ కోరుచున్నాము.

# రాజన్న ఫౌండేషన్‌కు జాతీయ స్థాయి "బెస్ట్ రూరల్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ ఆఫ్ ది ఇయర్ - 2026" అవార్డు లభించింది

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



గ్రామీణ ప్రాంతాల్లో విద్య , నైపుణ్యాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న రాజన్న ఫౌండేషన్ కు జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక గౌరవం లభించింది. న్యూఢిల్లీ లోని హయత్ సెంట్రిక్ హోటల్‌లో సోమవారం నిర్వహించిన గ్లోబల్ సి ఎస్ ర్ ఢ ఇ ఎస్ జి సమ్మిట్ అండ్ అవార్డ్స్ -- 2026 కార్యక్రమంలో "బెస్ట్ రూరల్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ ఆఫ్ ది ఇయర్ -- 2026 (ఎడ్యుకేషన్ ఢ స్కిల్ డెవలప్‌మెంట్)" అవార్డును స్పెషల్ ఇంపాక్ట్ అవార్డ్స్ విభాగంలో రాజన్న ఫౌండేషన్ దక్కింది. ఈ కార్యక్రమాన్ని మార్కెటింగ్ అండ్ బ్రాండ్ హెనాకోస్ సంస్థ నిర్వహించింది.ఈ అవార్డును రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు ప్రముఖ సేవాభావి శ్రీ వేద్ భూషణ్ సమక్షంలో ప్రదానం చేయగా, రాజన్న ఫౌండేషన్ తరఫున హెడ్ సతీష్ రాళ్లపల్లి స్వీకరించారు. ఈ సందర్భంగా రాజన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ మరియు ఆత్మవిశ్వాసాన్ని అందించడం ద్వారా వారి జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో రాజన్న ఫౌండేషన్ పనిచేస్తోంది. ఈ అవార్డు మా బృందం చేస్తున్న అంకితభావంతో కూడిన సేవలకు జాతీయ స్థాయిలో వచ్చిన గుర్తింపు. భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో సేవలను అందించేందుకు ఇది మాకు ప్రేరణగా నిలుస్తుంది. అని పేర్కొన్నారు. అమర రాజా గ్రూప్స్ చైర్మన్ గల్లా జయదేవ్ మాట్లాడుతూ, సమగ్రసమాజ అభివృద్ధి అనేది కేవలం కార్పొరేట్ బాధ్యత మాత్రమే కాదు, అది ఒక దీర్ఘకాలిక కట్టుబాటు. గ్రామీణ యువతకు విద్య మరియు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చు. రాజన్న ఫౌండేషన్ చేస్తున్న సేవలు వేలాది కుటుంబాల్లో ఆశలను నింపుతున్నాయన్నారు. ఈ జాతీయ అవార్డు సంస్థ చేస్తున్న సేవలకు నిదర్శనం అని తెలిపారు.గ్రామీణ యువతకు విద్య, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాజన్న ఫౌండేషన్ చేస్తున్న కృషి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకోవడం విశేషమని తెలిపారు.

# రాత్రిపూట రాగి వైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న 7 మంది అరెస్ట్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



తిరుపతి జిల్లా గాజులమండ్యం( రూరల్) పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రిపూట రాగి వైర్లు, కాపర్ సామగ్రి దొంగతనాలకు పాల్పడుతున్న 7 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాస్ పర్యవేక్షణలో, రేణిగుంట డీఎస్పీ వై.శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో రేణిగుంట రూరల్ సీఐ ఎం.మంజునాథ్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బృందం ఈ కేసును ఛేదించింది. ఎర్రమరెడ్డిపాలెం ఇండస్ట్రియల్ ఏరియాలోని ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కంపెనీలో ఇటీవల రాగి వైర్లు, కాపర్ బస్ బార్లు చోరీ జరిగిన ఘటనపై కేసు నమోదు చేశారు.సీసీటీవీ ఫుటేజ్,టోల్ ప్లాజా వివరాలు,సాంకేతిక ఆధారాల సహాయంతో తమిళనాడుకు చెందిన 7 మందిని గుర్తించి తిరుపతిలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు దొంగతనం చేసిన సొత్తును అమ్ముకొని, మళ్లీ చోరీలకు పాల్పడేందుకు వచ్చినట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతోంది. కేసును ఛేదించిన గాజులమండ్యం పోలీస్ సిబ్బందిని అధికారులు అభినందించారు.

# అంజిమేడు అంగన్వాడి సెంటర్ నందు కిశోర వికాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ఈరోజు రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్టులోని ఏర్పేడు మండలం అంజిమేడు అంగన్వాడి నందు సిడిపిఓ కృష్ణవేణి ఆదేశాల మేరకు కిశోర వికాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది మే నెల 1 వా తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు ప్రతి మంగళవారం శుక్రవారం బాలికలతో సమావేశం నిర్వహించడం జరుగుతుంది . ఇందులో వారికి విద్య యొక్క ప్రాముఖ్యత వ్యక్తిగత పరిశుభ్రత జీవన నైపుణ్యాలు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఆరోగ్యవేల మరియు అనీమియా పై అవగాహన కల్పించడం జరిగింది రక్తహీనత కిషోర్ బాలికల ఆరోగ్య సమస్యల గురించి మాట్లాడడం జరిగింది మరి ముఖ్యంగా ఈ వయసులో పిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించడం జరిగింది ఈ సమావేశంలో ప్రగతి సంస్థ నుండి మండల కోఆర్డినేటర్ జి శిరీష సిఓ మురగయ్య అంగన్వాడి వర్కర్ స్వర్ణలత మరియు అంగన్వాడి హెల్పర్ ఏఎన్ఎం జ్యోతి కిషోర్ వికాసం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# జిల్లాలో ప్రతి చెరువుకు సంబంధించిన సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలి

## ఎక్కువ ఆయకట్టు ఉన్న చెరువులు మొదట ప్రాధాన్య ఇచ్చి జలధార కార్యక్రమాలు చేపట్టాలి-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:జిల్లాలో జలధార – నీటి భద్రత కింద చేపడుతున్న పనుల వలన భూ గర్భ నీటి మట్టం పెంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు, సోమవారం స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పలమనేరు నియోజకవర్గానికి సంబంధించి జలధార కార్యక్రమ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3106 చెరువులు ఉన్నాయని ప్రతి చెరువు సంబంధించిన సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు, ప్రతి మండలంలో ఉన్న అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పరిశీలించి, వాటికి సంబంధించిన ఫీడర్ కాలువలను పూర్తిగా పునరుద్ధరించారా లేదా అనే విషయం పై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. గత ఆరు నెలల్లో భూగర్భ జలాలు సుమారు ఆరు మీటర్ల వరకు తగ్గిన నేపథ్యంలో రాబోయే నెలల్లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు జలధార జలహారతి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఫీడర్ కాలువల పునరుద్ధరణ పనులను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద శ్రామికుల ద్వారా చేపట్టాలని, శ్రామికులు పని చేయలేని ప్రాంతాల్లో ప్రత్యేక టీఆర్-27 నిధులతో యంత్రాల సహాయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా చాలా మండలాల్లో పనులు సంతృప్తికరంగా సాగుతున్నాయని, ఇంకా కొన్ని మండలాల్లో భూ సమస్యలను గుర్తించారు. పెద్దపంజాణి, పలమనేర్, వీకోట, బైరెడ్డిపల్లి, గంగవరం మండలాలలో చెరువులపై ఆరా తీశారు, ప్రతి చెరువు ఎంత విస్తీర్ణం కలిగి ఉన్నది, ఎన్ని ఎకరాలు ఆయుకట్టు ఉన్నది, సమగ్ర సమాచారం కలిగి ఉండాలని ఆదేశించారు వచ్చే సమావేశంలో సమగ్ర నివేదికలతో సంబంధించిన ప్రతి ఒక్క అధికారి హాజరు కావాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో డ్వామా పిడి రవికుమార్, ఎస్ ఈ ఇరిగేషన్ వెంకటేశ్వర రాజు, డిడి గ్రౌండ్ వాటర్ గోవర్ధన్, ఎంపీడీవోలు, డ్వామా ఏపీడి లు, డ్వామా ఏపీవోలు, ఇరిగేషన్ ఏఈలు, పలమనేరు నియోజకవర్గం సంబంధించిన ఆయా మండలాల సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# క్రింది స్థాయి నాయకుల అభిప్రాయాలను ఆలకించండి

- దిక్కు ముక్కు లేని వారిలాగా మమ్ములను వదిలేశారు
- అభిమాన నాయకునితో చిన్నపాటి సమావేశం వెయ్యి ఏనుగుల బలాన్ని ఇస్తుంది
- పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

సువిశాల తెలుగుదేశం పార్టీ కుటుంబంలోని క్రింది స్థాయి నాయకుల అభిప్రాయాలను ఆలకించే ప్రయత్నాలను పార్టీ అధినాయకులు, ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విరివిగా చేపట్టాలని, టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం అయినా విలేకరులతో మాట్లాడుతూ నాయకులతో నిర్వహించే చిన్నపాటి సమావేశం పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇస్తుందని ఆయన అన్నారు.సోమవారం నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా తన అభిప్రాయాలను మీడియా ద్వారా పంచుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నివాసానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచ్చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూనే పార్టీ కార్యకర్తలు, క్షేత్రస్థాయి నాయకుల ఆవేదనను ఆయనవీడియో సందేశం ద్వారా తెలియజేశా రు.ప్రధాని మోదీ,చంద్రబాబు నాయుడు నివాసానికి రావడం పట్ల కోట్లాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు పండుగలా భావించారని ఆయన అన్నారు.ఇది టీడీపీ కుటుంబానికి దక్కిన అరుదైన గౌరవమని ఆయన కొనియాడారు.పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తు న్నా,క్షేత్రస్థాయిలో కష్టపడిన సీనియర్ నాయకుల ను అధిష్టానం పిలిచి మాట్లాడకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమను పిలిచి మాట్లాడిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇప్పుడు కూడా అదే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.?కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా సాధారణ సమయంలో కూడా కష్టపడి పనిచేసిన వారి అభిప్రాయాలను వినాలని, అలా చేస్తే సమాజంలో తమకు గౌరవం పెరుగుతుందని ఆయన అన్నారు.కేవలం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తోనే కాకుండా,ప్రతి నియోజకవర్గం నుండి 30-40 మంది సీనియర్ నాయకులను పిలిపించి మాట్లాడాలని చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులకు విజ్ఞప్తి చేశారు.అధినేతతో మాట్లాడటం తమకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. నాయకులను పిలిపించి మాట్లాడితే వారికి ప్రత్యేక గుర్తింపు రావడంతో ఎంతటి కష్టమైనా పనినైనా విజయాన్ని సాధించుకునే వచ్చేందుకు కృషి చేస్తారన్నారు. కానీ మమ్మలను దుక్కుముక్కు లేని వారిలాగా వదిలేయడం జరిగిందన్నారు.పదవుల కంటే గుర్తింపు ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టీడీపీ కార్యకర్తల మనోగతాన్ని తాను వినిపిస్తున్నానని ఆయన అన్నారు.

# ద్విచక్రవహనాన్ని ఢీకొన్న బొలెరో వాహనం.. యువకుడు మృతి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల కదిరి రోడ్డులో ఎస్సీ ఎస్సార్ ఫంక్షన్ హాల్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని అరటికాయల బొలెరో వాహనం ఢీకొనడంతో గిద్దలూరు భరత్ (20 )అనే యువకుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది .పోలీసుల కథనం మేరకు వెలమ వారిపల్లెకు చెందిన గిద్దలూరు భరత్, పులివెందుల ఇస్లాంపురం కు చెందిన ఆసిఫ్ లు ఏపీ 40 కే డబ్ల్యూ 9793 ద్విచక్ర వాహనంలో వెలమవారి పల్లెకు వెళుతుండగా కదిరి రోడ్డు ఎస్సీ ఎస్సార్ కళ్యాణమండపం సమీపంలో ఉన్న కాలువ వద్దకు రాగానే కదిరి వైపు నుంచి పులివెందుల వైపుకు అతి వేగంగా వస్తున్న ఏపీ 39 యు ఎం 2011 నంబరుగల బొలెరో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో భరత్ కు తలకు తీవ్ర గాయాలయ్యా యి. ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జయింది. ఈ విషయం గమనించిన స్థానికులు గాయపడిన యువకులను ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. భరత్ ను పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు.ఈ ప్రమాదంలో ఆసిఫ్ స్వల్ప గాయాల తో బయటపడ్డాడు. యువకుడి మృతితో వెలమ వారిపల్లెలో విషాదం చోటుచేసుకుంది. మృతి చెందిన భరత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.భరత్ సోదరుడు శివ శశాంక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**యువకుడి ప్రాణం తీసిన బొలెరో అతివేగం :** బొలెరో వాహనం డ్రైవర్ అతి వేగంగా నడపడం వల్లనే భరత్ అనే యువకుడు మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. అతివేగం ప్రమాదకరమని ట్రాఫిక్ పోలీసులు, అధికారులు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించినప్పటికీ అతివేగంతో వాహనాలు నడపడం వల్ల ఎన్నో ప్రమాదాలు గాలిలో కలిసి పోతున్నాయి. అతివేగంగా నడిపే వాహన దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# (హెచ్, పి ,వి) వాక్సినేషన్ పై, అవగాహన కల్పించిన మండల వైద్యఅధికారి

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు (హె, పి,వి) (హ్యూమన్ పాపిల్లోమావైరస్) వాక్సినేషన్ గురించి రేణిగుంటలోని వేణుగోపాలపురం వీధులలో ఇంటింటికి తిరుగుతూ రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన ఆడపిల్లలకు ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ హెల్త్ సూపర్వైజర్ కామరాజు (హెచ్ పి బి) వ్యాక్సిన్ ప్రధానంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ను, జననేంద్రియ మొటిమలను మాత్రమే కాకుండా ఇతర (హెచ్, పి)వైరస్ సంబంధిత క్యాన్సర్లను కూడా నివారిస్తుందని అవగాహన కల్పించారు.ఆడపిల్లలు వివాహం తర్వాత ముఖ్యంగా లైంగికంగా చురుగ్గా మారకముందే 14,15 ఏళ్ల వయసులోనే (హెచ్ ,పి ,వి)వాక్సిన్ వేయించు కుంటే మంచిదని హెల్త్ సూపర్వైజర్ తెలిపారు.ఈ వాక్సిన్ ప్రభావవంతంగా పనిచేస్తుందని, దుష్ప్రభావాలు చాలా తక్కువని,ఉన్నా అవి తాత్కాలికమేనన్నారు. (హెచ్, పి ,వి) వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్‌కు కారణమయ్యే పలు హ్యూమన్ పాపిల్లోమా వైరస్ రకాలను నిలువరించి గర్భాశయ ముఖద్వారం కాన్సర్ మాత్రమే కాకుండా ఇతర యోని,వల్వా,పాయువు ( ఆనల్) మరియు గొంతు క్యాన్సర్ల నుండి కూడా రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు.లైంగిక సంక్రమణ ద్వారా వైరస్ సోకకుండా,ముందుగానే రక్షణ కల్పించేదే ఈ (హెచ్ ,పి ,వి) వాక్సిన్.ఇది చికిత్స కాదని నివారణ కోసం మాత్రమేనని (హెచ్, పి, వి) ఎన్వ్యాక్సిన్ సురక్షితమైనది, పెద్దగా తీవ్రమైన దుష్ప్రభావాలు లేనిదని, సాధారణంగా సూది వేసిన చోట నొప్పి,వాపు,దురద, ఎరుపుదనం ఉండవచ్చని, తేలిక పాటి జ్వరం,వికారం, తలనొప్పి,మైకం,కళ్ళు తిరగడం,ఇవన్నీ అరుదుగా కొందరిలోనేనని భయం వద్దని పేర్కొన్నారు.అందుకే అలాంటివాటికోసం టీకా తర్వాత 15 నిమిషాలు విశ్రాంతి తీసుకోవడం మంచిదని సూచించారు. ( హెచ్, పి ,వి)టీకా తీసుకున్నంత మాత్రాన పీరియడ్స్ (ఋతుచక్రం) ప్రభావితం కాదని ప్రజలనుంచి వచ్చిన ప్రశ్నలకు జవాబులు ఇస్తూ అనుమానాలను నివృత్తి చేస్తూ ఇంటింటికి తిరుగుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు, ఆశాకార్యకర్త లక్ష్మీప్రసన్న ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని సౌకర్యాలతో ఆటోనగర్ ఏర్పాటు ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు మండలం దివి పాలెం సమీపంలో 75 ఎకరాల్లో ఆటోనగర్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రోడ్లు డ్రైన్లు కాలువలు నిర్మించడం జరిగిందని నూతనంగా 11 కెవి విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేస్తున్నామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు... గూడూరు దివి పాలెం సమీపంలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆటో నగర్



లో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పర్యటించారు నూతనంగా నిర్మిస్తున్న 11 కెవి విద్యుత్ లైన్ మరియు ఎల్ఇడి లైట్ల ఏర్పాటు కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు . ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ 75 ఎకరాల్లో ఆటోనగర్ ఏర్పా టు చేస్తున్నామని ఇప్పటికే 107 మందికి షాపులు కేటాయించడం జరిగిందని తెలిపారు అలాగే ఆటో నగర్ లో అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని త్వరలోనే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని అలాగే నీటి సమస్య చిల్లకూరు హైవే నుండి రోడ్డు గురించి తెలియజేశారని సంబంధిత మంత్రులతో మాట్లాడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి అధికారులు నాయకులు పాల్గొన్నారు



# సమ్మర్ క్యాంపును సందర్శించిన గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్



ప్రజాభూమి,పులివెందుల

గ్రంథాలయం లో జరుగుతున్న సమ్మర్ క్యాంపు ను జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు దాసరి భాను ప్రకాష్ సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన చిత్ర లేఖనం లు పరిశీలించి వారికి తగు సూచనలు ఇచ్చారు. సమ్మర్ క్యాంపు లో విద్యార్థులు కు గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి, డ్రాయింగ్ పుస్తకాలు, రంగు పెన్సిల్ లు అందజేశారు. తదనంతరం విద్యార్థులు కు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి, లైబ్రరీ హెల్పర్ లక్ష్మీ నరసమ్మ, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘ స్థలం అమ్మకానికి యత్నం

## -మాజీ అధ్యక్షుడిపై సంఘ నాయకుల ఆరోపణలు

## -సంఘ స్థలాన్ని ఎవరూ కొనొద్దు అంటూ విజ్ఞప్తి




ప్రజాభూమి,
హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని శ్రీకంఠపురం గ్రామ పొలం ప్రాంతంలో ఎస్‌డీజీఎస్ కళాశాల సమీపంలోని సర్వే నంబర్ 311-2లో ఉన్న బ్రాహ్మణ సంఘానికి చెందిన స్థలాన్ని విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ సోమవారం హిందూపురం ప్రెస్‌క్లబ్‌లో బ్రాహ్మణ సంఘ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, బ్రాహ్మణ సంఘ అభివృద్ధి కోసం భాస్కరమూర్తి అనే దాత తన ఆధీనంలో ఉన్న 30 సెంట్ల స్థలాన్ని సంఘానికి దానం చేశారని తెలిపారు. అయితే సంఘ మాజీ అధ్యక్షులు విద్యాసాగర్ ఆ స్థలాన్ని అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. విద్యాసాగర్ అధ్యక్ష పదవీకాలం 2018తో ముగిసిపోయిందని, అయినప్పటికీ ఇప్పటికీ తానే అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ సంఘ ఆస్తులపై నిర్ణయాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సంఘానికి చెందిన స్థలంపై పూర్తి హక్కులు బ్రాహ్మణ సంఘానికే ఉన్నాయని, వ్యక్తిగతంగా ఎవరికీ ఆ స్థలాన్ని విక్రయించే అధికారం లేదని స్పష్టం చేశారు. వివాదాస్పద స్థలాన్ని ఎవరూ కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘ నాయకులు కల్లూరు ఆదినారాయణ, రంగారావు, ఆదినారాయణరావు, మురళీ దేశాయి విజయ్‌కుమార్, కొటిపి నాగేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్, నాగరాజు, మారుతీరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఖత్నా (సున్నితి, వడుగులు) కార్యక్రమం రెండవ రోడ్డు మసీదు వద్ద నిర్వహణ



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

గుల్సన్ ఏ మౌల ఆల్ ఖిద్మత్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ఖత్నా (సున్నితి, వడుగులు) కార్యక్రమం రెండవ రోడ్డు మసీదు వద్ద ఆదివారం నిర్వహించారు. దాదాపు 20 మంది వరకు చిన్న పిల్లలు పాల్గొన్నారు. సున్నితి చేయించుకున్న పిల్లలకు ఒక కేజీ కొబ్బెర, ఒక కేజీ బెల్లం, ఒక కేజీ గోధుమపిండి, కొబ్బరినూనె, నెయ్యి మొదలగునవి ఆ సంస్థ వారు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాదా పాలి క్లినిక్ బహావుద్దీన్ మసీదు ప్రక్కన రెండవ రోడ్డు అనంతపురం. కమిటీ సభ్యులు హాజీ మెహబూబ్ భాష, హాజి మహమ్మద్ షఫీ, అబూబకర్, గైబున్ని, నూర్ మహమ్మద్ అలీమా గ్రానైట్ ధర్మవరం, దాదా, ఆసిఫ్, జలీల్, హరుణ్, వహాబ్, దాదా కలందర్, కుల్లాయి, రియాజ్, రఫీ, డి రాజా హొన్నూర్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వేగంతో వెళ్తున్న కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై కేసుల నమోదు.



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

వివిధ ప్రాంతాల నుండి తిరుపతికి వస్తున్న కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులలో అమర్చిన స్పీడ్ లిమిటింగ్ డివైస్ సక్రమంగా పనిచేస్తుందో లేదో జిల్లా రవాణాశాఖ అధికారులు ప్రత్యేకంగా గమనిస్తున్నారు. అనుమానాస్పద వాహనాలను జిల్లాలోని ఆటోమేటిక్ టెస్ట్ స్టేషన్‌కు తరలించి సాంకేతిక పరీక్షలు నిర్వహించిన అనంతరం, అవసరమైతే వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నారు. స్పీడ్ లిమిటింగ్ డివైస్ అనేది వాహన గరిష్ట వేగం నియంత్రించే ముఖ్యమైన ఎలక్ట్రానిక్ పరికరం. ఇది సెన్సార్లు మరియు ఇంజిన్ కంప్యూటర్‌తో అనుసంధానమై పనిచేస్తూ, చట్టబద్ధమైన వేగ పరిమితిని మించకుండా నిరోధిస్తుంది. డ్రైవర్ అతివేగంగా నడపాలనుకున్న సందర్భాల్లో కూడా ఈ పరికరం వేగాన్ని నియంత్రిస్తుంది.అయితే కొంతమంది వాహన యజమానులు లేదా నిర్వాహకులు ఈ పరికరంలోని సాంకేతిక వ్యవస్థను అనధికారికంగా టెంపర్ చేయడం వలన వాహనాలు అతివేగంతో ప్రయాణిస్తున్నట్లు గుర్తించబడింది.ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుండి తిరుపతికి వచ్చిన ఇటువంటి రెండు కాంట్రాక్ట్ క్యారేజ్ వాహనాలను మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు వనం వెంకటసుబ్రహ్మణ్యం మోహన్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా త్రైమాసిక పన్నులు చెల్లించని ఒక టిప్పర్ వాహనాన్ని కూడా స్వాధీనం పరచడం జరిగింది. ఈ వాహనాలపై సుమారు రూ.50,000/- అపరాధ రుసుము మరియు పన్నులు విధించబడినవి. ప్రయాణికుల భద్రతకు భంగం కలిగే విధంగా కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులు అతివేగంతో నడిపితే, ఇటువంటి వాహనాలపై తనిఖీలు మరింత ఉధృతం చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణాశాఖ అధికారి ఒ వాహన తనిఖీ అధికారి శ్రీ కొర్రపాటి మురళీమోహన్ హెచ్చరించారు.

# గాజుల మండ్యం సర్కిల్ వద్ద టమోటా లోడ్ లారీ బోల్తా



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి నుంచి నాయుడుపేటకు టమోటా లోడ్‌తో వెళ్తున్న మినీ ఈచర్ లారీ గాజుల మండ్యం సర్కిల్ వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా, స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదం కారణంగా కొంతసేపు రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.ప్రమాదానికి అధిక వేగం లేదా మలుపు వద్ద నియంత్రణ కోల్పోవడమే కారణమై ఉండవచ్చని భావిస్తున్నారు.

# ఆలయాల పునఃప్రతిష్ఠ కార్యక్రమాలలో పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం గ్రామంలోని సీతారామ దేవస్థాన పునః ప్రతిష్ట కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వైయస్ మనోహర్ రెడ్డి లు సోమవారం పాల్గొన్నా రు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికి దుశ్యాలు వాల తో, పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఆంజనేయ స్వామి దేవాల యంలో ఆంజనేయస్వామికి ఎంపీ అవినాష్ రెడ్డి వైయస్ మనోహర్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికే ప్రత్యేక పూజలు చేయించారు. ఆంజనేయ స్వామికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా పాలభిషేకాన్ని చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందుగా వేద పండితులు తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజా కార్యక్రమా లు నిర్వహించారు. అంతకుముందుగా వేద పండితులు వారిని అక్షింతలు జల్లి దీవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, వీరారెడ్డి, కమిటీ సభ్యులు, ఆలయ నిర్వహాలు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత : మంత్రి సత్య కుమార్ యాదవ్

**రూ. 40 లక్షలతో నిర్మించిన రావివారి పాలెం పీహెచ్‌సీ భవనం ప్రారంభం**

**గత పాలకుల నిర్లక్ష్యం వీడి.. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు**

**రూ. 1,200 కోట్లతో 4,500 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల నిర్మాణం**

**వైద్యారోగ్య శాఖ మంత్రి సమక్షంలో పీహెచ్‌సీ నూతన భవన ప్రారంభోత్సవం**





ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారోగ్య వ్యవస్థను ప్రక్షాళన చేయడమే కాకుండా, పేదలకు నాణ్యమైన వైద్యాన్ని వారి ఇంటి ముంగిటకే చేర్చడమే ల క్ష్యంగా పనిచేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. సోమవారం మధ్యా హ్నం మోపిదేవి మండలం రావివారిపాలెం గ్రా మంలో రూ. 40 లక్షల వ్యయంతో నూత నంగా నిర్మిం చిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) మొద టి అంతస్తు భవనాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండ లి బుద్ధ ప్రసాద్ గారితో కలిసి ఆయన ప్రారం భించారు.గత ప్రభుత్వ వైఫల్యా లపై ధ్వజంఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గత ప్రభు త్వం కేంద్ర నిధులు అందుతున్నా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల నిర్మాణాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఐదేళ్లలో కేవలం 3,105 మందిర్లను మాత్రమే నిర్మించి ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టారని మండిపడ్డారు.

దీనికి భిన్నంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే రూ. 1,200 కోట్ల వ్యయంతో 4,500 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోందని వెల్లడిం చారు. వైద్య రంగంలో కీలక సంస్కరణలు - గణాంకాలు మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు:నూతన పీహెచ్‌సీలు గత ప్రభుత్వం జీవోలకే పరిమితం చేసిన 88 పీహెచ్‌సీలకు అదనంగా మరో 12 కలిపి, మొత్తం 100 పీహెచ్‌సీలకు రూ. 195 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించాం.ఆయుష్ వ్యవస్థ బలోపేతం: నేషనల్ ఆయుష్ మిషన్ కింద రూ. 350 కోట్లతో రెండు ఆయుర్వేద, ఒక యునాని, ఒక నేచురోపతి మెడికల్ కాలేజీలను మంజూరు చేశాం.

గత రెండే ళ్లలో రికార్డు స్థాయిలో 8,600 మంది వైద్య సిబ్బందిని నియమించి ఆస్పత్రుల్లో ఖాళీలను భర్తీ చేశాం. 17 టీచింగ్ ఆస్పత్రులను పటిష్ట పరచడం తో పాటు, చల్లపల్లి వంటి సీహెచ్‌సీలలో డెంటల్ చైర్లు, ఆపరేషన్ థియేటర్ పరికరాలు, మార్చురీ ఫ్రీజర్లను అందుబాటులోకి తెచ్చాం.ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది. దీనికి నిదర్శనం ఓపీ, ఐపీ సంఖ్యలు పెరగడమే. వైద్యు లు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు అని సత్య కుమార్ యాదవ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తెలిపారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో పాటు ఇంచార్జి డిఎంహెచ్వో డాక్టర్ ప్రేమ్ చంద్, తహసిల్దార్ హరిహరనాథ్, ఎంపీడీవో స్వర్ణ భారతి, జడ్పిటిసి సభ్యుడు మల్లికార్జునరావు, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ ఏ. అనిల్ కుమార్, డాక్టర్ బి. లక్ష్మీనాథ్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# మత్స్యకార భృతి రూ. 20 వేలకు పెంపు లబ్ధిదారుల జాబితా పరిశీలన

మచిలీపట్నం/ప్రజాభూమి రూరల్

కృష్ణాజిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ సోమవారం పెద్ద కానూరు గ్రామంలో పర్యటించారు. స్థానిక రామాలయం వద్ద మత్స్యకార సేవ పథకానికి సంబంధించిన లబ్ధిదారుల జాబితాను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ నెలలో రిజిస్ట్రేషన్ పూర్తయిన బోటు యజమానులకు రిజిస్ట్రేషన్ పట్టాలను పంపిణీ చేశారు.గతంలో రూ. 10,000గా ఉన్న వేట నిషేధ భృతిని, కూటమి ప్రభుత్వం తన మేనిఫెస్టో హామీ ప్రకారం రూ. 20,000లకు పెంచింది. నేరుగా ఖాతాల్లోకి: ఈ నెల 19వ తేదీన అర్హులైన మత్స్యకారుల ఖాతాల్లో రూ. 20,000 జమ చేయనున్నారు.గ్రామంలో 107 బోటు యజమానులు, మొత్తం 626 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరందరూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తక్షణమే ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని, బ్యాంక్ ఖాతాలను యాక్టివ్‌గా ఉంచుకోవాలని సూచించారు.పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో పీత రాము, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, మోపిదేవి కృష్ణా మూర్తి, పీత వాకలయ్య, బొమ్మిడి లక్ష్మణ రావు, పీత ఏడుకొండలు, చెక్క రామయ్య, చెక్క రామారావు, బలగం రవి, బొమ్మిడి రమేష్, ఒడుగు శ్రీనివాస్, చెక్క కిరణ్, చెక్క శివ, చెక్క శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లమూడి గ్రామంలో శ్రీ భూలోక మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు గరికిపాటి శివ



ప్రజాభూమి పెడన

పెడన మండలం కాకర్లమూడి గ్రామంలో శ్రీ భూలోక మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి జనసేన నాయకులు గరికిపాటి శివ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుడి కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభి క్షంగా, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాం క్షించారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు బందర్ తాలూకా ఎస్సై జి. రమేష్



మచిలీపట్నం/ప్రజాభూమి క్రైమ్ ప్రతినిధి

రోడ్డు నిబంధనలు అతిక్రమించి, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. బందర్ తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో భాగంగా, మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురు (6) వ్యక్తుల ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోర్టు తీర్పు - భారీ జరిమానాబందర్ తాలూకా ఎస్సై జి. రమేష్ ఆధ్వర్యంలో పట్టుబడిన ఈ ఆరుగురు నిందితులను సోమవారం మచిలీపట్నంలోని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ (ఎక్సైజ్) కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన మెజిస్ట్రేట్ బజ్జరపల్లి లక్ష్మీనారాయణ , నిందితులకు భారీ జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.జరిమానా వివరాలు ఒక్కొక్కరికి రూ. 10,000/- చొప్పున, ఆరుగురికి కలిపి మొత్తం రూ. 60,000/- జరిమానా విధించారు. ఎస్సై హెచ్చరికఈ సందర్భంగా ఎస్సై జి. రమేష్ మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.


# మచిలీపట్నం ప్రగతి పథంలో మరో ముందడుగు

**కేంద్ర కార్యదర్శి ఉమాశంకర్‌తో ఎంపీ వల్లభనేని బాలశౌరి భేటీ**

**గుడివాడ - కంకిపాడు గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టుపై ప్రత్యేక చర్చ**

**బందరు పోర్ట్ కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి వినతి**


**ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తికై బైపాస్ రోడ్ల ప్రతిపాదన**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి తన ప్రయత్నాలను ముమ్మరం చేశా రు. సోమవారం ఢిల్లీలో కేంద్ర రో డ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి ఉమా శంకర్ ( ఐఏఎస్ ) తో ఎంపీ బాలశౌరి మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు.కీలక ప్రాజెక్టులపై ఎంపీ విన్నపంసమావేశంలో భాగంగా ఎంపీ బాలశౌరి ప్రధానంగా ఈ క్రింది అంశాలను కేంద్ర కార్యదర్శి దృష్టికి తీసుకె ళ్లారుగ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్: గుడివాడ – కంకిపాడు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రాం తీయ రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మా ర్పులు వస్తాయని, ప్రజలకు వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని వివరిం చారు. బందరు పోర్ట్ కనెక్టివిటీ ప్రతిష్టాత్మకమైన బందరు పోర్ట్ అభివృద్ధి చెందాలంటే మెరుగైన రోడ్డు కనెక్టివిటీ అత్యవసరమని, దీనివల్ల పారిశ్రామికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎంపీ పేర్కొన్నారు.పట్టణ సమస్యల పరిష్కారం గుడివాడ వంటి పట్టణాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు బైపాస్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, పట్టణ కనెక్టివిటీని మెరుగుపరచాలని కోరారు.సానుకూలంగా స్పందించిన కేంద్రంఎంపీ బాలశౌరి అందజేసిన ప్రతిపాదనలపై కేంద్ర కార్యదర్శి ఉమా శంకర్ సానుకూలంగా స్పందించారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ చూపు తున్న చొరవను అభినందించిన ఆయన.. జాతీయ రహదారుల అభివృద్ధి, పోర్ట్ కనెక్టివిటీ మరియు గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలను త్వరితగతిన పరిశీ లించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మచిలీపట్నం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే నా లక్ష్యం. కేంద్ర ప్రభుత్వం సహకారంతో త్వరలోనే ఈ ప్రాజెక్టులు పట్టాలెక్కుతాయి అని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు.



# అక్షర దీపం వెలిగించే బడిపిలుస్తోంది రథం

**- ప్రచార వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. విద్యా శాఖ, సమగ్రశిక్ష అధికారులతో కలిసి సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో బడి పిలుస్తోంది చైతన్య రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈ చైతన్య రథం ద్వారా జిల్లాలో ఈ నెల 30వ తేదీ వరకు ఒక్కో మండలంలో ఒక్కో రోజు బడి పిలుస్తోంది కార్యక్రమంపై అవగాహన కల్పించడంతో పాటు బడి ఈడు పిల్లలు పాఠశాలలో చేరేలా ఉత్సాహపరచనున్నట్లు తెలిపారు. మండల విద్యాశాఖాధికారితో పాటు స్థానిక అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పాఠశాలల్లో మౌలిక వసతులు, నాణ్యమైన బోధ న అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇందుకు ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలు నిదర్శనమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా పాఠశాలకు పం పించి, వారి భవిష్యత్తును బలంగా నిర్మించాలన్నారు. మన ప్రభుత్వ బడి ప్రత్యేకతలపై ర్యాలీలు వంటి కార్యక్రమాల ద్వారా కూడా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ కార్యక్రమాలను, కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్.రమేష్‌బాబు, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలి ఆస్తిపై కుట్ర

**రికార్డులు తారుమారు చేసి అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారులు**

**ఫోన్ పే ద్వారా లంచం తీసుకున్న పంచాయతీ కార్యదర్శి**

**నకిలీ పత్రాలతో రికార్డుల మాయాజాలంపై కలెక్టర్‌కు బాధితురాలి ఫిర్యాదు**

**న్యాయం చేయాలంటూ చక్రాల కుర్చీపై వచ్చి వేడుకున్న వృద్ధురాలు**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

అండగా ఉండాల్సిన అధికారులే అక్రమార్కులతో చేతులు కలిపితే.. ఇక సామాన్యుల ఆస్తులకు రక్షణ ఎక్కడ? పామర్రులో ఒక దివ్యాంగురాలైన వృద్ధురాలి ఆస్తిని కాజేసేందుకు కొందరు అధికారులు పక్కా స్కెచ్ వేశారు. రికార్డులను మాయం చేసి, ఆమెకున్న ఒక్కగానొక్క ఆధారాన్ని దూరం చేసేందుకు కుట్ర పన్నారు. తనకు జరిగిన ఈ ఘోర అన్యాయంపై బాధితురాలు నందిపాటి మీనాక్షి (78) సోమవారం మచిలీపట్నంలో జరిగిన మీకోసం లో జిల్లా కలెక్టర్‌కు మరియు జిల్లా పంచాయతీ అధికారికి (DPO) ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు.లంచం తీసుకుని.. రికార్డులు మార్చిపామర్రు మండలం కోటిరెడ్డిపేటకు చెందిన మీనాక్షికి నాయనమ్మ తన భర్త కృష్ణారెడ్డి మరణానంతరం ఆయన ఆస్తి సంక్రమిం చింది. ఇంటి పన్ను రికార్డుల్లో తన పేరు నమోదు చేయించుకునేందుకు పామర్రు గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆశ్రయించగా, రూ. 12,000/- ఇంటి పన్ను కట్టాలి ఇలా సాకులు చెప్పి డిమాండ్ చేశారు. దిక్కుతోచని స్థితిలో ఆమె తన న్యాయవాది ద్వారా సదరు కార్యదర్శికి ఫోన్ పే ద్వారా ఆ నగదు చెల్లించారు. నగదు తీసుకున్న కొన్నాళ్లకే ఆమె పేరు రికార్డుల్లోకి ఎక్కింది. అయితే, అక్రమార్కుల నుంచి భారీగా ముడుపులు అందినాయో ఏమో కానీ, తాజాగా ఆమె పేరును తొలగించి వేరొకరి పేరు మీద రికార్డులు మార్చేశారు. నకిలీ పత్రాల బాగోతం బయటపడినా..ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తెచ్చిన నకిలీ పొజిషన్ సర్టిఫికెట్ ఆధారంగా ఈ పేరు మార్చేశామని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. అసలు ఆ సర్టిఫికెట్ నకిలీదని, తాము అలాంటిది ఇవ్వలేదని సాక్షాత్తు ఎమ్మార్వో గారే స్పష్టం చేసినప్పటికీ, పంచాయతీ సిబ్బంది మాత్రం ఆ అక్రమ మార్పును సరిచేయడానికి నిరాకరించడం వెనుక ఉన్న మర్మమేంటని బాధితురాలు ప్రశ్నిస్తున్నారు.చక్రాల కుర్చీపై కలెక్టర్ వద్దకు..రెండు కాళ్లు లేని దివ్యాంగురాలిని అని కూడా చూడకుండా, ఆసరాగా ఎవరూ లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని తన ఆస్తిని కాజేసేందుకు అక్రమార్కులు, పంచాయతీ సిబ్బంది కుమ్మక్కయ్యారని మీనాక్షి కన్నీటిపర్యంతమయ్యారు. సోమవారం తన మనవరాలితో కలిసి చక్రాల కుర్చీపై కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన ఆమె, తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు. "నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై, లంచం తీసుకుని అక్రమాలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. నా ఆస్తిని నా పేరు మీదకే మార్చాలి" అని ఆమె కలెక్టర్‌కు సమర్పించిన అర్జీలో డిమాండ్ చేశారు.అక్రమార్కులకు అండగా నిలుస్తున్న పామర్రు పంచాయతీ అధికారుల తీరుపై జిల్లా ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో, ఆ వృద్ధురాలికి న్యాయం జరుగుతుందో లేదో వేచి చూడాలి.

# ఉజ్వల 2.0 కింద ఆరవై ఆరు మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ..

**అంబారుపేట అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశాం : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



ప్రజాభూమి నందిగామ :

నందిగామ మండలం అంబారుపేట గ్రామం లో సోమవారం నాడు ఉజ్వల 2.0 పథకం కింద ఆరవై ఆరు మంది మహిళా లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాలసౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం,గ్రామీణ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్‌గా అమలవుతున్నాయని పేర్కొన్నారు. అంబారుపేట గ్రామంలో గత రెండేళ్ల కాలంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల కింద రూ.ఇరవై లక్షల వ్య యంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉం చుకొని కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.ఆరవై లక్షలతో ప్రతిపాదనలు పంపించామని వెల్ల డించారు. గ్రామంలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రూ.4.5 కోట్ల వ్య యంతో సబ్ స్టేషన్ నిర్మాణానికి ఇప్పటికే శంకుస్థాపన చేశామని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ క మ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. ఇరవై లక్షల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడిం చారు. ప్రభుత్వం గ్రామాభివృద్ధి, మహిళా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో అంబారుపేట గ్రామ శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థాన కమిటీ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమరావతి అంటేనే ఆర్గనైజ్డ్ అవినీతి.. రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టొద్దు

**చంద్రబాబు ఇల్లు ఏడాదిలో పూర్తి.. అమరావతి పనులు ఎక్కడివక్కడే మాజీ మంత్రి పేర్ని నాని నిప్పులు**



విజయవాడ/ప్రజాభూమి ప్రతినిధి

అమరావతి రాజధాని పేరుతో రాష్ట్రంలో వ్యవస్థీకృత అవినీతి జరుగుతోందని, ఐదు కోట్ల మంది ఏపీ ప్రజల భవిష్యత్తును చంద్రబాబు ప్రభుత్వం తాకట్టు పెడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ధ్వజమెత్తారు. సోమవారం జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన అమరావతి ప్రాజెక్టులోని లొసుగులను, పాలకుల ద్వంద్వ నీతిని ఎండగట్టారు.పేర్ని నాని విమర్శల్లోని ప్రధానాంశాలు:జగన్ ప్రశ్నలకు సమాధానం ఏది? వైఎస్ జగన్ సంధించిన నేరు ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, చంద్రబాబు తన మంత్రులతో తిట్టిస్తూ కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు.బాబు భవనం కోసమే గ్రీన్ బెల్ట్ హైకోర్టు, అసెంబ్లీ పక్కనే చంద్రబాబుకు 5 ఎకరాల ప్లాటు ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. లక్షన్నర చదరపు అడుగుల విస్తీర్ణంలో బాబు ఇల్లు ఏడాదిలోనే పూర్తవుతోందని, కానీ అమరావతి పనులు మాత్రం కదలడం లేదని ఎద్దేవా చేశారు. ఎకరంలో ఇల్లు కడితే జగన్ ది ప్యాలెసా? మరి 5 ఎకరాల్లో బాబు కట్టేది ఏమిటి? అని నిలదీశారు.రైతులపై వివక్ష సీఆర్‌డీఏ నిబంధనలు సామాన్య రైతులకే కానీ బాబు బినామీలకు వర్తించవన్నారు. సామాన్య రైతు తన ప్లాటును సబ్-డివిజన్ చేసుకునే హక్కు కూడా లేదని, కానీ బాబు అనుకూల వర్గానికి మాత్రం వెస్ట్ బైపాస్ పక్కన ప్లాట్లు ఎలా కేటాయించారని ప్రశ్నించారు.బలవంతపు భూసేకరణను సహించం రెండో విడత ల్యాండ్ పూలింగ్‌ను వైఎస్సార్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. రైతులను భయపెట్టి భూములు తీసుకుంటే, మళ్ళీ తమ ప్రభుత్వం రాగానే ఆ భూములను తిరిగి రైతులకు ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు.అద్దాలకు రూ. 2,500 కోట్లా? రాజధాని నిర్మాణంలో అద్దాల కోసమే రూ. 2,500 కోట్లు కేటాయించడం భారీ దోపిడీకి నిదర్శనమన్నారు. ప్రతి ప్రభుత్వ భవనం సీఆర్‌డీఏకి అద్దె కట్టాలనే నిబంధన విడ్డూరంగా ఉందని విమర్శించారు. మావిగన్ రాజధానే మేలుఅమరావతి పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే కంటే.. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాల కలయికతో కూడిన మావిగన్ అభివృద్ధిపై దృష్టి పెట్టడం ఏపీకి సిరులు కురిపిస్తుంది అని పేర్ని నాని సూచించారు.కేంద్ర మంత్రి పెమ్మసాని రైతులను గెటవుట్ అని అవమానించడం దుర్మార్గం. రైతులు కన్నీరు పెట్టిన ఏ రాజ్యమూ బాగుపడదని చంద్రబాబు గుర్తుంచుకోవాలి అని కృష్ణాజిల్లా అధ్యక్షులు మాజీమంత్రి పేర్ని నాని తెలిపారు.


# ఆర్టీవో కార్యాలయంలో దోపిడికి బ్రేకులు లేవా..?

**పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్టీవో ఏజెంట్లు**

ప్రజాభూమి నందిగామ:

నందిగామ ఆర్టీవో కార్యాలయంలో ఏజెంట్ల హవా... ఏజెంట్ల ద్వారా అందుకుంటున్న అవినీతి సొమ్ము. ఏజెంట్ల ద్వారా ఒక్కొక్క అప్లికేషన్ కి ఒక్కొక్క రేటు నిర్ణయించి అవినీతి సొమ్ము అందుకుంటున్నారు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏజెంట్ల ద్వారా ఆన్లైన్ చేపించిన అప్లికేషన్లు ఏజెంట్లే కోడ్( వాట్సాప్, చీటీలు )ద్వారా కార్యాలయంలో ఉన్న సిబ్బందితో అప్రూవల్ చేపిస్తున్నట్లు లబ్ధిదారులు చెప్పుకుంటున్నారు. ఏజెంట్లు ప్రభుత్వ సిబ్బంది ముడుపులను పంచుకుంటున్న వైనం... ఏజెంట్లు నెలవారీగా ఆర్టీవో కార్యాలయంలో ఉన్న సిబ్బందికి ముడుపులు చెల్లిస్తున్నట్లు ఏజెంట్లే బహిరంగంగా చెప్పుకుంటున్నారు.

ఇదే కార్యాలయంలో గతంలో విజయవాడలో రిజెక్ట్ అయిన లైసెన్సులను ఒక అధికారి డ్రైవర్ ద్వారా అక్కడి ఏజెంట్లు రిజెక్ట్ అయినా లైసెన్సులను నందిగామ నుండి అధిక మొత్తంలో వసూలు చేసి లైసెన్సులు మంజూరు చేసిన ఘటన. ఈ విషయంలో జిల్లా అధికారికి అనుమానం వచ్చి ఇక్కడ ఉన్నత అధికారికి సోకాస్ నోటీసు ఇవ్వడం జరిగిందని విశ్వసనీయ సమాచారం దానిపై ఎటువంటి చర్య తీసుకున్నారు లోగోట్టు పెరుమాళ్ళకి ఎరుక.లైసెన్స్ పొం దడానికి వచ్చిన వ్యక్తి దగ్గర వేలిముద్ర వేయడానికి ఒక రేటు సంతకం చేయడానికి ఒక రేటు నిర్ణయించి వసూలు చేస్తున్న సిబ్బంది, లబ్ధిదా రుల దగ్గర డబ్బులు వసూలు చేసి ఎటువంటి రసీదు ఇవ్వకపోవడం గమనార్హం ఆర్టీవో కార్యాలయానికి వెళ్ళామా గోల్మాల్. వచ్చిన వాళ్ళ దగ్గర పిండి పిప్పి చేస్తున్న కార్యాలయం సిబ్బంది.కార్యాలయంలో వెళ్లినప్పుడు మొదటిగా దర్శనమిచ్చే గోడకి అంటించిన నోటీసు.. విలేకరులకి ఎటువంటి యాడ్లు ఇవ్వబడవుఅని .. మరి అదే విధంగా కార్యాలయంలో అవినీతికి తావులేదు అనే నోటీసు బోర్డు ఎందుకు దర్శనం ఇవ్వడం లేదని లైసెన్స్ దారులు ప్రశ్నించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఏజెంట్ల ప్రమేయం హరికట్టి, సామాన్య ప్రజలకు సామాన్యంగా పనులు జరిగే విధంగా చర్యలు తీసుకుంటారని లైసెన్స్ దారులు, వాహనదారులు ఎదురుచూస్తున్నారు.




Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

# అధికారుల పని ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు




- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్
- సీడీపీఓ సుజాత మరణం జిల్లాకు తీరని లోటు
- ఐటీడీఏ సమావేశ హాలులో అధికారుల సంతాపం

**ప్రజాభూమి - రంపచోడవరం**

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు పని ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా విధులు నిర్వహించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ సూచించారు. సోమవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాలులో రాజవొమ్మంగి ఐసీడీఎస్ సీడీపీఓ సుజాత మరణంపై ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. సీడీపీఓ సుజాత మరణం అత్యంత బాధాకరమని, ఇది జిల్లాకు తీరని లోటు అని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజవొమ్మంగి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో ఆమె ఎంతో చురుగ్గా పనిచేశారని కొనియాడారు. ఆమె మరణంపై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆమె కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బందికి పని ఒత్తిడి లేకుండా తగిన చర్యలు చేపడుతున్నామని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం అధికారులతో కలిసి కొద్దిసేపు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, జిల్లా నోడల్ అధికారి శ్రీనివాస్ విశ్వనాథ్, సీడీపీఓలు క్రాంతి కుమారి, ప్రత్యక్ష, డీడీలు రుక్మాండయ్య, షరీఫ్, డీఈవో వై. మల్లేశ్వరరావు, డీఎంఅండ్‌హెచ్ఓ పి. సరిత, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ రత్నాకరరావు, సీపీఓ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులపాటు విద్యుత్‌కు అంతరాయం



**ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు**

ఏపీ ట్రాన్స్కో గొల్లపాలెం పరిధిలోగల 132 కె.వి లైన్లు మరమ్మతుల్లో భాగంగా రెండు రోజులపాటు విద్యుత్ అంతరాయం జరగనుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భాస్కరరావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటనలో విషయాన్ని ఈ విషయాన్ని తెలియజేశారు. 13-05-2026 మరియు 15-05-2026 వ తేదీల లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గం"ల వరకు గొల్లపాలెం పరిధి లో గల 132 కేవీ లైన్ల మరమత్తుల భాగంగా కాజులూరు మండలం ,కరప మండలం తాళ్లరేవు మండలం పెదపూడి మండలంలో గల సంపర సబ్ స్టేషన్ పరిధి లో గల గ్రామములకు , ఇండస్ట్రియల్ మరియు ఆక్వా సర్వీసులకు అవసరమునుబట్టి అత్యవరస పరిస్థితిలో సరఫరా నిలిపివేయిదురని పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు పేర్కొన్నారు. ఈవిషయాన్ని గమనించి సహకరించవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ భాస్కర్ పేర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అన్నదాన సేవ



**ప్రజాభూమి ప్రతినిధి - ఏటపాక**

మండల పరిధిలోని బుట్టాయగూడెం గ్రామంలోని శివాలయంలో భక్తులకు ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ఇకపై ప్రతి సోమవారం నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావు తో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయంలో వెయ్యి సంవత్సరాల అంచెంచల విశ్వాస కార్యక్రమం

- ఆధ్యాత్మిక సాంస్కృతి కార్యక్రమాలు
- కోటిపల్లి గోదావరి నుండి కలశ యాత్ర
- స్వామివారి సన్నిధిలో సామూహిక ఓంకార జపం





**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

దక్షిణ కాశీగా విరాజుల్లుతున్న ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం సోమనాథ స్వాభిమాన పర్వం - 1000 సంవత్సరాల అచంచల విశ్వాసం అనే కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు గుజరాత్ సౌరాష్ట్ర తీరంలో కొలువై ఉన్న శ్రీ సోమనాథ ఆలయం పై విదేశీ దాడులు తర్వాత పునః ప్రతిష్ట చేసి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో మొదటిది అయిన శ్రీ సోమనాథ క్షేత్ర వైభవాన్ని స్మరించుకునేందుకు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఉదయం 6 గంటలకు కోటిపల్లి గోదావరి తీరం నుండి కలశ యాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళా మణులు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ స్వామి వారి సన్నిధిలో సామూహిక ఓంకార జపం చేసారు. సోమనాధుని సంకల్ప ప్రతిజ్ఞ భక్తులచే 108 సార్లు సామూహిక శివ పంచాక్షరి రచనా కార్యక్రమం నిర్వహించబడింది. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉదయం 10 గంటల నుండి సోమనాథ జ్యోతిర్లింగ క్షేత్రం నుండి ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమల ప్రత్యక్ష ప్రసారన్ని భక్తులు వీక్షించే విధంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసారు. ఆలయ సహాయ కమీషనర్ , కార్యనిర్వాహణాధికారిని అల్లు వెంకట దుర్గ భవాని ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జై భీమ్ యువసేన ఫౌండేషన్ సహాయం



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

జై భీమ్ యువసేన ఫౌండేషన్ గమళ్ళ పేట ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా ప్రతి నెల చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగాలి లిఈమే నెలలియలమంచిలి మండలం, గుంపర్రు గ్రామానికి చెందిన రక్తదాత జడ్డు మణికంఠ విద్యుత్ షాక్ తగిలి మరణించడం జరిగింది. అతి చిన్న వయసులోనే భర్తను పోగొట్టుకున్న భార్య చాలా వేదనలో ఉంది. భర్త సంపాదన మీదే కుటుంబం ఆధారపడి ఉన్నది ఇప్పుడు భర్త లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉంది ఆ కుటుంబం. మన జై భీమ్ యువసేన ఫౌండేషన్ ద్వారా సహాయం చేయమని అడగడం జరిగింది . ఈనెల విరాళంలో 14వేల రూపాయలు . ఈరోజు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గెడ్డం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వాళ్ళను గుర్తించి ప్రతి నెల రెండు కుటుంబాలకి సహాయం చేస్తున్న పౌండేషన్ సభ్యులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. భర్తను పోగొట్టుకుని ఉన్న భార్యకు, తండ్రినీ పోగొట్టుకున్న పిల్లకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాయపూడి భవాని ప్రసాద్ గారు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ వై ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి స్వర్ణలత, హాస్టల్ వార్డెన్ శ్రీమతి మత్తె వజ్రమ్మ, రక్తదాత , సోషల్ సర్వీస్ ఎస్ డి పి లైఫ్ సేవర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు తోట దుర్గాప్రసాద్ , ఆశా వర్కర్ శ్రీమతి చింత లక్ష్మి ,, గన్నవరపు సత్యలక్ష్మి మొదలైన సభ్యులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన సమయానికి ఇండ్లగణన పూర్తి చేయాలి : కలెక్టర్ వెట్రీ సెల్వి

**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా**



జిల్లాలో ఇండ్లగణనను నిర్దేశించిన సమయం లోగా పూర్తిచేయని అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. జిల్లాలో ఇండ్లగణన ప్రగతిపై అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జాతీయ జనగణన కార్యక్రమంలో భాగంగా ఈనెల 1వ తేదీ నుండి 30వ తేదీ లోగా ఇండ్లగణనను ఎన్యూమరేటర్లు ఎట్టిపరిస్థితుల లోనూ పూర్తిచేయాలన్నారు. ఇండ్లగణన ప్రారంభించి 10 రోజులు అయినప్పటికీ ఇంతవరకు నిర్దేశించిన స్థాయిలో ప్రగతి లేకపోవడంపై కలెక్టర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగణన కార్యక్రమం అత్యంత ప్రధానమైనదని, ఈ విధులలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు. ఎన్యూమరేటర్లకు తమకు రోజూవారీ నిర్దేశించిన మేర లక్ష్యాలను తప్పనిసరిగా సాధించి, మే, 30వ తేదీలోగా గణన కార్యాక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. రెండురోజుల్లోగా నిర్దేశించిన స్థాయిలో ప్రగతి కనపరచని సిబ్బంది శాఖాపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. కొన్ని మండలాల్లో ఒక ఎన్యూమరేటర్ కు తాను గణన చేసే గ్రామంతో పాటు అదనంగా మరో ఒకటి, రెండు గ్రామాలలో గణనకు కేటాయించారన్నారు. దీని కారణంగా లక్ష్యాలు పూర్తికావని, అదనంగా కేటాయించిన గ్రామాలను వారి నుండి రద్దు చేసి వేరే వారికి గణన విధులు కేటాయించాలన్నారు. తహసీల్దార్లు, డివిజన్ స్థాయి అధికారులు వారి పరిధిలో ఎన్యూమరేటర్లు వారికి కేటాయించిన రోజు వారీ ప్రగతిని సాధించారా, లేదా అనే విషయాన్నీ ప్రతీ రోజూ సమీక్షించుకోవాలని, లక్ష్యాలలో వెనుకబడిన సిబ్బంది కారణాలు తెలుసుకుని ప్రగతి సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్‌గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు కిషోర్, రమణ, మండలాల తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

## వేద మంత్రాల సాక్షిగా అభయాంజనేయుడి విగ్రహ ప్రతిష్టాపన

**ప్రజాభూమి ప్రతినిధి - ఎటపాక**



మండలం పరిధిలోని గుండాల గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. భద్రాచలం క్షేత్రానికి చెందిన ప్రధాన అర్చకులు కేవీ సుబ్రమణ్య శర్మ, శ్రీరామ్ విశ్వదేవ్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల నడుమ కార్యక్రమాలు చేపట్టారు. విగ్రహ దాతలు, ఆలయ కమిటీ ధర్మకర్త అధ్యక్షులు ఎడ్ల చక్రవర్తి,నాగముత్యవాణి దంపతుల ఆధ్వర్యంలో ఉదయం విఘ్నేశ్వర పూజ, అభిషేకం,హోమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తోటపల్లి,నెల్లిపాక, పురుషోత్తపట్నం తదితర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఆలయ కమిటీ ధర్మకర్త యడ్ల చక్రవర్తి , ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఏసుపాక రాంబాబు , గౌరవ అధ్యక్షులు రావి మాధవరావు, సహాయ కార్యదర్శి నడిపింటి రవి, గౌరవ సలహాదారులు మామిడి రవి,కోశాధికారి యడ్ల రామ్ సతీష్ కుమార్, కార్యదర్శి నేత్రబోయిన సత్యనారాయణ,ప్రచార కార్యదర్శి జెట్టి కృష్ణ , ఆలయ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## పోతునూరులో సెయింట్ పీటర్స్ సీఎస్ఐ చర్చి నూతన మందిర ప్రారంభోత్సవం



**ప్రజాభూమి - దెందులూరు**

మండలం పోతునూరులో సోమవారం జరిగిన సెయింట్ పీటర్స్ సీఎస్ఐ చర్చి నూతన మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చర్చి నూతన మందిరాన్ని ప్రారంభించి విశ్వాసులందరికీ శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రతి మత ధర్మం మానవత్వం, పరస్పర సహకారం, సేవాభావాన్ని బోధిస్తుందని, ప్రతి వ్యక్తి ఎదుటివారికి సహాయం చేసే మంచి మనసుతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు పోతునూరు సొసైటీ చైర్మన్ బొడ్డేటి మోహన్ బాబు ఆధ్వర్యంలో స్థానిక కూటమి నాయకులు, చర్చి నిర్వాహకులు, పాస్టర్లు, విశ్వాసులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పఠనం, వినోదంతో సందడిగా వేసవి విజ్ఞాన శిబిరం

**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**



స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహి స్తున్న వేసవి విజ్ఞాన శిబిరం 14వ రోజు ఉత్సాహంగా కొనసాగింది. విద్యార్థులు పుస్తకాలు, దినపత్రికలు చదివి ముఖ్యాంశా లను చర్చించగా, మ్యూజికల్ చైర్స్ వంటి వినోద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లల్లో పఠనాభిరుచి, సామాన్య జ్ఞానం, సృజనాత్మకత పెంపొందించడమే శిబిరం లక్ష్యమని గ్రంథాలయ అధికారి కుమార్ తెలిపారు.

## ఘనంగా నేషనల్ టెక్నాలజీ డే వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి సమీపంలోని డాక్టర్ ఆర్‌వీఆర్ ఎన్ఆర్ఐ యూనివర్సిటీలో నేషనల్ టెక్నాలజీ డే--2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఆలోచనాత్మక నమూనాలు, సాంకేతిక సవాళ్లపై ప్రత్యేక పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ రావి వెంకట్రావు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ కెఆర్ఎస్ సాంబశివరావు, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ జి సాంబశివరావు, డాక్టర్ సి నాగభాస్కర్, రిజిస్ట్రార్ రాఘవరావు, సీఈవో తేజసాయి, కన్వీనర్ డాక్టర్ ఆదిలక్ష్మి పాల్గొన్నారు. వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై కాపు సంఘాలు, జనసైనికులు గుర్రు

- 15 ఏళ్ల పాటు సీఎం గా చంద్రబాబు ఉండాలనే ప్రకటన పట్ల మళ్ల గుళ్లాలు
- టీవీకే పార్టీ అధినేత విజయ్ లా వేచి చూస్తే పవన్ కూడా సీఎం అయ్యేవారు

**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఒకవైపు కాపు సంఘాల నేతలు, మరోవైపు జనసేన నాయకులు, కార్యకర్తలు గుర్రుగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దాదాపు 20% ఏపీలో కాపు ఓటర్లు ఉండగా కేవలం ఐదు, ఆరు శాతం ఉన్న సామాజిక వర్గాలకే కొమ్ముకాస్తూ వారినే సీఎం చేయడానికి పవన్ కళ్యాణ్ సంఘీభావం తెలపడం పట్ల కూడా ఒకవైపు కాపు సామాజిక వర్గానికి, మరోవైపు జనసేన నాయకులు కార్యకర్తలకు మింగుడు పడని పరిస్థితి నెలకొంది. అసలు పవన్ కళ్యాణ్ అంతర్యం ఏమిటో అంతు పట్టని పరిస్థితి నెలకొంది అంటున్నారు . సీఎం అవుదామని ఉందా లేదా.. లేక ప్రజలు కోసం మరో పార్టీ వల్ల ఇబ్బంది పడుతున్నారని చెప్పి టిడిపి కి కొమ్ము కాసి ఆ పార్టీ కే మద్దతు ఇవ్వాలని అనుకుంటున్నారా అనేది అంతర్యం తెలియడం లేదని కాపు నాయకులు, జన సైనికులు అంటున్నారు.

**15 సంవత్సరాల వరకు చంద్రబాబుకే సీఎం అవకాశం చెప్పడం పట్ల మల్లగుల్లాలు:**

15 సంవత్సరాల వరకు చంద్రబాబుకే సీఎం అవకాశం ఇద్దామని పవన్ కళ్యాణ్ చెప్పడం పట్ల కూడా కాపు సంఘ నాయకులు, జన సైనికులు మల్లగుల్లాలు పడుతున్నారు. 15 సంవత్సరాల తర్వాత అయినా అవకాశం ఇస్తారా అనుకుంటే ఆ అవకాశం కూడా కనిపించడం లేదని, ఈలోగా చంద్రబాబు తనయుడు లోకేష్‌ని సీఎం కుర్చీ ఎక్కించడానికి టిడిపి నాయకులు ఇప్పటినుంచే పావులు కదిపేయడం కూడా ఒక పక్క నుంచి చక చక జరిగిపోతుందని కాపు సంఘం నాయకులు జనసైనికులు అంటున్నారు. దీనికి నిదర్శనం లోకేష్ ని పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడిని చేయడామే నని అంటున్నారు. జైలు నుంచి చంద్రబాబు ను విడిపించిన నేపథ్యంలో మొదటి రెండున్నర ఏళ్ళు సీఎంగా చంద్రబాబు,తరువాత రెండున్నర ఏళ్ళు పవన్ కళ్యాణ్ కు సీఎంగా అవకాశం వస్తుందని ఆశించామని అయితే ప్రస్తుత పరిస్థితులు చూస్తే చంద్రబాబు తర్వాత మళ్లీ అవకాశం అయన తనయుడు లోకేష్ కే ఇచ్చేలా కనిపిస్తోందని పవన్ కళ్యాణ్ కి అవకాశం కల్పించేలా కనుచూపు మేర కనిపించడం లేదని జన సైనికులు, కాపు సంఘం నేతలు పెదవి విరుస్తున్నట్లు తెలుస్తోంది.

**టీవీకే పార్టీ అధినేత విజయ్ లా వేచి చూస్తే పవన్ కూడా సీఎం అయ్యేవారు :**

తమిళనాడులో టీవీ కె పార్టీ అధినేత విజయ్ ఒంటరిగా పోటీ చేసి సీఎం పీఠం దక్కించు కున్న విషయం కూడా కాపు సంఘం, జనసైనికులలో తీవ్ర చర్చనీయాంశంగా మారిందని పలువురు అంటున్నారు. ఏదో ఒక పార్టీ వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతోందని చెప్పి మరొక పార్టీకి మద్దతు ఇచ్చి ఆ పార్టీకే సీఎం కూర్చి అప్పజెప్పడం కంటే ప్రజలు నష్టాలను భరించి తమిళనాడు విజయ్ మాదిరి గా వేచి చూస్తే సీఎం అవకాశం వచ్చేదంటున్నారు. ఈసారి పవన్ కళ్యాణ్ కు అవకాశం ఇద్దంలేఅనే పరిస్థితి వచ్చేవరకు వేచి చూస్తే బాగుండేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2019లో అవకాశం ఇవ్వనప్పుడు 2024లో అవకాశం వచ్చేదని వేచి చూడకపోవడం దురదృష్టకరమని అంటున్నారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ అధినేత చిరంజీవి కూడా అదే తప్పు చేశారని అంటున్నారు. 2009లో ఓటమిపాలైన ప్రజారాజ్యం అధినేత చిరంజీవి 2014 ఎన్నికల వరకు వేచి చూడలేదని, వేచి ఉంటే అప్పటి రాజకీయ సూన్యతను బట్టి ఇతనికి ఏపీలో అవకాశం వచ్చి ఉండేదని మరికొందరు కాపు సంఘ నేతలు అంటున్నారు. వేచి చూడకపోవడం వల్లే చిరంజీవి సీఎం అవ్వలేకపోయారని, పవన్ కళ్యాణ్ కూడా అదే బాటలో పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**70 అసెంబ్లీ స్థానాలు లేకపోతే ఒంటరిగానే పోటీ చేయాలి:**

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలోఅయినా కనీసం 70 అసెంబ్లీ స్థానాలు కూటమి పార్టీలో జనసేన కు కేటాయించకపోతే ఒంటరిగానే పోటీ చేయడం మంచిదని పలువురు కాపు సంఘం నేతలు, జన సైనికులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. లేదంటే సీఎం హామీ అయినా ఒప్పందం కుదుర్చుకోవాలని అంటున్నారు.

మొత్తం మీద ఒంటరిగా పోటీ చేసి తమిళనాడు సీఎంగా విజయం సాధించిన విజయ్ వ్యవహారం ఏపీలోని కాపు సంఘాలు, జనసైనికులు లో హాట్ టాపిక్ గా మారింది. ఈ ప్రస్తుత రాజకీయ పరిణామాలు కాబోయే కాలంలో రాజకీయ సమీకరణలు మార్పులు ఎలా ఉంటాయనేది వేచి చూడాల్సిందే మరి.

## వ్యాకుల మాత చర్చి దేవాలయానికి బియ్యం విరాళం అందజేసిన టిడిపి నేత మిల్లు బాబు దంపతులు

ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు



మండలంలోని కొవలి గ్రామంలో ఉన్న వ్యాకుల మాత చర్చి దేవాలయం 12వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గోపన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్, దెందులూరు నియోజకవర్గ టిడిపి నాయకులు మాగంటి తారకదుర్గ నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) దంపతులు తమ వంతు సహాయంగా ముందుకు వచ్చారు.అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు వారు రూ.15 వేల విలువైన 12 బియ్యం కట్టలను దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు సంఘస్తులకు అందజేశారు.ఈ సందర్భంగా మిల్లు బాబు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యత, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.దేవాలయ వార్షికోత్సవ వేడుకలకు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.దేవాలయ కమిటీ సభ్యులు మిల్లు బాబు దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అర్జీదారులతో మాట్లాడి నాణ్యమైన పరిష్కారం చూపాలి.

-జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయీ అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోరు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటిలు ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీదారులు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులు పరిష్కారంపై లబ్ధిదారులు సంతృప్తి స్థాయి పెరిగే విధంగా పరిష్కారం ఉండాలని అన్నారు. ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే అందుకు గల కారణాన్ని లబ్ధిదారులకు అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంటు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు ఏవో యన్.వి. నాంచారయ్య, జిల్లా కలెక్టరేటు సూపరెండెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## హోటల్ కళ్యాణి ల్యాండ్ మార్క్ ప్రారంభోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

నగరంలోని శంకర్ మఠం రోడ్డు, ఐసిఐసిఐ బ్యాంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "హోటల్ కళ్యాణి ల్యాండ్ మార్క్" వ్యాపార సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మేయర్ నూర్జహాన్ పెదబాబు, ఏఎంసీ చైర్మన్ మామిడిపల్లి పార్థసారథి, జనసేన నాయకులు నారా శేషు, డాక్టర్ ముక్కామల పార్థసారథి పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్ మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తిచెయ్యాలి.

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

జిల్లా కలెక్టరేటు గోదావరీ సమావేశ మందిరంలో సోమవారం ఇంటర్ మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ఏర్పాట్లుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని అన్నారు. జిల్లాలో 32 సెంటర్లలో 14,573 విద్యార్థులు హాజరు అవుతున్నారని అందుకు అనుగుణంగా అధికారులను, సిబ్బందిని నియమించాలని, మౌళిక సదుపాయాలను ఏర్పాట్లు చెయ్యాలన్నారు. మొదటి సంవత్సరం జనరల్ అభ్యర్థులు 7,595, వొకేషనల్ అభ్యర్థులు 1,132 మొత్తం 8,727 అభ్యర్థులని తెలిపారు. రెండవసంవత్సరం జనరల్ అభ్యర్థులు 4,739, వొకేషనల్ అభ్యర్థులు 1,107 మొత్తం 5,846 మంది అభ్యర్థులని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్, స్మార్టు వాచ్, కాలిక్యు లేటరు, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఎక్కడ మాస్ కాపీయింగు జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలలో త్రాగునీటిని, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చెయ్యాలని అన్నారు. పరీక్షలు నిర్వహణలో ఏదైనా అవకతవకలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని, అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ఇంటర్మీడియట్ సప్లమెంటరీపరీక్షలను విజయవంతంగా నిర్వహించి పూర్తిచెయ్యాలని ఆదేశించారు.ఈ



సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోరు, ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐవో) కూరపాటి యోహాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.యు.శోభ, జిల్లా ప్రజా రవాణాధికారి యస్.కె.షబ్నమ్, జిల్లా విద్యా శాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్, సంబంధిత శాఖలు అధికారులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి దృష్టికి

## గ్రంథాలయ సెస్ బకాయిలు తీసుకువెళ్లిన కలెక్టర్ బాలాజీకి ధన్యవాదాలు

### గ్రంథాలయం ఉద్యోగులు హర్షం

ప్రజా భూమి ప్రతినిధి-మచిలీపట్నం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలకు సంబంధించిన గ్రంథాలయ సెస్ బకాయిల అంశాన్ని 8 వ తేదిన జరిగిన రాష్ట్ర కలెక్టర్ల సదస్సులో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లిన కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ కి గ్రంథాలయ ఉద్యోగులు, పెన్షనర్లు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.గ్రంథాలయ సెస్ బకాయిల కారణంగా గత మూడు నెలలుగా సిబ్బంది జీతాలు, పెన్షన్లు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని పలుమార్లు కార్యదర్శి వి రవికుమార్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ సమస్య పరిష్కారంపై తాను ఎల్లప్పుడూ దృష్టి



ఉంచుతున్నానని కలెక్టర్ బాలాజీ భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో, కలెక్టర్ల సదస్సులో గ్రంథాలయ సెస్ బకాయిల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం పట్ల గ్రంథాలయ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. చట్టపరమైన పరిధిలో సెస్ బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈరోజు కలెక్టర్ బాలాజీ ని వారి చాంబర్లో కలసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ వి. రవి కుమార్, డిప్యూటీ లైబ్రేరియన్ బీరం వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ ఇన్‌చార్జ్ ఐ.వి.వి. రామారావు, కార్యాలయ సిబ్బంది, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### కంకిపాడులో అత్యాధునిక మోడల్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్ వ్యవస్థ : హోంమంత్రి వంగలపూడి అనిత



ప్రజాభూమి బ్యూరో-కృష్ణాజిల్లా

కృష్ణాజిల్లా కంకిపాడులో రూ.2.75 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక మోడల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు.ప్రజలకు పారదర్శకమైన, సాంకేతికతతో కూడిన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ భవనాన్ని ఆధునిక సౌకర్యాలతో నిర్మించినట్లు హోంమంత్రి తెలిపారు.ఈ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో విశాలమైన వాహన పార్కింగ్ సౌకర్యం, మొదటి అంతస్తులో పోలీస్ స్టేషన్ కార్యాలయం, రెండో అంతస్తులో సర్కిల్ కార్యాలయం, మూడో అంతస్తులో ఆధునిక సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేశారు.ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన 25 ఐపీ ఆధారిత లైవ్ కెమెరాలను హోంమంత్రి ప్రారంభించి, మానిటరింగ్ స్టేషన్ ద్వారా వాటి పనితీరును పరిశీలించారు. అనంతరం గన్నవరం నియోజకవర్గం ఆత్కూరులో నూతన పోలీస్ స్టేషన్ భవనంతో పాటు, రూ.1.20 కోట్ల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రులు ప్రారంభించారు.మహిళలపై నేరాల నియంత్రణలో కృష్ణాజిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించడం పట్ల హోంమంత్రి హర్షం వ్యక్తం చేశారు. మహిళలు, చిన్నారులు భయాందోళనలు లేకుండా పోలీస్ స్టేషన్లకు వచ్చి ఫిర్యాదులు చేసేలా స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పిస్తున్నామని, పోలీస్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు.

### ఆర్డీవో ఆఫీస్ ఎదుట మోకాళ్ళపై

## నిరసన తెలియజేసిన హిందూ సంఘ నాయకులు శివ భక్తులు

### అధికారులు స్పందించనట్లైతే ఈ కోనేరు పుష్కరిణి ఉద్యమంను ఉధృతం చేస్తాం

ప్రజా భూమి ప్రతినిధి-నందిగామ

నందిగామ పట్టణంలో గల పాత బస్టాండ్ వద్ద శ్రీ శుకఃశామలాంబ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం నకు సంబంధించిన, పురాతన కోనేరు పుష్కరిణి గత కొన్ని ఏళ్లుగా కొంత భాగం ఆక్రమణకు గురి అయి ఉన్నది.గత ఐదు సంవత్సరాల నుండి దేవస్థానం చైర్మన్, అధికారులు హైకోర్టులో పోరాడిన ఫలితంగా ఉన్నత న్యాయస్థానం దేవాలయానికి సంబంధించిన భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ పరిస్థితుల్లో హిందూ సంఘాలు, శివ భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. కానీ అధికారుల జాప్యానికి బాధపడాలో,దక్కిందని సంతోషపడాలో లేదా అధికారులకు హైకోర్టు ఖాళీ చేయించమని ఆర్డర్ వచ్చినప్పటికీ అధికారులు ఖాళీ చేయించకుండా కాలయాపన చేస్తున్న పరిస్థితుల్లో విచారించాలో తెలియని పరిస్థితుల్లో అటు దేవస్థాన చైర్మన్ ఎండోమెంట్ అధికారులు,



హిందూ సంఘాల నేతలు,శివ భక్తులు,ప్రజలు ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. కానీ ఒక్కసారి హిందువులు ఏకమై విజృంభిస్తే అధికారులైన ఎంతటి వారైనా దిగి రావాల్సిందే అంతటి పరిస్థితికి రాకముందే ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు మేలుకొని కోనేరును ఖాళీ చేయించి దేవస్థానానికి అప్ప గించి పుష్కరిణి కట్టడానికి ముందుకు రావాల ని కోరుచున్నాము.అధికారులు స్పందించనట్లైతే ఈ కోనేరు పుష్కరిణి ఉద్యమం ను ఉధృతం చేస్తామని జాతీయ రహదారిని నిర్బంధిస్తామని నందిగామ బంద్ కు పిలుపునిస్తామని తెలియజేయుచున్నాము.ఈ కార్యక్రమంలో తొర్లికొండ సీతారామయ్య. ఎలమంచిలి సుధీర్ బాబు. వేపూరి నాగేశ్వరరావు. కొప్పు సాయి. చవట నాగేశ్వరరావు. మునగంటి కామేశ్వరరావు. చిరుమామిళ్ల శ్రీనివాసరావు. పారేపల్లి సాయిబాబు ,అడపా స్వామి. పులిపాటి లక్ష్మణరావు. ఊటుకూరి సత్యనారాయణ గుప్తా. కొమ్మినేని సత్యనారాయణ. పబ్బతి గుప్తా. కోట్టి బద్రి. కొంచెం లక్ష్మీనారాయణ. సూరే రాంబాబు. పబ్బతి కిషోర్. నూతక్కి విజయ్. మిలటరీ సత్యనారాయణ. తుటారి కృష్ణ. ఎర్ర గొర్ల లక్ష్మణ్. వినుకొల్లు రాంబాబు. అన్నవరపు తిరుపతిరావు. గోనెల శేషు. ఆది భాను. తదితరులు పాల్గొన్నారు

## ఘంటసాలలో ఘనంగా చలివేంద్రం ప్రారంభం ప్రజలకు మజ్జిగ పంపిణీ

ప్రజాభూమి బ్యూరో-కృష్ణాజిల్లా

పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (కేడీసీసీ) కీలక ముందడుగు వేసింది. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ఆదేశాల మేరకు, మరియు స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ సూచనలతో ఘంటసాల బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు.ముఖ్య అతిథులు మరియు ప్రారంభోత్సవం ఈ కార్యక్రమాన్ని ఘంటసాల పి.ఏ.సి.ఎస్ చైర్మన్ బండి పరాత్పర రావు మరియు డి.సి చైర్మన్ అయిన పూడి భాను ప్రకాష్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున బాటసారులకు, ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రముఖులు మరియు అధికారులు పాల్గొన్నారు.గ్రామ ప్రముఖులు గొర్రెపాటి సురేష్, వేమూరి శివరామకృష్ణ, వేమూరి రమేష్ బాబు, గొర్రెపాటి వెంకటరావు, గొర్రెపాటి వెంకట రామకృష్ణ. బ్యాంక్ అధికారులు ఘంటసాల బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసమ్మ, బ్రాంచ్ సిబ్బంది.ఇతర



సిబ్బంది ఘంటసాల మండల సహకార సంఘాల సిబ్బంది పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. స్థానికులు కేడీసీసీ బ్యాంక్ మరియు ప్రజాప్రతినిధుల చొరవను అభినందించారు.

## ఉత్తమ పాలసీలతోనే ఏపీకి పెట్టుబడులు

- ఏపీని చూడండి - పెట్టుబడులు పెట్టండి
- ప్రభుత్వం- పరిశ్రమలు- విద్యా సంస్థల ఉమ్మడి కృషితోనే అభివృద్ధి
- ప్రధాని మోదీ 8 అంశాల నేషనల్ మిషన్ అనుసరిద్దాం
- ఆదాయం లేకుండా సంక్షేమం సాధ్యం కాదు
- ఢిల్లీలోని సీఐఐ బిజినెస్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి-న్యూఢిల్లీ

ఉత్తమ పాలసీల రూపకల్పనతోనే ఏపీకి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సీయింగ్ ఈజ్ బిలీఫ్ అనే విధానంలో ఏపీకి ఒక్కసారి వచ్చి చూసి అప్పుడు పెట్టుబడులు పెట్టాలని ఆయన పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని తాజ్ ప్యాలస్‌లో భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించిన యాన్యువల్ బిజినెస్ సమ్మిట్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై కీలక ప్రసంగం చేశారు. దేశానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో ఏపీ 25 శాతం మేర పెట్టుబడులను ఆకర్షించగలిగిందని ఆయన వివరించారు. గడచిన 23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని.. తద్వారా 24 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అన్నారు. భవిష్యత్ అవసరాలను అంచనా వేసి ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ లాంటి సంస్థలతో కలిసి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. ఇప్పటికే క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీని కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. త్వరలో క్వాంటం కంప్యూటర్ కు అవసరమైన పరికరాలను కూడా ఉత్పత్తి చేసేలా కార్యాచరణ ప్రారంభించామని పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. పారిశ్రామిక రంగానికి అనుకూలమైన రాష్ట్రంగా ఏపీలో ఎంఎస్ఎంఈలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ అనే విధానాన్ని అమలు చేస్తున్నట్టు వివరించారు. ఏపీ ప్రజలు కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయటంలో ఎప్పుడూ ముందు ఉంటారని అందుకే వారికి ఆంధ్రాప్రెన్యూర్స్ అనే పేరు వచ్చిందని అన్నారు. సీఐఐ సంస్థ అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటుకు ముందుకు రావటం సంతోషదాయకమన్నారు. ఏపీలో క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ , డ్రోన్స్ ఏరో స్పేస్, డిఫెన్స్ తదితర రంగాల పరిశ్రమల్ని పెట్టుబడుల్ని ఆకర్షించేలా వివిధ పాలసీలను అమలులోకి తెచ్చామని.. ఏపీలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం అని సీఎం పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు.

### ప్రధాని మిషన్ ను ముందుకు తీసుకెళ్దాం

దేశంలో అమలు చేసిన ఆర్థిక సంస్కరణలు మనకు అవకాశాలు తెచ్చిపెట్టాయని సీఎం వ్యాఖ్యానించారు. దేశ, రాష్ట్ర ప్రయోజనాలే తన అజెండా అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వివిధ రంగాల్లోని గ్లోబల్ ట్యాలెంట్ దేశ లక్ష్యాలు సాధించటంలో కీలకంగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ సుస్థిరమైన ప్రభుత్వాలు ఉన్నాయని ఆయన అన్నారు. పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో మంచి ఫలితాలు వచ్చాయని.. గతంలో ఆ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉండేదని గత కొంతకాలంగా ఆ రాష్ట్రానికి అభివృద్ధి ఆలోచనలే లేకుండా పోయాయన్నారు. సంస్కరణల వాది అయిన ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందన్నారు.8 అంశాలతో కూడిన నేషనల్ మిషన్ ను ప్రధాని మోదీ ప్రకటించారని దానిని అనుసరించి ముందుకు వెళ్దామని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. బంగారం కొనుగోలును వాయిదా వేయటం, ఇంధనాన్ని పొదుపు చేయటం, ప్రతీ ఇల్లు, పరిశ్రమ, పొలం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలుగా మార్చటం, ప్రజా రవాణా వినియోగం లాంటి అంశాలను పాటించి వనరుల్ని సద్వినియోగం చేద్దామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. యుద్ధానంతర పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు చూశామని ఇలాంటి వాటిని సమర్థంగా ఎదుర్కోవాల్సి ఉందన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ అన్న నినాదాన్ని కూడా ప్రధాని ఇచ్చారని దానికి సంబంధించిన మౌలిక సదుపాయాలు మనకు ఉన్నాయన్నారు. స్వయం సమృద్ధి అనే అంశాన్ని కూడా ప్రధాని ప్రస్తావించారని ప్రకృతి సేద్యం ద్వారా ఎరువుల దిగుమతి తగ్గిద్దామని అన్నారు. ఏపీలో 20 లక్షల ఎకరాలు ప్రకృతి సేద్యంలో ఉన్నాయని తద్వారా భూసారం పెంచటంతో పాటు సర్టిఫికేషన్, ట్రేసబిలిటీని సాధించేలా ప్రయత్నాలు చేస్తున్నామన అన్నారు. ఈ జాతీయ టాస్క్ ను మనం అంతా కలిసి సాధించాలన్నారు. ప్రతీ సవాలూ ఓ అవకాశాన్ని సృష్టిస్తుందని భారత్ ఇక అన్‌స్టాపబుల్ అని.. గ్లోబల్ జెయింట్ గా ఇండియా మారుతుందన్నారు. గ్రీన్ ఎనర్జీ బయో గ్యాస్, ఇథనాల్, ఈవీ, వికేంద్రీకృత ఇంధన వ్యవస్థలు ఇప్పుడు మనకు కావాలని




అన్నారు. ఏపీలో ప్రోజ్యూమర్ అనే విధానాన్ని ఇప్పటికే పాటిస్తున్నామని.. సోలార్ రూఫ్ టాప్ ద్వారా దీనిని సాధించనున్నట్టు వివరించారు. మైక్రో గ్రిడ్ వ్యవస్థ ద్వారా ట్రాన్స్ మిషన్ నష్టాలను కూడా ఎదుర్కోనేలా ఏపీ సిద్ధమవుతోందన్నారు.

### ఉమ్మడిగా సాదిద్దాం

భవిష్యత్ పారిశ్రామిక అవసరాల కోసం విద్య సంస్థలు, ప్రభుత్వం, పారిశ్రామిక రంగం కలిసి ఉమ్మడిగా కృషి చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన నిపుణులైన మానవ వనరుల్ని, ఆవిష్కరణల్ని విద్యా సంస్థలు తయారు చేయాల్సి ఉందని, ప్రభుత్వాలు పెట్టుబడులు తీసుకువస్తాయని ఈ మూడు కలిసి పనిచేస్తేనే ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి విశ్లేషించారు. గ్లోబల్ టెక్ రంగంలో భారత్ లీడర్ గా మారాలంటే అంతా కలిసి పనిచేయాల్సి ఉందని పిలుపునిచ్చారు. పట్టభద్రులను నిపుణులుగా మార్చుకోడానికి పరిశ్రమలకు నెలల సమయం వృధా చేస్తే లక్ష్యాన్ని సాధించలేమని ఆయన వ్యాఖ్యానించారు. ఎంప్లాయబిలిటీని జాతీయ మిషన్ గా మార్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పరిశోధన, స్కిల్లింగ్, స్టార్టప్ , మాన్యుఫాక్చరింగ్, గవర్నెన్స్, ఇన్నోవేషన్ లాంటి సమీకృత విధానాలపైనే దేశ అభివృద్ధి అధారపడి ఉందని స్పష్టం చేశారు. 2047 నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తయారు కావాలని ప్రణాళికలు చేసుకున్నామని అన్నారు. భారత 500 గిగావాట్ల ఇంధన ఉత్పత్తి లక్ష్యంలో ఏపీ 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు రూపోందించినట్టు వివరించారు. సంస్కరణల వల్లే విశాఖకు దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి వచ్చిందని.. గూగుల్ తో పాటు రిలయన్స్ కూడా ఏపీలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందన్నారు. ఏపీలో మొదటి సారి విద్యుత్ కొనుగోళ్ల వ్యయాన్ని 30 పైసలకు తగ్గించామని త్వరలోనే దీనిని రూ.1.30 కి తగ్గించేలా లక్ష్యం పెట్టుకున్నామని అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు విధానాలతో ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేటెడ్ నగరంగా ఏపీ రాజధాని అమరావతిని నిర్మిస్తున్నట్టు సీఎం వివరించారు. సమాజానికి తిరిగి ఇవ్వడంతో పాటు పేదల జీవన ప్రమాణాలు పెంచేలా ఏపీలో పీ4 కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఏజింగ్ సమస్యకు చెక్ పెట్టేలా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ తీసుకువచ్చామన్నారు.